Follow: @ANNTELUGU
26-07-2026
ANN తెలుగు
# మహా పత్రిక
ఆదివారం, హైదరాబాద్ సంపుటి- 23 సంచిక- 203 పేజీలు-08 వెల-రూ.1
PUBLISHED FROM HYDERABAD | TIRUPATI REGISTERED NUMBER: APTEL/2003/09316 WWW.EPAPER.MAHAADAILY.COM

## యువశక్తి గెలిచింది

దేశవ్యాప్తంగా విద్యార్థులు పట్టుబట్టి పోరాడి సాధించిన విజయం ఇది! నిర్లక్ష్యానికి మూల్యం చెల్లించక తప్పదని భారత యువతరం కేంద్రానికి స్పష్టమైన హెచ్చరిక పంపింది. నీట్ పేపర్ లీకేజీ, కేంద్ర విద్యారంగ పరిణామాల మధ్య ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామా చేయడం ద్వారా ప్రధాని సరైన సమయంలో నిర్ణయం తీసుకున్నారనే చర్చకు దారితీసింది. మరోవైపు ప్రధాని నివాసం వద్ద ధర్నాతో రాహుల్ గాంధీ చూపిన తెగువ ఈ వారం ఢిల్లీ వర్గాలనే కాదు దేశంలో ప్రత్యామ్నాయ ఆకాంక్షపరులను సంతోషపరిచింది. అటు మహారాష్ట్రలో రాజకీయ సమీకరణాలు వేగంగా మారుతున్నాయి. ధర్మేంద్ర ప్రధాన్ పరిణామాల ప్రభావం అక్కడ పడబోతోందా? అత్యవసరంగా ఫడ్నవిస్, ఏక్‌నాథ్ షిండేలకు అధిష్టానం నుంచి పిలుపురావడం వెనుక అసలు వ్యూహమేంటి? తెలంగాణ రాష్ట్రంలో ప్రయోగం సక్సెస్ బాటలోనే ఉందా? ఓటర్లు హైదరాబాద్‌ను కాదని సొంత జిల్లాల వైపే మొగ్గు చూపుతున్నారా? ఫలితంగా గ్రేటర్ ఓటు బ్యాంకుకు భారీ గండి పడబోతోందా? ఉత్తరాంధ్ర భాగ్యరేఖను మార్చే భోగాపురం అంతర్జాతీయ విమానాశ్రయం నిజంగానే ఒక వరప్రసాదమా? వేగంగా విస్తరిస్తున్న ఎయిర్‌పోర్టులు, సీపోర్టులతో ఏపీ దేశంలోనే అతిపెద్ద 'పోర్ట్ హబ్'గా అవతరిస్తోందా?

04



**తాజా రాజకీయ పరిణామాలపై 'ఏఎన్ఎన్' సీఈవో, సీనియర్ జర్నలిస్ట్**

**కంది రామచంద్రారెడ్డి**

**వీకెండ్ అనాలసిస్**

**టాప్ న్యూస్**

## కీలక నియోజకవర్గాల్లో టీడీపీకి కొత్త ఇంఛార్జ్ లు



- బాబు మార్క్ ప్లాన్

03

## యంగ్ ఎమ్మెల్యేలకు మంత్రి పదవులు ఇవ్వాలి



- జడ్చర్ల ఎమ్మెల్యే జనంపల్లి అనిరుద్ రెడ్డి డిమాండ్

02

## నా ఇలాఖాలో.. బ్రదర్స్ పెత్తనమేంటి?



- కోమటిరెడ్డి సోదరులపై ఎమ్మెల్యే తీవ్ర విమర్శలు
- మందుల సామేల్ ఫైర్

02

# కాక్రోచ్ దెబ్బకు.. దిగొచ్చిన కేంద్రం



## ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామా

- యువశక్తి తలుచుకుంటే.. ఎవరైనా దిగి రావాల్సిందేనని మరోసారి స్పష్టం
- చర్చలు సఫలం.. ఆందోళన విరమిస్తున్నట్లు సీజేపీ ప్రకటన
- విద్యాశాఖా మంత్రిగా ప్రహ్లాద్ జోషిని నియమించిన కేంద్రం
- ఇది యువశక్తి విజయం- రాహుల్ గాంధీ
- బొద్దింకల సత్తా అందరికీ తెలిసింది: అభిజీత్ దీప్కే
- జంతర్ మంతర్ వద్ద మిన్నంటిన సంబరాలు... దేశవ్యాప్తంగా కొవ్వొత్తుల ర్యాలీలు
- హైదరాబాద్ కొవ్వొత్తుల ర్యాలీలో పాల్గొన్న సీఎం రేవంత్ రెడ్డి, పీసీసీ చీఫ్ మహేష్ గౌడ్, మంత్రులు

02





### జెన్ జీ పోరాటానికి ప్రధాని మోదీ
# తలవంచారు

- చట్టసభలకు పోటీ వయసు 21 ఏళ్లకు తగ్గించాలన్న డిమాండ్
- తెలంగాణ అసెంబ్లీలో తీర్మానం చేసి కేంద్రానికి పంపనున్న ప్రభుత్వం
- ధర్మేంద్ర ప్రదాన్ రాజీనామా విద్యార్థుల విజయమేనన్న రేవంత్

03

## కేంద్ర విద్యాశాఖ మంత్రిగా ప్రహ్లాద్ జోషి



**ఢిల్లీ, మహా :** నీట్ ప్రశ్నాపత్రం లీక్ వివాదం నేపథ్యంలో కేంద్ర విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ శనివారం తన పదవికి రాజీనామా చేయడంతో కేంద్ర మంత్రి ప్రహ్లాద్ జోషికి విద్యాశాఖ మంత్రిగా అదనపు బాధ్యతలను అప్పగించారు. ఈ మేరకు రాష్ట్రపతి భవన్ శనివారం అధికారిక ప్రకటన విడుదల చేసింది. ప్రధాని నరేంద్ర మోదీ సలహా మేరకు ప్రస్తుతం పునరుత్పాదక ఇంధన వనరుల శాఖ మంత్రిగా ఉన్న ప్రహ్లాద్ జోషికి ఈ అదనపు బాధ్యతలు కేటాయించారు. మరోవైపు, ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామాను రాష్ట్రపతి ఆమోదించినట్లు రాష్ట్రపతి భవన్ పేర్కొంది. కర్ణాటకలోని ధార్వాడ్ లోక్‌సభ నియోజకవర్గానికి ప్రాతినిధ్యం వహిస్తున్నారు. గతంలో ఆయన బొగ్గు, గనులు, పార్లమెంటరీ వ్యవహారాల మంత్రిగా పనిచేశారు.




# బరితెగించిన బిల్డర్లు...!

**నాలాలపై వ్యాపార సముదాయాలు...!**

**నాడెం నాలాను మింగి కమర్షియల్ నిర్మాణాలు!**

నోట్ల కట్టలతో నోళ్లు మూయించిన అక్రమార్కులు....!

- బిల్డర్లతో కుమ్మక్కైన అధికార యంత్రాంగం...!
- వర్షపు నీరు వెళ్లే దారి లేక కాలనీలు జలమయం!
- హైడ్రాకి ఫిర్యాదు చేసిన స్థానికులు...!
- క్షేత్ర స్థాయి పరిశీలన ..చర్యలు శూన్యం!
- పత్తా లేని ఇరిగేషన్ అధికారులు!
- స్పెషల్ టాస్క్ ఫోర్స్ రంగంలోకి దిగితే వార్ వన్ సైడే...!

02



పోచారం డివిజన్ జోడిమెట్ల చౌరస్తాలో బిల్డర్లు నాలాలను మింగి బరితెగింపుకు పాల్పడ్డారు. అన్ని కాలాలలో జీవనదిలా ప్రవహించే నాడెం చెరువు నాలాలను దురాక్రమించి వ్యాపార సముదాయాలు నిర్మించడం బహిరంగ విమర్శలకు తావునిస్తోంది. అధికార యంత్రాంగాన్ని నోట్ల కట్టలతో నోళ్లు మూయించి అక్రమార్కులు యథేచ్ఛగా నిర్మాణాలు సాగిస్తున్నారని బాధితులు ఆరోపిస్తున్నారు. వర్షపు నీరు వెళ్లే దారి లేక సమీప కాలనీలు జలమయం అవుతున్నాయని స్థానికులు హైడ్రాకు ఫిర్యాదు చేశారు. అయినప్పటికీ హైడ్రా అధికారులు క్షేత్ర స్థాయిలో పరిశీలన జరిపి చర్యలు తీసుకోకపోవడం పై పెద్ద ఎత్తున స్థానికుల నుండి విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. నీటి వనరులను కంటికి రెప్పలా కాపాడాల్సిన ఇరిగేషన్ అధికారులు పత్తా లేకుండా పోవడంతో అక్రమార్కులు పెట్రేగిపోతున్నారని స్థానికులు మండిపడుతున్నారు. స్పెషల్ టాస్క్ ఫోర్స్ రంగంలోకి దిగితేనే అక్రమ నిర్మాణాలకు అడ్డుకట్ట పడుతుందని వారు అభిప్రాయపడుతున్నారు.

## కాంగ్రెస్ ఆధ్వర్యంలో కొవ్వొత్తుల ర్యాలీ

- అత్మహత్య చేసుకున్న విద్యార్థుల కుటుంబాలకు కోటి పరిహారం చెల్లించాలి
- ర్యాలీ లో కంది శ్రీనివాస రెడ్డి డిమాండ్

02



**అన్నోజిగూడలో అరాచకం ఎపిసోడ్-6**



# అడ్డూ అదుపూ లేని అక్రమాలు..!

- మాజీ రౌడీషీటర్ బాలరాజు గౌడ్‌పై మరో కేసు నమోదు..!
- ఫలించిన మహా పత్రిక పోరాటం..!
- నిరంతర రక్షణ కల్పించాలంటూ సీపీని వేడుకుంటున్న బాధితులు..!
- చట్టానికి ఎవరూ అతీతం కాదు: సీపీ సుమతి

02

మాజీ రౌడీ షీటర్ బాలగోని బాలరాజు గౌడ్ అడ్డూ అదుపు లేని అక్రమాలు, భూ కబ్జాలపై రాష్ట్రవ్యాప్తంగా సంచలనం సృష్టించిన మహా పత్రిక వరుస కథనాలు, అక్షర పోరాటం ఎట్టకేలకు ఫలించింది. బ్యాంకులకు కోట్లాది రూపాయల ఎగవేత, భూముల ఆక్రమణలు, బెదిరింపులు, బౌన్సర్ల హల్‌చల్, రైతులు, ప్లాట్ల యజమానులపై దౌర్జన్యాల వ్యవహారాలపై మహా పత్రిక సాగించిన నిరంతర పోరాటం ఫలితంగా పోచారం పోలీస్ స్టేషన్‌లో బాలరాజు గౌడ్‌పై మరో కేసు నమోదైంది. దీంతో బాధితులకు కొంత ఊరట లభించినట్లు భాధితులు హర్షం వ్యక్తం చేస్తున్నారు.అన్నోజిగూడలో నెలకొన్న పరిస్థితులపై మహా పత్రిక నిరంతరం కథనాలు ప్రచురిస్తూ సంబంధిత శాఖల దృష్టికి తీసుకెళ్లింది. భూ వివాదాల పేరుతో జరుగుతున్న అక్రమాలు, బాధితుల ఆవేదనలు, బౌన్సర్ల ఆగడాలు, ప్రజల్లో నెలకొన్న భయాందోళనలను వెలుగులోకి తీసుకురావడంతో పోలీసు యంత్రాంగం స్పందించింది. వరుస ఫిర్యాదులు, వెలుగులోకి వచ్చిన అంశాలపై దృష్టి సారించిన పోలీసులు చట్టపరమైన చర్యలకు శ్రీకారం చుట్టారు.

## భారతీయ సంస్కృతి, కళలపై లోతైన పరిశోధన అవసరం

- మారుతున్న సమాజానికి భారతీయ సంస్కృతే సరైన దిక్సూచి
- పిల్లలందరినీ ఏదో ఒక కళలో ప్రావీణ్యులుగా తీర్చిదిద్దాలి
- మాజీ ఉపరాష్ట్రపతి వెంకయ్య నాయుడు

03



# బరితెగించిన బిల్డర్లు...!

**మహా, స్టేట్ బ్యూరో చీఫ్:** మల్కాజిగిరి మున్సిపల్ కార్పొరేషన్, ఘట్కేసర్ సర్కిల్, పోచారం డివిజన్ పరిధిలోని జోడిమెట్ల చౌరస్తాలో రియల్ మాఫియా బరితెగింపుకు పాల్పడింది. సహజ సిద్ధంగా అన్ని కాలాల్లోనూ నీటి ప్రవాహానికి జీవనాడిగా నిలిచిన నాడెం చెరువుకు వెళ్లే నాలాలను కొందరు బిల్డర్లు, రియల్ ఎస్టేట్ వ్యాపారులు యథేచ్ఛగా ఆక్రమించి అవే నాలాలపై భారీ కమర్షియల్ సముదాయాలు, బహుళ అంతస్తుల భవనాలను నిర్మిస్తున్నారని స్థానికులు బహిరంగానే ఆరోపిస్తున్నారు.


20 మీటర్ల నాలా దారి మళ్ళింపు

స్థానికుల కథనం ప్రకారం, వర్షాకాలంలో ఎగువ ప్రాంతాల నుంచి ఉధృతంగా ప్రవహించే వరద నీటిని నాడెం చెరువుకు చేర్చే వందల ఏళ్ళ చరిత్ర కలిగిన ప్రధాన నాలాలను పూడ్చివేయడం, కుదించడం, ప్రవాహ మార్గాలను మళ్లించడం ద్వారా ప్రకృతి సమతుల్యత దెబ్బతింటోందని స్థానికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

నాలాలపైనే వ్యాపార సముదాయాలు నిర్మించడంతో వర్షపు నీటి ప్రవాహానికి అడ్డంకులు ఏర్పడి లోతట్టు ప్రాంతాలు నీట మునుగుతున్నాయని స్థానికులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. స్వల్ప వర్షానికే సమీప కాలనీలు, రహదారులు జలమయం అవుతున్నాయని వారు ఆరోపిస్తున్నారు.

ఇరిగేషన్ చట్టాల జోలికి వెళ్లొద్దని న్యాయస్థానాలే హెచ్చరిస్తున్నా ఇరిగేషన్ అధికారులు అక్రమార్కులతో కుమ్మక్కై చట్టాలని నీరు కారుస్తూ చెరువు, ఎఫ్ టి ఎల్, బఫర్ జోన్, కుంటలు, నాలాలపై యదేచ్ఛగా నిర్మాణాలు సాగడానికి ప్రత్యక్షంగానే సహకరిస్తున్నారని స్థానికులు పేర్కొంటున్నారు. నీటి ప్రవాహ మార్గాలను తాకడం తీవ్ర నేరమైనప్పటికీ, వ్యాపార ప్రయోజనాలే పరమావధిగా నాలాలపైనే జరుగుతున్న కమర్షియల్ నిర్మాణాలకు అధికారుల అండ ఉందనే తీవ్ర విమర్శలు వ్యక్తం అవుతున్నాయి.

**ముంపు ముంగిట్లో లోతట్టు కాలనీలు!**

వరద నీరు సాఫీగా వెళ్లే నాలాల మళ్ళించడం, మూసివేయడంతో తీవ్ర అడ్డంకులు ఏర్పడుతున్నాయి. చిన్నపాటి వర్షం కురిసినా ఎగువ నుంచి వచ్చే నీరు ముందుకు పోలేక సమీప కాలనీలను వరద ప్రవాహంతో ముంచెత్తుతున్నాయి . ఫలితంగా జోడిమెట్ల చౌరస్తా పరిసర కాలనీలన్నీ చెరువులను తలపిస్తూ జలమయమవుతున్నాయి. ఇళ్లలోకి మురుగు, వరద నీరు చేరుతుండటంతో బాధితులు నిరంతరం భయాందోళనల మధ్య కాలం వెళ్లదీస్తున్నట్లు వారు పేర్కొంటున్నారు .

గతంలో మేధా కంపెనీ నాలాను మూసివేయడంతో వరద నీరు రోడ్లపైకి సమీప కాలనీలకు చేరేది. పలు పత్రికలు కథనాలు ప్రచురించిన నేపథ్యంలో హైడ్రా రంగ ప్రవేశం చేసి చర్యలకు ఉపక్రమించి నాలాను పునరుద్ధరించింది. ఆరు నెలలు గడవక ముందే మళ్లీ అక్రమార్కులు బరితెగించి నాలాలపైనే యథేచ్ఛగా నిర్మాణాలు చేయడం గమనార్హం.


22/6/2026 న హైడ్రా కు ఫిర్యాదు చేసిన హిమగిరి కాలనీ ప్రతినిధులు


బజాజ్ ఎలక్ట్రానిక్ పక్కనే ప్రవహిస్తున్న నాలా

**ముడుపుల మత్తులో అధికార యంత్రాంగం**

వాటర్ బాడీస్ కి 200 వందల మీటర్ల లోపల ఉన్న ఏ నిర్మాణ అనుమతికి అయినా ఇరిగేషన్ రెవెన్యూ జాయింట్ సర్వే చేసి ఎన్ఓసి జారీ చేయాల్సి ఉంటుంది. కానీ నిర్మాణానికి మధ్య గుండా నాలా పోతున్నా గుడ్డిగా ఎన్ఓసి లు ఎలా జారీ చేశారో ప్రజలకు చెప్పాల్సిన అవసరం ఉందని స్థానికులు నిలదీస్తున్నారు.అధికారుల అలసత్వం, ముడుపుల మత్తు వల్లే అక్రమార్కులు యథేచ్ఛగా నిబంధనలకు తూట్లు పొడుస్తున్నారని ప్రజలు మండిపడుతున్నారు.

**పత్తా లేని ఇరిగేషన్ శాఖ..!**

నీటి వనరుల పరిరక్షణ బాధ్యత ప్రధానంగా ఇరిగేషన్ శాఖపై ఉంటుంది. నాలాల అసలు హద్దులు, ప్రవాహ మార్గాలు, బఫర్ జోన్‌లను కాపాడాల్సిన బాధ్యత ఉన్నప్పటికీ ఈ వ్యవహారంలో ఇరిగేషన్ శాఖ స్పందన కనిపించడం లేదని స్థానికులు మండిపడుతున్నారు.

నాలాలపై నిర్మాణాలు యథేచ్ఛగా కొనసాగుతున్నా అధికాలు చూసీచూడనట్లు వ్యవహరిస్తున్నారనే విమర్శలు వినిపిస్తున్నాయి. ఇరిగేషన్ శాఖ నిర్లక్ష్యమే అక్రమార్కులకు వరంగా మారిందనే అభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి.

**హైడ్రాకు ఫిర్యాదులు.. ఫలితం శూన్యం ..!**

పోచారం 8 వ వార్డు పరిధిలోని హిమగిరి కాలనీ ప్రతి వర్షాకాలంలోనూ నీరు తీవ్రంగా నిల్వ ఉండి, కాలనీ లోతట్టు ప్రాంతం కుంటలా మారుతోందని, నాలాల ఆక్రమణలు, అక్రమ నిర్మాణాలపై హిమగిరి కాలనీ వెల్ఫేర్ అసోసియేషన్ ప్రతినిధులు, స్థానికులు 'హైడ్రా' కు పలుమార్లు ఫిర్యాదులు చేశారు. ఫిర్యాదుల నేపథ్యంలో హైడ్రా అధికారులు క్షేత్రస్థాయిలో పరిశీలనలు కూడా నిర్వహించారు. అయితే ఆ తనిఖీల తర్వాత కూడా ఎటువంటి స్పష్టమైన చర్యలు కనిపించకపోవడంతో బాధితులు తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు. ఆక్రమణలు కళ్లముందే స్పష్టంగా కనిపిస్తున్నప్పటికీ చర్యలు ఎందుకు తీసుకోవడం లేదనే ప్రశ్నలు తలెత్తుతున్నాయి.







**స్పెషల్ టాస్క్ ఫోర్స్ రంగం లోకి దిగితే వార్ వన్ సైడే...!**

నాడెం నాలాల ఆక్రమణల వ్యవహారంలో అటు హైడ్రా, ఇటు ఇరిగేషన్ శాఖలు మీన మేషాలు లెక్కిస్తున్నాయనే విమర్శలు వినిపిస్తున్నాయి. ఫిర్యాదులు, క్షేత్రస్థాయి పరిశీలనలు జరిగినప్పటికీ ఆక్రమణల తొలగింపులో మాత్రం ఆశించిన పురోగతి కనిపించడం లేదని స్థానికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. నాలాల అసలు విస్తీర్ణం ఎంత..? ప్రస్తుతం ఎంత మేర ఆక్రమణకు గురైంది..? నిర్మాణాలకు ఇచ్చిన అనుమతులు నిబంధనల ప్రకారమేనా..? అనే అంశాలపై స్పెషల్ టాస్క్ ఫోర్స్‌తో సమగ్ర విచారణ చేపట్టి, బుల్డోజర్లకు పని చెబితేనే అక్రమ నిర్మాణాలు నేలమట్టం అవుతాయని, దాంతో నాలాల పునరుద్ధరణ సాధ్యమవుతుందని స్థానికులు అభిప్రాయపడుతున్నారు.

# అడ్డూ అదుపూ లేని అక్రమాలు..!


బాలరాజు గౌడ్




**మహా, స్టేట్ బ్యూరో చీఫ్:** మేడ్చల్ మల్కాజిగిరి మున్సిపల్ కార్పొరేషన్ ఘట్‌కేసర్ సర్కిల్, పోచారం ఐటీ కారిడార్ పోలీస్ స్టేషన్ పరిధిలో మాజీ రౌడీషీటర్ బాలగోని బాలరాజు గౌడ్‌పై మరో కేసు నమోదైంది. అన్నోజిగూడ గ్రామంలోని సర్వే నంబర్ 92లో 1988 గ్రామపంచాయతీ లేఅవుట్‌లో పొందుపరిచిన 40 అడుగుల రహదారిని 25 అడుగులకు కుదించి, సుమారు 2,334 చదరపు గజాల స్థలాన్ని అక్రమంగా రిజిస్ట్రేషన్ చేసుకున్నారనే ఆరోపణల నేపథ్యంలో పోలీసులు చర్యలకు దిగారు. అంతే కాకుండా బౌన్సర్లతో ప్లాట్ల యజమానులను, స్థానిక రైతులను బెదిరించడం, తమ హక్కులను వినియోగించుకోకుండా అడ్డుకోవడం వంటి పలు ఆరోపణలపై పోచారం ఐటీ కారిడార్ పోలీస్ స్టేషన్‌లో ఎఫ్ఐఆర్ నెం.389/2026 కింద కేసు నమోదు చేశారు.

ఈ వ్యవహారంపై అందిన ఫిర్యాదులు, ప్రాథమిక విచారణలో వెలుగులోకి వచ్చిన అంశాల ఆధారంగా పోలీసులు భారతీయ న్యాయ సంహిత సెక్షన్ 329(3), 318(4) కింద కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించారు. భూ వివాదానికి సంబంధించిన పూర్తి వివరాలు, రిజిస్ట్రేషన్ల చట్టబద్ధత, రహదారి ఆక్రమణ ఆరోపణలపై పోలీసులు లోతుగా విచారణ జరుపనున్నట్లు సమాచారం.

**ఇంకా భయాందోళనలోనే బాధితులు..!**

కేసులు నమోదవుతున్నప్పటికీ తమకు ఇంకా పూర్తి స్థాయిలో భద్రత లభించలేదని బాధితులు చెబుతున్నారు. భూముల వివాదంలో తమపై ఒత్తిళ్లు, బెదిరింపులు కొనసాగే అవకాశం ఉందని ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఈ నేపథ్యంలో అన్నోజిగూడ ప్రాంతంలో ప్రత్యేక నిఘా ఏర్పాటు చేసి, నిరంతరం పోలీసు రక్షణ కల్పించాలని మల్కాజిగిరి పోలీస్ కమిషనర్ సుమతిని వేడుకుంటున్నారు.

**ఇంకా ముగియని పోరాటం..!**

అన్నోజిగూడ భూ వివాదంలో వాస్తవాలు పూర్తిగా వెలుగులోకి వచ్చి, బాధ్యులపై కఠిన చర్యలు తీసుకునే వరకు తమ పోరాటం కొనసాగుతుందని బాధితులు చెబుతున్నారు. అక్రమాలకు పాల్పడిన వారెవరైనా చట్టం ముందు నిలబడాల్సిందేనని, బాధితులకు పూర్తి న్యాయం జరిగే వరకు వెనక్కి తగ్గబోమని వారు స్పష్టం చేస్తున్నారు.


T.S.P.M. Orders 470,500
(Under section 173 and 176 BNSS)
1. District Malkajgiri P.S. Pocharam IT Corridor Year 2026 FIR No. 389/2026 Date 23-07-2026
2. Acts & Section(s): 329(3),318(4) BNS
3. a) Occurrence of Offence: Day Thursday Date & Time From
Date & Time To Prior To 23-07-2026 18:29:00 Time Period
b) Information Received at P.S.: Date & Time 23-07-2026 18:30:00
General Diary Reference: Entry No 18 Date & Time 23-07-2026 18:30:00
4. Type of Information: Written
5. Place of Occurrence:
a) Distance and Direction From P.S.: 03 KM, South Beat No.
b) Address Place Sy.No.92/Part, Annojiguda Village Area/Mandal Pocharam IT Corridor Street/Village Annojiguda
City/District MEDCHAL MALKAJGIRI State Telangana PIN
c) In case, outside the limit of this Police Station, then
Name of P.S. District
6. Complainant / Informant:
a) Name Sri. Gaddi Yadagiri
b) Father's /Husband's Name Narasaiah
c) Date/Year of Birth Age 45 Years
d) Nationality India e) Caste
f) Passport No Date of Issue Place of Issue
g) Occupation Mobile No. 9849527286
h) Address House No 3-111 Area/Mandal Ghatkesar Street/Village Annanagar
City/District MEDCHAL MALKAJGIRI State TELANGANA PIN
7. Details of known/suspected/unknown accused with full particulars:
Serial No : 1
a) Name B. Balraj Goud and Others
b) Father's /Husband's Name
c) Occupation Male

ఎఫ్ ఐ ఆర్ కాపీ






**చట్టానికి ఎవరూ అతీతం కాదు సీపీ సుమతి ..!**

ఇటీవల బాధితులు మల్కాజిగిరి పోలీస్ కమిషనర్‌ను కలిసి తమ సమస్యలను వివరించగా, ఫిర్యాదులపై సమగ్ర విచారణ జరిపి చట్టపరంగా చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారని, "చట్టానికి ఎవరూ అతీతం కాదనీ హెచ్చరించారు. ఎవరైనా చట్టాన్ని ఉల్లంఘిస్తే నిబంధనల ప్రకారం కఠిన చర్యలు తప్పవని సీపీ సుమతి స్పష్టం చేసినట్లు బాధితులు పేర్కొన్నారు .



# కాక్రోచ్ దెబ్బకు.. దిగొచ్చిన కేంద్రం

**ఢిల్లీ, మహా :** నీట్ లీకేజీ వ్యవహారానికి బాధ్యత వహిస్తూ ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామా చేయాలన్న ప్రధాన డిమాండ్ నెరవేరడంతోపాటు, మిగతా వాటినీ నెరవేర్చేందుకు కేంద్రం అంగీకరించిన నేపథ్యంలో నిరసనలు విరమిస్తున్నట్లు సీజేపీ ప్రకటించింది. ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామా చేసిన అనంతరం కేంద్రంతో సీజేపీ నేతలు మరోసారి చర్చలు జరిపారు. అనంతరం కేంద్ర మంత్రులు జేపీ నడ్డా, జితేంద్ర సింగ్‌తో కలిసి సీజేపీ ప్రతినిధులు మీడియాతో మాట్లాడారు. నిరసనకారులపై నమోదైన కేసులను కొట్టివేయాలని కేంద్రాన్ని కోరినట్లు తెలిపారు. కేవలం ఢిల్లీలోనే కాకుండా దేశవ్యాప్తంగా నమోదైన కేసులను కొట్టివేయాలని కోరినట్లు చెప్పారు. '' నాలుగు రోజుల్లో కేసులు విత్‌డ్రా చేస్తామని కేంద్రం హామీ ఇచ్చింది. భవిష్యత్‌లోనూ కేసులతో వేధించబోమని స్పష్టత ఇచ్చింది. నీట్ లీక్ వల్ల ఆత్మహత్య చేసుకున్న కుటుంబాలకు పరిహారం ఇచ్చేందుకు, విద్యావ్యవస్థలో సమూల మార్పులకు కేంద్రం అంగీకరించింది''అని తెలిపారు.



**కేసులు ఎత్తేస్తాం: కేంద్ర మంత్రి జేపీ నడ్డా**

నిరసనకారులపై పెట్టిన కేసులు ఎత్తివేసేందుకు అంగీకరించినట్లు కేంద్ర మంత్రి జేపీ నడ్డా తెలిపారు. ఢిల్లీ, భాజపా పాలిత రాష్ట్రాల్లో పెట్టిన కేసులను ఎత్తివేస్తామన్నారు. '' విద్యావ్యవస్థ, పరీక్షల్లో సమూల మార్పులు చేస్తామని ఇప్పటికే చెప్పాం. భవిష్యత్‌లో ఎవరినీ కేసులతో వేధించబోము. ఆత్మహత్య చేసుకున్న విద్యార్థుల కుటుంబాలకు అండగా ఉంటాం'' అని జేపీ నడ్డా మీడియా ఎదుట హామీ ఇచ్చారు. ఈ నేపథ్యంలో ఆందోళన విరమిస్తున్నట్లు సీజేపీ ప్రతినిధులు ప్రకటించారు. ఆందోళనకారులు క్షేమంగా ఇళ్లకు చేరుకోవాలని కోరారు.

**బొద్దింకలతో పెట్టుకోవద్దు: అభిజీత్ దీప్కే**

కేంద్ర మంత్రి పదవికి ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామా పై చేయడంపై సీజేపీ వ్యవస్థాపకుడు అభిజీత్ దీప్కే స్పందించారు. జంతర్ మంతర్ వేదికగా ఆయన మాట్లాడుతూ బొద్దింకల సత్తా అందరికీ తెలిసొచ్చిందని అన్నారు. నీట్ పేపర్ లీక్ బాధితులకు న్యాయం దక్కిందని వ్యాఖ్యానించారు. బొద్దింకలు ఒకసారి వస్తే వెళ్లగొట్టడం సాధ్యం కాదని వ్యంగ్యంగా వ్యాఖ్యానించారు. ఇది విద్యార్థుల విజయమని అన్నారు. తమని తాము బాద్షాలుగా భావిస్తున్న వారిని దారిలోకి తేవాల్సిన అవసరం ఉందని అన్నారు. యువత ఓట్లతోనే వారు నేడు అధికారంలో ఉన్నారని అన్నారు. ఎవరికీ భయపడాల్సిన అవసరం లేదని చెప్పారు. పాలకులను అదుపులో ఉంచాల్సిన అవసరం ఉందని కూడా ఉన్నారు.

**ఇది ఎవరికీ ఓటమి కాదు.. ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామాపై రాహుల్ కామెంట్**

కేంద్ర మంత్రి పదవికి ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామా అనంతరం రాహుల్ గాంధీ స్పందించారు. ఇది ఎవరికీ ఓటమి కాదని అన్నారు. విద్యార్థుల భవిష్యత్తు దృష్ట్యా లభించిన విజయమని అన్నారు. విద్యారంగంలో సంస్కరణలు, బాధ్యతాయుత వైఖరిని వారు పట్టుబట్టి సాధించుకున్నారని అన్నారు. అయితే, ప్రభుత్వంపై తమ పోరాటం మాత్రం కొనసాగుతుందని అన్నారు. భారత విద్యారంగం మనందరికీ గర్వ కారణంగా ఉండేది. ప్రపంచవ్యాప్తంగా ప్రశంసలు దక్కేవి. కానీ ఏళ్ల కొన్నేళ్లుగా ప్రైవేటీకరణ చొచ్చుకొచ్చింది. ఇందుకు ప్రతిస్పందనగానే తాజా పరిణామాలు చోటుచేసుకున్నాయి. వ్యవస్థను మెరుగుపరిచేందుకు ప్రభుత్వం ఇకపై గట్టి చర్యలు తీసుకోవాలి' అని రాహుల్ గాంధీ అన్నారు.

# నా ఇలాఖాలో.. బ్రదర్స్ పెత్తనమేంటి?

**మందుల సామేల్ ఫైర్**

తుంగతుర్తి, మహా : తుంగతుర్తి ఎమ్మెల్యే మందుల సామేల్ , రోడ్ల శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి, మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డిలపై తీవ్ర విమర్శలు గుప్పించారు. తన నియోజకవర్గంపై కోమటిరెడ్డి సోదరుల ఆధిపత్యాన్ని సహించేది లేదని ఆయన తెగేసి చెప్పారు. నా నియోజకవర్గ సమస్యలు, రోడ్ల పనుల నిమిత్తం రోడ్లు, భవనాల శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డిని ఎన్నోసార్లు కలిశాను. కానీ, ఆయన నా వినతులను, ఆదేశాలను కనీసం పట్టించుకోలేదని సామేల్ తీవ్ర అసహనం వ్యక్తం చేశారు. తనను గెలిపించింది ఏ ఒక్క నాయకుడో కాదని, కాంగ్రెస్ పార్టీ జెండా, నియోజకవర్గ ప్రజలే అని ఆయన స్పష్టం చేశారు. ఎమ్మెల్యే టికెట్ ఇప్పించడం నా చేతిలోనో.. రాజగోపాల్ రెడ్డి చేతిలోనో ఉండదనే చెప్పారు. మునుగోడులో రాజగోపాల్ రెడ్డిని గెలిపించినందుకు కాంగ్రెస్ పార్టీ క్యాడర్ తీవ్రంగా బాధపడుతోందని కీలక వ్యాఖ్యలు చేశారు. 'నేను గెలుస్తానని నాడు రాజగోపాల్ రెడ్డి చెప్పారు.. కానీ, అప్పుడు ఆయన బీజేపీలో ఉన్నారనే విషయాన్ని గుర్తుంచుకోవాలి' అని ఎద్దేవా చేశారు. కోమటిరెడ్డి బ్రదర్స్ తక్షణమే తన తుంగతుర్తి నియోజకవర్గ వ్యవహారాలలో కల్పించుకోవడం ఆపేయాలని సామేల్ హెచ్చరించారు.



# కాంగ్రెస్ ఆధ్వర్యంలో కొవ్వొత్తుల ర్యాలీ

- అత్మహత్య చేసుకున్న విద్యార్థుల కుటుంబాలకు కోటి పరిహారం చెల్లించాలి
- ర్యాలీ లో కంది శ్రీనివాస రెడ్డి డిమాండ్

**ఆదిలాబాద్ మహా** : విద్యార్థులు కాంగ్రెస్ అగ్రనేతల నిరసనలతో కేంద్ర ప్రభుత్వం దిగి వచ్చిందని కేంద్ర విద్యా శాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామా చేశారని ఇది తమందరి విజయమని ఆదిలాబాద్ కాంగ్రెస్ పార్టీ అసెంబ్లీ ఇంచార్జి కంది శ్రీనివాస రెడ్డి అన్నారు. నీట్ పేపర్ లీక్ పై విద్యార్థులు చేస్తున్న పోరాటానికి మద్దతుగా, దేశ వ్యాప్తంగా జరుగుతున్న ఉద్యమాలకు సంఘీభావంగా శనివారం సాయంత్రం జిల్లా కాంగ్రెస్ కమిటీ ఆధ్వర్యంలో చేపట్టిన కొవ్వొత్తుల ర్యాలీ కి ఆయన హాజరయ్యారు.పట్టణంలోని నేతాజీ చౌక్ వద్ద గల గ్రంథాలయం నుండి అంబేద్కర్ చౌక్ వరకు శాంతియుతంగా ర్యాలీ చేపట్టారు. విద్యార్థుల పై లాఠీ ఛార్జ్ అనంతరమే ఆయన రాజీనామా చేస్తే ఆందోళనలు ఇంత ఉధృతం అయ్యేవికా వన్నారు. ఇప్పటికైనా రాజీనామా తో దిగి వచ్చారని ఇక ఆత్మహత్య చేసుకున్న విద్యార్థుల కుటుంబాలకు కోటి రూపాయలు పరిహారం చెల్లించాలని డిమాండ్ చేశారు.ఈకార్యక్రమంలో లైబ్రరీ చైర్మన్ మల్లెపూల నర్సయ్య,ఆత్మ కమిటీ చైర్మన్ గిమ్మ సంతోష్ రావు,మార్కెట్ కమిటీ చైర్మన్ బోరంచు శ్రీకాంత్ రెడ్డి, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ సంజీవ్ రెడ్డి, మాజీ డీసీసీ అధ్యక్షులు సాజిద్ ఖాన్,మాజీ డీసీసీబీ చైర్మన్ ముడుపు దామోదర్ రెడ్డి, పట్టణ అధ్యక్షులు కిజర్ పాషా, మైనార్టీ చైర్మన్ షాహిద్ అలీ, మున్సిపల్ ఫ్లోర్ లీడర్ ఇజ్జగిరి సంజయ్ కుమార్, మాజీ మున్సిపల్ ఫ్లోర్ లీడర్ బండారి సతీష్,శాంతన్ రావు, కావేటి జ్యోతి, దేశెట్టి,ప్రభావతి, రమ, కౌన్సిలర్లు ,మండల అధ్యక్షులు, సర్పంచులు తదితరులు పాల్గొన్నారు.



# యంగ్ ఎమ్మెల్యేలకు మంత్రి పదవులు ఇవ్వాలి

**జడ్చర్ల ఎమ్మెల్యే జనంపల్లి అనిరుద్ రెడ్డి డిమాండ్**

**జడ్చర్ల, మహా :** రాష్ట్రంలో తమలాంటి చదువుకున్న యువ ఎమ్మెల్యేలకు కూడా మంత్రి పదవులు ఇచ్చే అవకాశాన్ని పరిశీలించాలని జడ్చర్ల ఎమ్మెల్యే జనంపల్లి అనిరుద్ రెడ్డి అభిప్రాయపడ్డారు. జడ్చర్ల పట్టణంలోని కావేరమ్మపేట ప్రాంతంలో రూ.2 కోట్ల వ్యయంతో నిర్మించనున్న నూతన అగ్నిమాపక కేంద్రానికి శనివారం ఆయన శంకుస్థాపన చేశారు. అనంతరం మీడియాతో మాట్లాడుతూ.. కాంగ్రెస్ పార్టీ కార్పొరేషన్ చైర్మన్ల పదవీకాలం రెండేళ్లు పూర్తయిందని, వారి పదవీకాలం ముగిసిన నేపథ్యంలో గతంలో ఎమ్మెల్యే అభ్యర్థులుగా పోటీ చేసిన వారికి మరోసారి అవకాశం కల్పించాలని తాము కోరుతున్నట్లు తెలిపారు. ప్రస్తుత మంత్రుల పదవీకాలం కూడా రెండేళ్లు పూర్తయిందని పేర్కొంటూ, తమలాంటి చదువుకున్న యువ ఎమ్మెల్యేలకు కూడా మంత్రి పదవులు ఇవ్వాలని ప్రజలు భావిస్తున్నారని, అదే తన వ్యక్తిగత అభిప్రాయమని చెప్పారు.

# భారతీయ సంస్కృతి, కళలపై లోతైన పరిశోధన అవసరం

- మారుతున్న సమాజానికి భారతీయ సంస్కృతే సరైన దిక్సూచి
- పిల్లలందరినీ ఏదో ఒక కళలో ప్రావీణ్యులుగా తీర్చిదిద్దాలి
- మాజీ ఉపరాష్ట్రపతి వెంకయ్య నాయుడు



**హైదరాబాద్, మహా :** భారతీయ సంస్కృతి, కళలు, సంప్రదాయాలపై మరింత లోతైన పరిశోధన, అధ్యయనం చేయాల్సిన అవసరం ఉందని మాజీ ఉపరాష్ట్రపతి ముప్పవరపు వెంకయ్య నాయుడు స్పష్టం చేశారు. శిల్పకళావేదికలో రెండు రోజుల పాటు జరగనున్న 'విపంచి' దశాబ్ది అంతర్జాతీయ గోష్ఠిని శనివారం ముఖ్యఅతిథిగా హాజరై ప్రారంభించి ప్రసంగించారు. ఈ సందర్భంగా వెంకయ్య నాయుడు మాట్లాడుతూ "మారుతున్న సమాజానికి భారతీయ సంస్కృతి, కళలు ,సంప్రదాయాలు ఎంత అవసరమో పరిశోధన ద్వారా తెలుసుకోవాలన్నారు. సమాజంలో నానాటికి విలువలు పడిపోతున్నాయని, భారతీయ తాత్విక చింతనను అర్థం చేసుకుంటేనే విలువలు కొనసాగుతాయని స్పష్టం చేశారు. భారతీయ శాస్త్రీయ సంగీతం, నృత్యాలు కేవలం వినోద సాధనాలు మాత్రమే కాదని, విజ్ఞాన, చైతన్య మార్గాలని చెప్పారు. భారతదేశం ప్రాచీన నాగరికత, సమస్త శాస్త్రాలకు పుట్టినిల్లని, ప్రపంచానికి వస్త్రధారణ తెలియని కాలంలోనే ఇక్కడ పట్టువస్త్రాలను ధరించారని గుర్తుచేశారు. ప్రాచీన కాలంలో తక్షశిల, నలంద, పుష్పగిరి వంటి విశ్వవిద్యాలయాలకు ప్రపంచ నలుమూలల నుంచి విద్యార్థులు వచ్చి వ్యవసాయం, తత్వశాస్త్రం, గణితం, విలువిద్య, సైనిక కళలు, శస్త్రచికిత్స, ఆయుర్వేదం, ఖగోళ శాస్త్రం, భవిష్య శాస్త్రం, ఇంద్రజాలం, ఆర్థిక శాస్త్రం, సంగీతం, నృత్యం వంటి కళలను అభ్యసించారని గుర్తు చేశారు. ఎన్ని విదేశీ దండయాత్రలు, పాలనలు సాగినా భారతీయ నాగరికత సజీవంగా ఉందంటే దానికి కారణం మన అమూల్యమైన సాంస్కృతిక, కళా సంప్రదాయాలేనని పేర్కొన్నారు. సైనిక శక్తి లేదా ఆర్థిక సమృద్ధి ద్వారా మాత్రమే కాకుండా సంస్కృతి, నాగరికత ద్వారానే దేశానికి ప్రపంచంలో గౌరవం దక్కుతుందని తెలిపారు. మన వాగ్గేయకారుల జీవిత చరిత్ర గురించి పాఠ్యాంశాల్లో చేర్చాలని ప్రభుత్వాలకు సూచించారు.

ప్రస్తుత ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్, డిజిటల్ యుగంలో సాంకేతికత ఎంత విస్తరించినా మన మూలాల నుంచి విడిపోకూడదని, సాంకేతికతను డిజిటల్ ఆర్కైవ్‌లు, ఆన్‌లైన్ బోధనల ద్వారా కళల ప్రచారానికి వాహకంగా వాడుకోవాలని పిలుపునిచ్చారు. అయితే ఎంతటి సాంకేతికత కూడా జీవంతమైన గురుశిష్య పరంపరకు ప్రత్యామ్నాయం కాలేదని, ఈ పరంపర జ్ఞానాన్ని అందించడమే కాకుండా క్రమశిక్షణ, నైతిక విలువలు, వ్యక్తిత్వ వికాసాన్ని పెంపొందిస్తుందని ఉద్ఘాటించారు. సంస్కృతి, కళల పరిరక్షణ కేవలం ప్రభుత్వాల బాధ్యత మాత్రమే కాదని, ప్రతి కుటుంబం బాధ్యత అని స్పష్టం చేశారు. జీవితంలో పరిపూర్ణత సాధించాలంటే ప్రతి ఒక్కరూ ఏదో ఒక కళలో ప్రావీణ్యం సంపాదించాలని చెబుతూ తల్లిదండ్రులు తమ పిల్లలను ఏదో ఒక కళలో ప్రవేశపెట్టాలని సూచించారు. దశాబ్ది కాలంగా భారతీయ శాస్త్రీయ కళలకు సేవందిస్తున్న విపంచి వ్యవస్థాపకులు డాక్టర్ త్రిపురనేని రాజారావు, వారి కుటుంబ సభ్యులు, నిర్వాహక బృందాన్ని ఈ సందర్భంగా వెంకయ్య నాయుడు అభినందించారు.

ఈ కార్యక్రమంలో ఒడిశా గవర్నర్ కంభంపాటి హరిబాబు, పలువురు సంగీత, నృత్య గురువులు, పరిశోధకులు, విద్యార్థులు, కళాభిమానులు పాల్గొన్నారు.

# పరీక్షల విశ్వసనీయతకు కేంద్రం పెద్దపీట

- లీకేజీలపై మరింత కఠిన చట్టం.
- తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడు ఎన్. రాంచందర్‌రావు

**హైదరాబాద్, మహా.** ప్రజా పరీక్షల్లో ప్రశ్నాపత్రాల లీకేజీలు, అక్రమాలను పూర్తిగా అరికట్టేందుకు ప్రధాని నరేంద్ర మోదీ నాయకత్వంలోని కేంద్ర ప్రభుత్వం చట్టాలను మరింత కఠినతరం చేస్తోందని బీజేపీ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడు ఎన్. రాంచందర్‌రావు తెలిపారు. విద్యార్థుల భవిష్యత్తు పరిరక్షణే కేంద్ర ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని పేర్కొంటూ, పరీక్షల నిర్వహణలో పారదర్శకత, విశ్వసనీయత పెంపునకు వరుస సంస్కరణలు అమలు చేస్తున్నట్లు వెల్లడించారు.

బీజేపీ తెలంగాణ రాష్ట్ర కార్యాలయంలో శనివారం నిర్వహించిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ, 2024లో తీసుకొచ్చిన పబ్లిక్ ఎగ్జామినేషన్స్ (ప్రివెన్షన్ ఆఫ్ అన్‌ఫెయిర్ మీన్స్) చట్టం దేశంలో ప్రజా పరీక్షల నిర్వహణకు చట్టపరమైన రక్షణ కల్పించిందన్నారు. యూపీఏ ప్రభుత్వ హయాంలో అనేక పరీక్షల ప్రశ్నాపత్రాలు లీకైనప్పటికీ ఇలాంటి సమగ్ర చట్టాన్ని తీసుకురాలేదని విమర్శించారు.రాధాకృష్ణ కమిటీ సిఫార్సుల మేరకు నేషనల్ టెస్టింగ్ ఏజెన్సీ (ఎన్‌టీఏ)లో పలు సంస్కరణలు చేపట్టిన కేంద్ర ప్రభుత్వం, నిర్లక్ష్యానికి బాధ్యులైన 47 మంది అధికారులపై చర్యలు తీసుకుందని చెప్పారు. పరీక్షా వ్యవస్థలో ఎలాంటి అవకతవకలను సహించబోమనే సందేశాన్ని ప్రభుత్వం స్పష్టంగా ఇచ్చిందన్నారు. ప్రస్తుతం ఈ చట్టాన్ని మరింత బలోపేతం చేస్తూ పార్లమెంట్‌లో సవరణలు తీసుకువస్తున్నట్లు తెలిపారు. ప్రశ్నాపత్రాల లీకేజీ లేదా ఇతర అక్రమాలకు పాల్పడిన వారికి కనీసం పదేళ్ల జైలు శిక్షతో పాటు ప్రస్తుతం ఉన్న రూ.1 కోట్ల జరిమానాను రూ.15 కోట్ల వరకు పెంచే ప్రతిపాదన ఉందన్నారు. యూపీఎస్సీ, ఎస్ఎస్సీ, ఆర్ఆర్‌బీ, ఐబీపీఎస్, ఎన్‌టీఏతో పాటు కేంద్ర ప్రభుత్వం నిర్వహించే అన్ని ప్రజా పరీక్షలకు ఈ చట్టం వర్తిస్తుందని చెప్పారు.

# కీలక నియోజకవర్గాల్లో టీడీపీకి కొత్త ఇంఛార్జ్ లు

**బాబు మార్క్ ప్లాన్**



అమరావతి, మహాన : స్థానిక ఎన్నికలకు సై అంటున్న వేళ.. నియోజకవర్గాలకు ఇంఛార్జ్ ల నియామకంపై టీడీపీ అధినేత చంద్రబాబు ఫోకస్ చేశారు. అందులో భాగంగా మరో రెండు కీలక నియోజకవర్గాలకు ఇంఛార్జ్ లను ప్రకటించారు. కూటమిలో మిత్రపక్షాలకు చెందిన ఎమ్మెల్యే లు ప్రాతినిధ్యం వహిస్తున్న నియోజకవర్గాల్లో టీడీపీ ఇంఛార్జ్ లను శనివారం ప్రకటించింది. విజయవాడ పశ్చిమం, అవనిగడ్డ నియోజకవర్గాలకు కొత్త ఇంఛార్జ్ లను ప్రకటించింది. తెలుగుదేశం పార్టీలో సీనియర్ నాయకుడిగా గుర్తింపు పొందిన బుద్ధా వెంకన్న గతంలో ఎమ్మెల్సీగా సేవలందించారు. ఇప్పుడు తిరిగి తన సొంత నియోజకవర్గ బాధ్యతలు విజయవాడ వెస్ట్ అప్పగించారు. అదే విధం గా ..అవనిగడ్డ నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఇన్చార్జిగా విక్కుర్తి వెంకట శ్రీనివాసరావు నియామకం జరిగింది. రెండు సంవత్సరాలుగా ఖాళీగా ఉన్న అవనిగడ్డ నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఇన్చార్జ్ పదవిని శ్రీనివాసరావుకు కేటాయించారు. గత నాలుగు, ఐదు నెలల నుంచి నరాలు తెగే ఉత్కంఠకు తొలి ఏకాదశి రోజున తెరపడింది.



## ధర్మేంద్ర రాజీనామా దురదృష్టకరం.

**విదేశీ కుట్రల ఫలితమే: రాజా సింగ్.**

**హైదరాబాద్, మహా:** కేంద్ర విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామా దురదృష్టకర పరిణామమని, ఇది విదేశీ శక్తుల ఒత్తిడి, కుట్రల ఫలితమేనని బీజేపీ ఎమ్మెల్యే రాజా సింగ్ ఆరోపించారు. దేశానికి తప్పుడు సంకేతాలు పంపే ఈ పరిణామంపై ప్రతి భారతీయుడు ఆలోచించాలని సూచించారు.

వీడియో సందేశం ద్వారా స్పందించిన రాజా సింగ్ మాట్లాడుతూ, ధర్మేంద్ర ప్రధాన్ కేంద్ర విద్యాశాఖ మంత్రిగా బాధ్యతలు చేపట్టినప్పటి నుంచి విద్యారంగంలో పలు కీలక సంస్కరణలు అమలు చేశారని కొనియాడారు. పరీక్షల నిర్వహణలో పారదర్శకత, విద్యా వ్యవస్థ బలోపేతానికి ఆయన విశేషంగా కృషి చేశారని పేర్కొన్నారు.

దేశంలోని అనేక రాష్ట్రాల్లో ప్రశ్నాపత్రాల లీకేజీ ఘటనలు చోటుచేసుకుంటున్నాయని, ఒక మంత్రి పరిధిలో అనేక మంది అధికారులు పనిచేస్తారని రాజా సింగ్ అన్నారు. కిందిస్థాయి అధికారుల తప్పిదాలకు నేరుగా మంత్రిని లేదా ప్రభుత్వాన్ని బాధ్యులను చేయడం సమంజసం కాదని అభిప్రాయపడ్డారు. తప్పు చేసిన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని ప్రధాని నరేంద్ర మోదీ ఇప్పటికే స్పష్టం చేశారని, దోషులను అరెస్ట్ చేసి ఫాస్ట్‌ట్రాక్ కోర్టుల ద్వారా శిక్షించే చర్యలు కొనసాగుతున్నాయని గుర్తుచేశారు.

నేపాల్ తరహా ఆందోళనల ద్వారా ప్రభుత్వాన్ని అస్థిరపరచాలనే ఉద్దేశంతో విదేశీ శక్తుల మద్దతుతో కాంగ్రెస్, ఆమ్ ఆద్మీ పార్టీ వంటి ప్రతిపక్షాలు యువతను రెచ్చగొడుతున్నాయని ఆయన ఆరోపించారు. విద్యార్థులు, యువత నిరసనల వెనుక ఉన్న రాజకీయ, విదేశీ కుట్రలను గుర్తించాలని విజ్ఞప్తి చేశారు.

ధర్మేంద్ర ప్రధాన్ యువత భవిష్యత్తు, దేశ ప్రయోజనాలను దృష్టిలో ఉంచుకుని రాజీనామా చేశారని రాజా సింగ్ పేర్కొన్నారు. ఆయన చేసిన సేవలకు దేశ ప్రజల గుండెల్లో ఎప్పటికీ ప్రత్యేక స్థానం ఉంటుందని, విద్యారంగానికి అందించిన సేవలను దేశం గుర్తుంచుకుంటుందని అన్నారు.

# ప్రజాసేవే రాజకీయాల పరమావధి

**యువత ప్రశ్నిస్తే ప్రజాస్వామ్యం బలోపేతం: హరీశ్‌రావు**

**హైదరాబాద్, మహా** పదవులు శాశ్వతం కావని, ప్రజలకు సేవ చేయడమే రాజకీయాల అంతిమ లక్ష్యమని మాజీ మంత్రి, బీఆర్ఎస్ డిప్యూటీ ఫ్లోర్ లీడర్ తన్నీరు హరీశ్‌రావు అన్నారు. 99టీవీ నిర్వహించిన 'స్టేట్స్‌మ్యాన్ ఎక్సలెన్స్ అవార్డ్స్-కాంక్లేవ్'లో పాల్గొన్న ఆయన, పాలిటిక్స్ బియాండ్ పవర్ అంశంపై ప్రసంగిస్తూ యువత బాధ్యతాయుత నాయకత్వంతో ముందుకు రావాలని పిలుపునిచ్చారు.రాజకీయం అంటే ఎన్నికల్లో గెలవడం, అధికారంలోకి రావడం మాత్రమే కాదని, రైతుకు నీరు, విద్యార్థికి విద్య, యువతకు ఉపాధి, ప్రజలకు మెరుగైన వైద్యం, మౌలిక సదుపాయాలు అందించడమే నిజమైన రాజకీయమని హరీశ్‌రావు పేర్కొన్నారు. అధికారం ప్రజాసేవకు ఒక సాధనం మాత్రమేనని, సేవే నాయకుడి అసలు లక్ష్యంగా ఉండాలన్నారు.తెలంగాణ ఉద్యమాన్ని ప్రస్తావిస్తూ, రాష్ట్ర సాధన అసాధ్యమని భావించిన సమయంలో బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ దూరదృష్టి, అకుంఠిత దీక్షతో ఉద్యమానికి దిశానిర్దేశం చేశారని చెప్పారు. ఆయన నాయకత్వంలో యువత, విద్యార్థులు తమ వ్యక్తిగత భవిష్యత్తును పక్కనపెట్టి ఉద్యమంలో పాల్గొనడం వల్లే తెలంగాణ కల సాకారమైందన్నారు. ప్రజల్లో స్ఫూర్తిని నింపగల నాయకత్వానికి కేసీఆర్ నిదర్శనమని వ్యాఖ్యానించారు.ప్రతిపక్షంలో ఉన్నప్పటికీ ప్రజా సమస్యల పరిష్కారానికి కృషి చేయవచ్చని, దేవాదుల ప్రాజెక్టు పంపులను ప్రారంభించేలా ప్రభుత్వంపై ఒత్తిడి తీసుకువచ్చిన విషయాన్ని ఉదాహరణగా ప్రస్తావించారు. ఇటీవల యువత చేపట్టిన ఉద్యమాల ప్రభావంతో కేంద్ర విద్యాశాఖ మంత్రి రాజీనామా చేయాల్సి వచ్చిందని పేర్కొంటూ, ప్రశ్నించే యువత ఉన్నప్పుడే ప్రజాస్వామ్యం మరింత బలోపేతమవుతుందని అన్నారు.

ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ సమాచారం అందించగలదే తప్ప సామాజిక సమస్యలకు మానవీయ పరిష్కారాలు చూపలేదని హరీశ్‌రావు అన్నారు. సోషల్ మీడియా ఫాలోవర్ల సంఖ్యే నాయకత్వానికి కొలమానం కాదని, వ్యక్తిత్వం, విలువలు, సేవాభావమే నాయకుడి అసలు బలం అని పేర్కొన్నారు. ప్రభుత్వ కార్యాలయంలోని ప్రతి ఫైలు వెనుక ఒక కుటుంబం, ఒక మనిషి జీవితం ఉంటుందనే స్పృహ ప్రజాప్రతినిధులకు ఉండాలని సూచించారు. దేశ నిర్మాణంలో యువత ప్రేక్షకులుగా కాకుండా బాధ్యతగల పౌరులుగా భాగస్వాములు కావాలని, స్వార్థరహిత సేవే నిజమైన రాజకీయమని హరీశ్‌రావు పిలుపునిచ్చారు





# జెన్ జీ పోరాటానికి ప్రధాని మోదీ తలవంచారు

**: సీఎం రేవంత్ రెడ్డి**

హైదరాబాద్, మహా : విద్యార్థులు, జెన్ జీ యువత పోరాటం వల్లే 56 ఇంచుల ఛాతీ ఉన్న ప్రధాని తలొగ్గాడని సీఎం రేవంత్ రెడ్డి అన్నారు. చట్టసభలకు పోటీ చేసే వయసును 21 ఏళ్లకు తగ్గించాలని సీఎం రేవంత్‌రెడ్డి కేంద్రాన్ని డిమాండ్ చేశారు. ఈ మేరకు తెలంగాణ అసెంబ్లీలో తీర్మానం చేసి కేంద్రానికి పంపుతామని వెల్లడించారు. నీట్ పేపర్ లీక్ ఘటనతో పాటు ఢిల్లీలో విద్యార్థులపై జరిగిన అమానుష లాఠీచార్జీని నిరసిస్తూ, విద్యార్థుల ఉద్యమానికి సంఘీభావంగా తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ (టీపీసీసీ) ఆధ్వర్యంలో హైదరాబాద్ నెక్లెస్ రోడ్‌లో కొవ్వొత్తుల ర్యాలీ నిర్వహించారు. నెక్లెస్ రోడ్‌లోని పీపుల్స్ ప్లాజా నుంచి ఇందిరా గాంధీ విగ్రహం వరకు నిర్వహించిన ఈ ర్యాలీలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, టీపీసీసీ అధ్యక్షులు ఎమ్మెల్సీ మహేశ్ కుమార్ గౌడ్, ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క, మంత్రులు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, ఎంపీలు, ప్రజాప్రతినిధులు, కాంగ్రెస్ నాయకులు, పెద్ద సంఖ్యలో విద్యార్థులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా సీఎం రేవంత్ రెడ్డి మాట్లాడుతూ, కేంద్రప్రభుత్వంపై సాధించిన విజయంతో జెన్ జీలో దరహాసం కనిపిస్తోందన్నారు. ఉద్యమంలో విద్యార్థులందరూ ఉత్సాహంగా పాల్గొన్నారని సీఎం కొనియాడారు. విద్యార్థుల పోరాటం వల్లే ప్రధాని మోదీ దిగి వచ్చి ధర్మేంద్ర ప్రదాన్ చేత రాజీనామా చేయించారని చెప్పారు. ధర్మేంద్ర ప్రదాన్ రాజీనామాతో పాటు, చనిపోయిన విద్యార్థుల కుటుంబాలకు కేంద్ర ప్రభుత్వం పరిహారం ప్రకటించాలని సీఎం డిమాండ్ చేశారు. అలాగే, సోమవారం నాటికి విద్యార్థుల మీద పెట్టిన కేసులు ఉపసంహరించుకోవాలని డెడ్ లైన్ విధించారు. ఈ విజయాన్ని కాంగ్రెస్ తన ఖాతాలో వేసుకోదల్చుకోలేదని రేవంత్ రెడ్డి స్పష్టం చేశారు. కొన్ని దేశాల్లో అమల్లో ఉన్న విధంగా భారత్‌లోనూ 21 ఏళ్లకే ఎంపీలు, ఎమ్మెల్యేలుగా పోటీ చేసే అవకాశం రావాలన్నారు. రాహుల్ ప్రధాని అయితే.. చట్టసభలకు పోటీ చేసే వయసు 21 ఏళ్లకు తగ్గుతుందన్నారు. దేశంలో 30శాతం ఉన్న యువత చట్టసభలకు వెళ్లాలని ఆకాంక్షించారు.









# యువశక్తి గెలిచింది

## ఢిల్లీ పీఠాన్ని కదిలించిన జెన్-జీ ఉద్యమం

దేశవ్యాప్తంగా విద్యార్థులు పట్టుబట్టి పోరాడి సాధించిన విజయం ఇది! నిర్లక్ష్యానికి మూల్యం చెల్లించక తప్పదని భారత యువతరం కేంద్రానికి స్పష్టమైన హెచ్చరిక పంపింది. నీట్ పేపర్ లీకేజీ, కేంద్ర విద్యారంగ పరిణామాల మధ్య ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామా చేయడం ద్వారా ప్రధాని సరైన సమయంలో నిర్ణయం తీసుకున్నారనే చర్చకు దారితీసింది. మరోవైపు ప్రధాని నివాసం వద్ద ధర్నాతో రాహుల్ గాంధీ చూపిన తెగువ ఈ వారం ఢిల్లీ వర్గాలనే కాదు దేశంలో ప్రత్యామ్నాయ ఆకాంక్షపరులను సంతోషపరిచింది. అటు మహారాష్ట్రలో రాజకీయ సమీకరణాలు వేగంగా మారుతున్నాయి. ధర్మేంద్ర ప్రధాన్ పరిణామాల ప్రభావం అక్కడ పడబోతోందా? అత్యవసరంగా ఫడ్నవిస్, ఏక్‌నాథ్ షిండేలకు అధిష్టానం నుంచి పిలుపురావడం వెనుక అసలు వ్యూహమేంటి? తెలంగాణ రాష్ట్రంలో ప్రయోగం సక్సెస్ బాటలోనే ఉందా? ఓటర్లు హైదరాబాద్‌ను కాదని సొంత జిల్లాల వైపే మొగ్గు చూపుతున్నారా? ఫలితంగా గ్రేటర్ ఓటు బ్యాంకుకు భారీ గండి పడబోతోందా? ఉత్తరాంధ్ర భాగ్యరేఖను మార్చే భోగాపురం అంతర్జాతీయ విమానాశ్రయం నిజంగానే ఒక వరప్రసాదమా? వేగంగా విస్తరిస్తున్న ఎయిర్‌పోర్టులు, సీపోర్టులతో ఏపీ దేశంలోనే అతిపెద్ద 'పోర్ట్ హబ్'గా అవతరిస్తోందా?

**తాజా రాజకీయ పరిణామాలపై 'ఏఎన్ఎన్' సీఈవో, సీనియర్ జర్నలిస్ట్ కంది రామచంద్రారెడ్డి వీకెండ్ ఎనాలసిస్.**






దేశవ్యాప్తంగా విద్యార్థులు పట్టుబట్టి పోరాడి సాధించిన విజయం ఇది! నిర్లక్ష్యానికి మూల్యం చెల్లించక తప్పదని భారత యువతరం కేంద్రానికి స్పష్టమైన హెచ్చరిక పంపింది. నీట్ పేపర్ లీకేజీ, కేంద్ర విద్యారంగ పరిణామాల మధ్య ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామా చేయడం ద్వారా ప్రధాని సరైన సమయంలో నిర్ణయం తీసుకున్నారనే చర్చకు దారితీసింది. మరోవైపు ప్రధాని నివాసం వద్ద ధర్నాతో రాహుల్ గాంధీ చూపిన తెగువ ఈ వారం ఢిల్లీ వర్గాలనే కాదు దేశంలో ప్రత్యామ్నాయ ఆకాంక్షపరులను సంతోషపరిచింది. అటు మహారాష్ట్రలో రాజకీయ సమీకరణాలు వేగంగా మారుతున్నాయి. ధర్మేంద్ర ప్రధాన్ పరిణామాల ప్రభావం అక్కడ పడబోతోందా? అత్యవసరంగా ఫడ్నవిస్, ఏక్‌నాథ్ షిండేలకు అధిష్టానం నుంచి పిలుపురావడం వెనుక అసలు వ్యూహమేంటి? తెలంగాణ రాష్ట్రంలో ప్రయోగం సక్సెస్ బాటలోనే ఉందా? ఓటర్లు హైదరాబాద్‌ను కాదని సొంత జిల్లాల వైపే మొగ్గు చూపుతున్నారా? ఫలితంగా గ్రేటర్ ఓటు బ్యాంకుకు భారీ గండి పడబోతోందా? ఉత్తరాంధ్ర భాగ్యరేఖను మార్చే భోగాపురం అంతర్జాతీయ విమానాశ్రయం నిజంగానే ఒక వరప్రసాదమా? వేగంగా విస్తరిస్తున్న ఎయిర్‌పోర్టులు, సీపోర్టులతో ఏపీ దేశంలోనే అతిపెద్ద 'పోర్ట్ హబ్'గా అవతరిస్తోందా?
లక్షలాది మంది విద్యార్థుల నిరంతర పోరాటం, విపక్షాల ఐక్యత, దేశవ్యాప్తంగా ఉవ్వెత్తున ఎగిసిపడిన 'జెన్‌జీ' నిరసన జ్వాలలు చివరికి కేంద్ర ప్రభుత్వాన్ని మోకాళ్లపైకి తెచ్చాయి. నీట్ ప్రశ్నాపత్రం లీకేజీ వివాదానికి నైతిక బాధ్యత వహిస్తూ కేంద్ర విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ జులై 25 శనివారం తన పదవికి రాజీనామా చేశారు. ఆయన రాజీనామాను రాష్ట్రపతి ద్రౌపదీ ముర్ము తక్షణమే ఆమోదించగా, ప్రస్తుత పునరుత్పాదక ఇంధన వనరుల శాఖ మంత్రి, కర్ణాటక ధార్వాడ్ ఎంపీ ప్రహ్లాద్ జోషికి విద్యాశాఖ అదనపు బాధ్యతలను కేటాయిస్తూ రాష్ట్రపతి భవన్ అధికారిక ఉత్తర్వులు జారీ చేసింది. యువతరం కదిలితే ఏ అధికార పీఠమైనా దిగిరాక తప్పదని ఈ 83 రోజుల చారిత్రాత్మక ఉద్యమం నిరూపించింది. మోదీ 11 ఏళ్ల పాలనలో ఓ కేంద్ర మంత్రి విమర్శలు, ఒత్తిళ్ల కారణంగా రాజీనామా చేయడం ఇది రెండోసారి మాత్రమే కావడం ఈ పరిణామ తీవ్రతకు అద్దం పడుతోంది. ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామా సమర్పించిన కొన్ని గంటల్లోనే ప్రధాని నరేంద్ర మోదీ సలహా మేరకు రాష్ట్రపతి భవన్ కొత్త నియామకాన్ని ప్రకటించింది. అదనపు బాధ్యతల్లో ప్రహ్లాద్ జోషి: ప్రస్తుతం కేంద్ర పునరుత్పాదక ఇంధన వనరుల శాఖ మంత్రిగా ఉన్న ప్రహ్లాద్ జోషికి విద్యాశాఖ బాధ్యతలను కూడా అప్పగించారు. కర్ణాటకలోని ధార్వాడ్ లోక్‌సభ నియోజకవర్గం నుంచి ప్రాతినిధ్యం వహిస్తున్న జోషి, గతంలో బొగ్గు, గనులు, పార్లమెంటరీ వ్యవహారాల మంత్రిగా సుదీర్ఘ అనుభవాన్ని గడించారు. వివాదంలో చిక్కుకున్న ఎన్టీఏ ప్రక్షాళన, రాబోయే పరీక్షల నిర్వహణలో పారదర్శకత తీసుకురావడం ఇప్పుడు ప్రహ్లాద్ జోషి ముందున్న ప్రధాన సవాల్. 2014 నుంచి అధికారంలో ఉన్న నరేంద్ర మోదీ నేతృత్వంలోని ఎన్‌డీఏ ప్రభుత్వంలో ఒక కేంద్ర మంత్రి విమర్శలు, ప్రజాందోళనల కారణంగా రాజీనామా చేయడం ఇది రెండోసారి మాత్రమే. : గతంలో 2018లో అప్పటి విదేశాంగ శాఖ సహాయ మంత్రి ఎంజే అక్బర్ తనపై వచ్చిన 'మీటూ' లైంగిక వేధింపుల ఆరోపణల నేపథ్యంలో రాజీనామా చేశారు. ఇక నీట్ లీకేజీపై మే 3 నుంచి జులై 25 వరకు 83 రోజుల సుదీర్ఘ పోరాటం సాగింది.



### తెలంగాణ వ్యూహం: గ్రేటర్ ఓట్లకు భారీ గండి?

తెలంగాణలో రాజకీయం ఇప్పుడు ఓటర్ల స్థానచలనం చుట్టూ తిరుగుతోంది. నగరాల్లో నివాసముంటూ సొంత ఊళ్లతో సంబంధాలు కొనసాగించే ఓటర్ల వైఖరిలో స్పష్టమైన మార్పు కనిపిస్తోంది. జిల్లాల వైపు ఓటర్ల చూపు: గ్రేటర్ హైదరాబాద్ పరిధిలో దశాబ్దాలుగా ఓటు హక్కు కలిగి ఉన్న చాలామంది, ఇటీవల సొంత జిల్లాల్లోనే తమ ఓట్లను నమోదు చేయించుకోవడానికి ప్రాధాన్యం ఇస్తున్నారు. హైదరాబాద్‌లోని స్థానిక సంస్థల, అసెంబ్లీ నియోజకవర్గాల్లో భారీ స్థాయిలో ఓట్లు తగ్గే అవకాశం ఉంది. ఇది నగరంలో పట్టున్న ప్రధాన పార్టీల గెలుపోటములను తీవ్రంగా ప్రభావితం చేయనుంది. తెలంగాణలోఈసీ చేపట్టిన ఎస్ఐఆర్ ప్రయోగం అనుకున్న ఫలితాలనిస్తోందా లేదా అనే దానిపై క్షేత్రస్థాయిలో మిశ్రమ స్పందన కనిపిస్తోంది. జిల్లాల్లో రాజకీయ సమీకరణాలు మారడానికి ఇది ప్రధాన కారణమవుతోంది. మరోవైపు ఇలాంటి పరిస్థితుల్లో దేశయువతకు 21ఏండ్లకే ఎన్నికల్లో పోటీచేసే హక్కు ఉండాలని సీఎం రేవంత్ రెడ్డి ప్రతిపాదిస్తున్నారు. దీనిపై తెలంగాణ అసెంబ్లీలో తీర్మానం చేసి కేంద్రానికి పంపుతామన్నారు. రాహుల్ గాంధీ వస్తే 21 ఏండ్లకే విద్యార్థులు చట్టసభలకు వెళ్ళేలా చట్టం చేస్తామన్నారు. ఇది దేశంలో రానున్నరోజుల్లో గేమ్ ఛేంజర్ అయ్యే అవకాశాలున్నాయి.

### నవ్యాంధ్రకు భోగవరం

ఆంధ్రప్రదేశ్ ఆర్థిక చిత్రపటాన్ని మార్చేసే దిశగా వేగంగా అడుగులు పడుతున్నాయి. ముఖ్యంగా ఉత్తరాంధ్ర రూపురేఖలను మార్చే శక్తి భోగాపురం అంతర్జాతీయ విమానాశ్రయానికి ఉంది. ఆగస్టు1న దీనిని పెద్ద ఎత్తున ప్రారంభించనున్నారు. ఉత్తరాంధ్ర భాగ్యరేఖ: విశాఖపట్నం-విజయనగరం ప్రాంతాల మధ్య రూపుదిద్దుకుంటున్న భోగాపురం ఎయిర్‌పోర్ట్ కేవలం రవాణాకే కాకుండా, భారీగా ఐటీ, ఫార్మా, టూరిజం పెట్టుబడులను ఆకర్షించేందుకు ప్రధాన కేంద్రంగా మారనుంది. పోర్ట్ ఆధారిత విజన్: ఒకవైపు ఆధునిక ఎయిర్‌పోర్టులు, మరోవైపు మచిలీపట్నం, రామాయపట్నం, మూలపేట వంటి సీపోర్టులతో ఏపీ అంతర్జాతీయ వ్యాపార కేంద్రంగా రూపాంతరం చెందుతోంది.ఎయిర్‌పోర్ట్ - సీపోర్ట్ అనుసంధానత ద్వారా ఆంధ్రప్రదేశ్ త్వరలోనే దేశంలోనే అత్యంత కీలకమైన 'పోర్ట్ హబ్'గా అవతరించబోతోందనడంలో ఎలాంటి సందేహం లేదు.

దేశవ్యాప్తంగా విద్యార్థులు, యువత సాధించిన ఈ చారిత్రాత్మక విజయం ప్రజాస్వామ్య వ్యవస్థలో పాలకులకు స్పష్టమైన పాఠం నేర్పింది. నిర్లక్ష్యానికి, విద్యా వ్యవస్థతో చెలగాటానికి తావులేదని నిరూపించిన ఈ 'జెన్-జీ' పోరాటం రాబోయే రోజుల్లో దేశ రాజకీయాల్లో మరిన్ని విప్లవాత్మక మార్పులకు బాటలు వేయనుంది.

---

### ప్రజాస్వామ్య ఊపిరి

# కాక్రోచ్ జనతా పార్టీ



పేరుకే అతిపెద్ద ప్రజాస్వామ్యం దేశంగా వర్ధిల్లుతున్న ఈ భారతదేశంలో పాలకులు అప్రజాస్వామికంగా ఈ వ్యవహరిస్తున్న ఘటనలు అనేకంగా చోటుచేసుకుంటూనే ఉన్నాయి. ముఖ్యంగా వైద్య విద్యలో ప్రవేశాల కోసం నిర్వహించే నీట్ పేపర్ లీకేజీకి సంబంధించి నైతిక బాధ్యత వహిస్తూ 'కేంద్ర విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామా చేయాలి' అంటూ కాక్రోచ్ జనతా పార్టీ నేతృత్వంలో 2026 జూన్ 21 నాడు ప్రారంభమై నెల రోజులకు పైగా నిరవధిక నిరసనలు కొనసాగిస్తున్న తరుణంలో ఎట్టకేలకు ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామా చేయడం శుభపరిణామం. ముఖ్యంగా ప్రజాస్వామికంగా వ్యవహరించాల్సిన పాలకులు పౌరులు నినదించకముందే సిగ్గుతో తలదించుకొని స్వచ్ఛందంగా దిగిపోవాల్సిన అవసరం ఉన్ననూ వారు ఆ విధంగా వైదొలగిపోవడం లేదు. ముఖ్యంగా చెప్పాలంటే నిజానికి నీట్ పేపర్ లీక్ అయినప్పుడే 'నైతిక బాధ్యత'గా కేంద్ర విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామా చేయాల్సి ఉండాల్సింది. కాని ఆయన యువతరం ఆందోళనలకు తలొగ్గి ఆలస్యంగా అయిననూ అంతిమంగా రాజీనామా చేయడం తద్వారా 'యువతరం గెలిచి నిలవడమే కాకుండా కొన ఊపిరితో కొట్టుమిట్టాడుతున్న ప్రజాస్వామ్యానికి ఊపిరిపోసింది' అని చెప్పవచ్చు. ఈ గెలుపు ప్రజాస్వామిక రాజకీయాలలో సరికొత్త దశ దిశను నిర్దేశించింది' అని చెప్పడంలో ఏమాత్రం ఔచిత్యం లేదు. 'కాక్రోచ్ జనతా పార్టీ (సి.జె.పి) వ్యవస్థాపకుడు అభిజిత్ దీప్కే నేతృత్వంలో యువతరం విద్యార్థుల సమష్టి పోరాటాలు మరియు ప్రముఖ పర్యావరణవేత్త సోనమ్ వాంగ్ చుక్ త్యాగం ఫలితంగానే మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామా చేశారు' అని నిస్సందేహంగా చెప్పవచ్చు. ముఖ్యంగా సోనమ్ వాంగ్ చుక్ 'దీక్షని విరమించండి' అని పౌర సమాజం కోరిననూ, అలాగే పోలీసులు భగ్నం చేసిననూ కుడా ఆయన ఏమాత్రం వెనకడుగు వేయకుండా ఆసుపత్రి నుండి కూడా దీక్షని కొనసాగించి మొత్తంగా ఇరవై ఆరు రోజుల పాటు ఆమరణ నిరాహార దీక్షని కొనసాగించడం ఈ ఉద్యమంలో మైలురాయిగా నిలిచిపోయింది. సోనమ్ వాంగ్ చుక్ దీక్ష భగ్నం అనంతరం జంతర్ మంతర్ లో శాంతియుతంగా దీక్షను కొనసాగిస్తున్న అభిజిత్ దీప్కే సైతం ఒక మహిళ చేత ఏకంగా సిరా దాడికి గురి కాబడిననూ ఆయన ఏమాత్రం బెదరకుండా 'నీలం నా రంగు ... జై భీమ్' అంటూ ముందుకు సాగి పోరాటాన్ని కొనసాగించడాన్ని యువతరం ఆదర్శంగా తీసుకోవాల్సిన అవసరం తప్పకుండా ఉంది. పార్లమెంట్ ముట్టడి కార్యక్రమంలో ఆందోళనకారులు లాఠీచార్జీ సహా అనేక పోలీసు దాష్టీకాలను అధిగమించి పోరాటాన్ని ముందుకు సాగించడం గొప్ప ముందడుగుగా నిలిచింది.

కేంద్ర ప్రభుత్వం ఆందోళనకారులపై అనేక విష ప్రచారాలు వ్యాప్తి చేసిననూ వాటన్నింటిని అధిగమించి ప్రజాస్వామిక బాటలో ఉద్యమిస్తుండడడం భావి తరాలకు మార్గదర్శిగా నిలుస్తుంది. ఇకనైననూ ఆయా ప్రభుత్వాలు ప్రజా ఆందోళనలను అణచివేయడం పైననే దృష్టిని కేంద్రీకరించకుండా 'ఆందోళనకారుల డిమాండ్లను పరిష్కరిద్దాం' అనే దిశగా ముందుకు సాగాల్సిన అవసరం తప్పకుండా ఉంది. కాక్రోచ్ జనతా పార్టీ లేవనెత్తిన అన్ని డిమాండ్లను పరిష్కరించేంతవరకు యువతరంతో పాటు ప్రగతిశీల ప్రజాస్వామ్య శక్తులు మరింతగా ఉద్యమించాల్సిన అవసరం తప్పకుండా ఉంది. ఈ సందర్భంగా 'కేంద్ర విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామా చేయాలి' అంటూ ఉద్యమించి గెలిచి నిలిచిన 'యువతరానికి జేజేలు' తెలియజేస్తున్నాను.



- జె.జె.సి.పి. బాబూరావు
రీసెర్చ్ స్కాలర్
సెల్: 94933 19690

# పేపర్ లీక్ నుండి కేంద్రమంత్రి ప్రధాన్ రాజీనామా దాకా..

## దేశాన్ని కుదిపేసిన జెన్ జీ ఉద్యమం

**మహా :** యువతరం కదిలింది. దేశాన్ని ఐక్యంచేసింది. పాలకులను అదుపుచేయగలమని చాటింది. నీట్ యూజీ 2026 ప్రశ్నపత్రం లీక్ వివాదంతో ప్రారంభమైన ఆందోళనలు, చివరకు కేంద్ర విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామా, కేంద్రం విద్యార్థుల అన్ని డిమాండ్లకు అంగీకరించడంతో ముగిశాయి. పరీక్షల పారదర్శకత, బాధ్యులపై చర్యలు, విద్యార్థులకు న్యాయం చేయాలనే డిమాండ్లతో ప్రారంభమైన ఈ ఉద్యమం దాదాపు మూడు నెలల పాటు దేశ రాజకీయాలను కుదిపేసింది. పలు రాజకీయ పార్టీలు పరీక్షల పారదర్శకత, బాధ్యులపై చర్యలు, విద్యా సంస్కరణలు కోరుతూ ఆందోళనలు చేపట్టాయి. దీనితో కేంద్ర ప్రభుత్వం దిగొచ్చింది. నీట్ లీక్ నుంచి ప్రధాన్ రాజీనామా వరకు జరిగిన కీలక పరిణామాలు

**మే 3: నీట్ పరీక్ష**

2026 మే 3న నేషనల్ టెస్టింగ్ ఏజెన్సీ (ఎన్‌టీఏ) దేశవ్యాప్తంగా నీట్ యూజీ పరీక్షను నిర్వహించింది. 22 లక్షలు మంది హాజరయ్యారు.

**మే 12 : లీక్ ఆరోపణలు**

నీట్ పరీక్ష జరిగిన కొద్ది రోజులకే రాజస్థాన్‌లోని పలు కోచింగ్ కేంద్రాల ద్వారా మెసేజింగ్ యాప్‌ల్లో ప్రశ్నపత్రాలు, జవాబు కీ లీక్ అయ్యాయంటూ ఆరోపణలు వెలుగులోకి వచ్చాయి. దీంతో పరీక్షల విశ్వసనీయతపై ప్రశ్నలు తలెత్తాయి.

**మే 16: సీజేపీ ఆవిర్భావం**

ఓ కేసు విచారణ సమయంలో సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ సూర్యకాంత్ చేసిన వ్యాఖ్యలకు నిరసనగానే ఈ కాక్రోచ్ జనతా పార్టీ (సీజేపీ)పుట్టుకొచ్చింది. ఈ వ్యంగ్య రాజకీయ వేదికను అభిజీత్ దిప్కే ప్రారంభించారు. అతి తక్కువ సమయంలోనే ఇన్‌స్టాగ్రామ్, ఎక్స్ వేదికల్లో దీనికి పెద్దఎత్తున యువత నుంచి మద్దతు లభించింది.

**జూన్ 6: జంతర్‌మంతర్‌లో తొలి నిరసన**

అమెరికా నుంచి తిరిగి వచ్చిన అభిజీత్ దిప్కే ఆధ్వర్యంలో జంతర్‌మంతర్‌లో తొలి నిరసన జరిగింది. సీజేపీ కార్యకర్తలు, విద్యార్థులు, పోటీ పరీక్షల అభ్యర్థులు, విద్యార్థి సంఘాలు కూడా ఈ నిరసనల్లో పాల్గొని కేంద్ర విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు.




**జూన్ 7-19 : ధర్నాలు, డిజిటల్ ప్రచారాలు**

సీజేపీ పలు దఫాలుగా ధర్నాలు, డిజిటల్ ప్రచారాలు నిర్వహించింది. పరీక్షా వ్యవస్థలో సంస్కరణలు, బాధ్యులపై చర్యల కోసం అవగాహన కార్యక్రమాలు చేపట్టింది.

**జూన్ 20: దీర్ఘకాలిక ధర్నా**

జంతర్‌మంతర్‌లో మరోసారి దీర్ఘకాలిక ధర్నాకు సీజేపీ పిలుపునిచ్చింది. నిరవధిక నిరసనను ప్రారంభించింది.

**జూన్ 21-27 : ఉద్యమానికి ఊపు**

నీట్ రీ ఎగ్జామ్ ముగిసిన తర్వాత నిరసనల్లో పాల్గొనాలని నీట్ అభ్యర్థులకు అభిజీత్ దిప్కే పిలుపునిచ్చారు. ఆ తర్వాత నుంచి రోజూ వందల సంఖ్యలో ప్రజలు నిరసనలకు హాజరయ్యారు. అయితే అప్పటివరకు ఈ ఉద్యమం జాతీయ స్థాయిలో పెద్ద చర్చగా మారలేదు.

**జూన్ 28: సోనమ్ వాంగ్‌చుక్ దీక్ష**

సామాజిక కార్యకర్త సోనమ్ వాంగ్‌చుక్ జంతర్‌మంతర్‌కు చేరుకుని ఆమరణ నిరాహార దీక్ష ప్రారంభించారు. ఆయనతో పాటు ఏఐఎస్ఏకు చెందిన ఆరుగురు విద్యార్థులు కూడా ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామా కోరుతూ దీక్షలో పాల్గొన్నారు.

**జూన్ 30: ఉద్యమం మరింత ఉద్రిక్తం**

సీజేపీ నిరసనలను మరింత విస్తరించేలా ప్రచార కార్యక్రమాలను ముమ్మరం చేసింది. 'ప్రధాన్ గో బ్యాక్' పేరుతో దేశవ్యాప్తంగా ప్రచార కార్యక్రమాలు ప్రారంభించింది. పలు రాష్ట్ర రాజధానుల్లో నిరసనలు నిర్వహించి ఉద్యమాన్ని విస్తరించింది.

**జులై 1- 17 : విస్తరించిన మద్దతు**

ఈ ఉద్యమానికి విద్యార్థి సంఘాలు, సామాజిక కార్యకర్తలు, ప్రతిపక్ష నాయకులు, పౌర సమాజ ప్రతినిధులు జంతర్‌మంతర్‌కు చేరుకుని మద్దతు ప్రకటించాయి. పలు రాష్ట్ర రాజధానుల్లో నిరసనలు నిర్వహించి ఉద్యమాన్ని విస్తరించింది.

**జులై 18: పోలీసుల జోక్యం వాంగ్‌చుక్ తరలింపు**

వాంగ్‌చుక్ దీక్ష 21వ రోజుకు చేరుకున్న వేళ పోలీసులు పోలీసులు అక్కడి నుంచి సఫ్దర్‌జంగ్ ఆసుపత్రికి తరలించారు. దీనిపై విమర్శలు వెల్లువెత్తగా, పలువురు యువ నాయకులు సంఘీభావ నిరాహార దీక్షలు ప్రారంభించారు. వాంగ్‌చుక్ దీక్షను తానే కొనసాగిస్తానని అభిజీత్ దిప్కే ప్రకటించారు.

జులై 19: జంతర్ మంతర్‌కు వేలాది మంది

పార్లమెంట్ వర్షకాల సమావేశాల తొలి రోజు చేపట్టనున్న నిరసన ర్యాలీకి ముందు జంతర్‌మంతర్‌లో వేలాది మంది చేరుకున్నారు.

**జులై 20: ఉద్రిక్తతలు**

50 వేల మందికిపైగా నిరసనకారులు ఢిల్లీలోని పలు ప్రాంతాలకు చేరుకోవడంతో పరిస్థితి ఉద్రిక్తంగా మారింది. పార్లమెంట్ వైపు భారీ ర్యాలీగా వెళ్లేందుకు ప్రయత్నించిన వేలాది నిరసనకారులను పోలీసులు అడ్డుకున్నారు. బారికేడ్లు ఏర్పాటు చేసి టియర్‌గ్యాస్, లాఠీఛార్జి నిర్వహించడంతో పలువురు గాయపడ్డారు. ఈ ఘటనల్లో నిరసనకారులు, పోలీసులతో కలిపి వంద మందికిపైగా గాయపడినట్లు పేర్కొన్నారు. ఇదే సమయంలో సీజేపీ ప్రతినిధులు కేంద్ర ఆరోగ్య మంత్రి జేపీ నడ్డాను కలిసి వినతిపత్రం సమర్పించినా నిరసనలు కొనసాగాయి.

**జులై 21 నుంచి :** కాంగ్రెస్ ఆందోళన, నిరసనలు

జంతర్‌మంతర్ పరిసరాల్లో నిరసనలు నిరంతరంగా కొనసాగాయి. దేశంలోని పలు రాష్ట్రాల నుంచి ప్రజలు తరలివచ్చి మద్దతు ప్రకటించారు. పలు నగరాల్లోనూ ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామా కోరుతూ నిరసనలు జరిగాయి. ప్రతిపక్ష నాయకులు ఉద్యమానికి మద్దతు తెలిపారు. రాహుల్ గాంధీ నేతృత్వంలో కాంగ్రెస్ నేతలు ప్రధానమంత్రి నివాసం సమీపంలో నిరసన చేపట్టగా, పోలీసులు వారిని అదుపులోకి తీసుకున్నారు. జంతర్‌మంతర్ పరిసరాల్లో పరిస్థితులను దృష్టిలో ఉంచుకుని ఢిల్లీ మెట్రో పలు స్టేషన్లను తాత్కాలికంగా మూసివేసింది.

**జులై 23-24: ప్రధాని హామీ- దీక్ష విరమణ**

ప్రధానమంత్రి నరేంద్ర మోదీ విద్యార్థులను ఉద్దేశించి ప్రసంగిస్తూ ప్రశ్నపత్రాల లీకేజీలను అరికట్టేందుకు కఠిన చట్టం తీసుకొస్తామని హామీ ఇచ్చారు. ఇదే సమయంలో కేంద్ర మంత్రుల సమక్షంలో సోనమ్ వాంగ్‌చుక్ తన నిరాహార దీక్షను విరమించారు.

**జులై 24: ప్రభుత్వంతో చర్చలు**

సీజేపీ ప్రతినిధులతో కేంద్ర మంత్రులు జేపీ నడ్డా, జితేంద్ర సింగ్ సమావేశమయ్యారు. అయితే ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామా డిమాండ్‌పై సీజేపీ వెనక్కి తగ్గలేదు. నిర్ణయం తీసుకోవడానికి ప్రభుత్వానికి 24 గంటల గడువు ఇచ్చినట్లు ప్రకటించింది.

**జులై 25: రాజీనామాతో ముగిసిన కీలక ఘట్టం**

దేశవ్యాప్తంగా నిరసనలు కొనసాగుతుండగా, సీజేపీతో జరగాల్సిన మూడో విడత చర్చలకు కొన్ని గంటల ముందే ధర్మేంద్ర ప్రధాన్ ప్రధాని నరేంద్ర మోదీకి రాజీనామా సమర్పించారు. నీట్ యూజీ ప్రశ్నపత్రం లీక్ వివాదానికి నైతిక బాధ్యత వహిస్తూ ఈ నిర్ణయం తీసుకున్నట్లు తెలిపారు. దీంతో మూడు నెలలుగా కొనసాగిన ఈ ఉద్యమం కీలక రాజకీయ పరిణామానికి దారితీసింది.

**మోదీ నాయకత్వంలో రెండో రాజీనామా**

2014 నుంచి అధికారంలో ఉన్న నరేంద్ర మోదీ నేతృత్వంలోని ఎన్‌డీఏ ప్రభుత్వంలో ఓ కేంద్ర మంత్రి తన పదవికి రాజీనామా చేయడం ఇది రెండోసారి. మొదటిసారి 2018లో అప్పటి విదేశాంగ శాఖ సహాయ మంత్రి ఎంజే అక్బర్ తనపై వచ్చిన లైంగిక వేధింపుల ఆరోపణల నేపథ్యంలో పదవికి రాజీనామా చేశారు. ఆ తర్వాత ఇప్పుడు ధర్మేంద్ర ప్రధాన్ మాత్రమే పదవి నుంచి తప్పుకున్నారు. 2015లో అప్పటి కేంద్ర హోంమంత్రి రాజ్‌నాథ్ సింగ్ ఒక కేబినెట్ సమావేశం అనంతరం "ఎన్డీఏ ప్రభుత్వంలో మంత్రుల రాజీనామాలు ఉండవు" అని వ్యాఖ్యానించారు. ఆ తర్వాత దాదాపు 11 ఏళ్లకు ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామా చేయడం ప్రాధాన్యం సంతరించుకుంది.



## ఎస్ఐఆర్‌పై ప్రతి కార్యకర్త ప్రత్యేక దృష్టి పెట్టాలి..

- చివరి దశకు చేరిన ఓటరు నమోదు ప్రక్రియ..
- తక్కువ నమోదు ఉన్న బూత్‌లను గుర్తించి పనిచేయాలి..
- పినపాక మాజీ ఎమ్మెల్యే రేగా కాంతారావు..

**మణుగూరు, మహా :** ఎస్ఐఆర్ ప్రక్రియ చివరి దశకు చేరుకున్న నేపథ్యంలో బీఆర్ఎస్ పార్టీ శ్రేణులు అప్రమత్తంగా వ్యవహరించి ప్రతి అర్హుడి ఓటు నమోదయ్యేలా కృషి చేయాలని భద్రాద్రి కొత్తగూడెం జిల్లా బీఆర్ఎస్ అధ్యక్షుడు, పినపాక మాజీ ఎమ్మెల్యే రేగా కాంతారావు పిలుపునిచ్చారు. శనివారం మణుగూరులోని బీఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో మండల ముఖ్య నాయకుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, మండల పరిధిలోని 68 పోలింగ్ బూత్‌లలో పార్టీ నాయకులు, కార్యకర్తలు తమ కుటుంబ సభ్యులు, బంధువులు, గ్రామస్థులు, బస్తీ ప్రాంత ప్రజలు సహా ప్రతి అర్హుడి ఓటు ఎస్ఐఆర్ ప్రక్రియలో నమోదు అయ్యేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. ఓటు నమోదు విషయంలో ఏ మాత్రం నిర్లక్ష్యం వహించినా భవిష్యత్తులో తిరిగి నమోదు చేయించుకోవడం క్లిష్టమైన ప్రక్రియ అవుతుందని తెలిపారు. ఇప్పటికే తక్కువ శాతం నమోదు జరిగిన బూత్‌లను గుర్తించి, ఆయా ప్రాంతాలపై ప్రత్యేక దృష్టి సారించాలని మండల నాయకత్వానికి ఆదేశించారు. పార్టీ శ్రేణులు క్షేత్రస్థాయిలో సమన్వయంతో పనిచేసి ప్రతి ఓటరిని చేరుకోవాలని పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో సొసైటీ చైర్మన్ కుర్రి నాగేశ్వరరావు, మాజీ జెడ్పీటీసీ పోశం నరసింహారావు, ముత్యం బాబు, వట్టం రాంబాబు, నూకారపు రమేష్, ఎడ్ల శ్రీనివాస్, ఆడప అప్పారావు, యాదగిరి గౌడ్, ఆవుల నరసింహారావు, అక్కి నరసింహారావు, జావిద్ భాష తదితరులు పాల్గొన్నారు.



## గిరిజన విద్యార్థుల సంక్షేమం– గ్రామీణాభివృద్ధికి ప్రాధాన్యం..

- రూ.40 లక్షల అభివృద్ధి పనులకు భూమిపూజ చేసిన ఎమ్మెల్యే పాయం..
- హాస్టళ్లు, ఆశ్రమ పాఠశాలలు, కాలనీల్లో మౌలిక వసతుల కల్పనపై ప్రత్యేక దృష్టి..

**మణుగూరు, మహా :** గిరిజన విద్యార్థుల సంక్షేమం, గ్రామీణ ప్రాంతాల్లో మౌలిక వసతుల అభివృద్ధే రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని పినపాక ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు అన్నారు. శనివారం మణుగూరు మండలంలోని పలు ప్రాంతాల్లో మొత్తం రూ.40 లక్షల వ్యయంతో చేపట్టనున్న అభివృద్ధి పనులకు ఆయన భూమిపూజ చేసి పనులను ప్రారంభించారు. ముందుగా సమితి సింగారం గ్రామపంచాయతీ పరిధిలోని అశోక్‌నగర్‌లో రూ.10 లక్షల వ్యయంతో నిర్మించనున్న పీఎంహెచ్ హాస్టల్ ప్రహరీ గోడ పనులకు భూమిపూజ చేశారు. అనంతరం హాస్టల్‌ను సందర్శించి విద్యార్థులకు అందుతున్న భోజనం, తాగునీరు, పారిశుద్ధ్యం, వసతి గదుల పరిస్థితిని పరిశీలించారు. విద్యార్థులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా అన్ని సౌకర్యాలు కల్పించాలని, నాణ్యమైన భోజనం అందించడంతో పాటు హాస్టల్ నిర్వహణను మెరుగుపర్చాలని అధికారులను ఆదేశించారు. అలాగే ప్రహరీ గోడ నిర్మాణాన్ని నాణ్యతా ప్రమాణాలతో నిర్ణీత గడువులో పూర్తి చేయాలని సూచించారు. తర్వాత మణుగూరు డీఎస్పీ కార్యాలయం ఎదురుగా ఉన్న గిరిజన ఆశ్రమ పాఠశాలలో రూ.25 లక్షల వ్యయంతో చేపట్టనున్న గ్రౌండ్ లెవెలింగ్, ఆర్‌ఓ ప్లాంట్ నిర్మాణ పనులకు భూమిపూజ చేశారు. గిరిజన విద్యార్థులకు మెరుగైన విద్యతో పాటు పరిశుభ్రమైన తాగునీరు, నాణ్యమైన మౌలిక వసతులు కల్పించేందుకు ప్రభుత్వం ప్రత్యేక చర్యలు చేపడుతోందన్నారు. ఆశ్రమ పాఠశాలను పరిశీలించి విద్యార్థులకు అందుతున్న సౌకర్యాలపై అధికారులను అడిగి తెలుసుకుని పనులను త్వరితగతిన పూర్తి చేయాలని ఆదేశించారు. అనంతరం సమితి సింగారం గ్రామ పంచాయతీ పరిధిలోని విద్యానగర్ కాలనీలో రూ.5 లక్షల వ్యయంతో చేపట్టనున్న సీసీ రోడ్డు నిర్మాణ పనులకు భూమిపూజ నిర్వహించారు. గ్రామాలు, కాలనీల్లో మెరుగైన రహదారులు, మౌలిక వసతుల కల్పనకు ప్రభుత్వం అధిక ప్రాధాన్యత ఇస్తోందని ఎమ్మెల్యే పేర్కొన్నారు. పనులను నాణ్యతతో, నిర్ణీత గడువులో పూర్తి చేసి ప్రజలకు త్వరగా అందుబాటులోకి తీసుకురావాలని అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమాల్లో మండల అధ్యక్షులు పిరినాకి నవీన్, టౌన్ అధ్యక్షులు శివ సైదులు, జిల్లా ముఖ్య నాయకులు, మైనారిటీ అధ్యక్షులు రహీం పాషా, సర్పంచులు, ఉపసర్పంచులు, వార్డు సభ్యులు, అధికారులు, గుమస్తాల సంఘం నాయకులు, 14 టైర్, 12 టైర్ యూనియన్ నాయకులు, మహిళా నాయకులు, ప్రజాప్రతినిధులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, హాస్టల్ సిబ్బంది పాల్గొన్నారు.



## మహిళా కార్మికురాలిపై కక్షసాధింపు మానుకోవాలి

- ఎస్ఎంఎస్ యాజమాన్యం మొండి వైఖరి వీడాలి..
- వెంటనే విధుల్లోకి తీసుకోకపోతే నిరాహార దీక్షలు చేస్తామని హెచ్చరిక..

: రేణుక అక్షర మహిళా మండలి

**మణుగూరు, మహా :** మణుగూరులోని ఎస్ఎంఎస్ ప్లాంట్‌లో పనిచేస్తున్న మహిళా కార్మికురాలిపై యాజమాన్యం కక్షసాధింపు చర్యలు మానుకోవాలని రేణుక అక్షర మహిళా మండలి అధ్యక్షురాలు పూనెం సరోజ డిమాండ్ చేశారు. అనారోగ్య కారణాలతో విధులకు హాజరు కాలేకపోయిన మహిళా కార్మికురాలిని ఉద్యోగం నుంచి తొలగించడం అన్యాయమని, ఇది కుట్రపూరిత చర్యేనని ఆమె ఆరోపించారు. శనివారం నిర్వహించిన సమావేశంలో ఆమె మాట్లాడుతూ, రెక్కాడితే గానీ డొక్కాడని పేద మహిళా కార్మికురాలిపై యాజమాన్యం కఠిన వైఖరి ప్రదర్శించడం బాధాకరమన్నారు. వెంటనే ఆమెను తిరిగి విధుల్లోకి తీసుకోవాలని, లేనిపక్షంలో ఎస్ఎంఎస్ ప్లాంట్ ఎదుట నిరాహార దీక్షలు చేపడతామని హెచ్చరించారు. ప్లాంట్‌లో కార్మికుల శ్రమను దోపిడీ చేస్తూ వారిని అనేక ఇబ్బందులకు గురిచేస్తున్నారని ఆరోపించారు. స్థానికులకు ఉపాధి అవకాశాలు కల్పించాల్సిన చోట స్థానికేతరులకు ఉద్యోగాలు ఇస్తూ అక్రమాలకు పాల్పడుతున్నారని విమర్శించారు. ఈ వ్యవహారాలన్నింటినీ వెలుగులోకి తీసుకొచ్చి బాధ్యులపై చర్యలు తీసుకునేలా పోరాటం కొనసాగిస్తామని స్పష్టం చేశారు. కొన్ని సంవత్సరాలుగా ఎస్ఎంఎస్ ప్లాంట్‌లో కొనసాగుతున్న మేనేజర్‌ను వెంటనే వేరే ప్రాంతానికి బదిలీ చేయాలని కూడా రేణుక అక్షర మహిళా మండలి డిమాండ్ చేసింది. కార్యక్రమంలో ఉపాధ్యక్షురాలు బొడ్డు సౌజన్య, ట్రెజరర్ ఎండి షబానా, జనరల్ సెక్రటరీ రెడ్డిబోయిన రేణుక, కోరి శ్యామల, దేరంగుల సుజాత, కన్నాపురం వసంత, కన్నాపురం శైలజ, బాడిశ పార్వతి, లక్కింశెట్టి హేమలత, సౌజన్య డాకూరి తదితరులు పాల్గొన్నారు.





## మహిళల భద్రతకు భరోసా "పోలీస్ అక్క"

- భద్రాద్రి జిల్లా ఎస్పీ రోహిత్ రాజు
- విధులు బాధ్యతలపై మహిళా పోలీసులకు అవగాహన

**భద్రాద్రి కొత్తగూడెం, మహా:** మహిళా బాలికల భద్రతకు "పోలీస్ అక్క" కార్యక్రమాన్ని సమర్థవంతంగా అమలు చేయాలని భద్రాద్రి జిల్లా ఎస్పీ రోహిత్ రాజు సూచించారు. జిల్లాలో అమలు చేయనున్న "పోలీస్ అక్క" కార్యక్రమం విజయవంతంగా నిర్వహించేందుకు మహిళా పోలీసు సిబ్బందికి శనివారం కార్యాలయంలో ఎస్పీ రోహిత్ రాజు ప్రత్యేక అవగాహన సమావేశంను నిర్వహించారు .ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ ప్రతి పోలీస్ స్టేషన్ పరిధిలో నియమితులైన మహిళా పోలీస్ కానిస్టేబుళ్లు "పోలీస్ అక్క"గా విద్యాసంస్థలను క్రమం తప్పకుండా సందర్శించి విద్యార్థులతో స్నేహపూర్వకంగా మమేకమై వారి సమస్యలను తెలుసుకోవాలని సూచించారు.విద్యార్థులకు మహిళల భద్రత బాలల రక్షణ సైబర్ నేరాల నివారణ పోక్సో చట్టం మాదకద్రవ్యాల దుష్పరిణామాలు ర్యాగింగ్ నిరోధం బుల్లీయింగ్ ఈవ్ టీజింగ్ స్టాకింగ్ బాల్య వివాహాలు మానవ అక్రమ రవాణా వంటి అంశాలపై అవగాహన కల్పించాలని తెలిపారు. విద్యార్థులు ఎదుర్కొంటున్న సమస్యలను నిర్భయంగా పోలీసులకు తెలియజేసేలా విశ్వాసాన్ని కల్పించాలని సూచించారు. అదేవిధంగా ఏదైనా నేరానికి సంబంధించిన సమాచారం అందిన వెంటనే సంబంధిత షీ టీమ్ ఎస్‌హెచ్ఓ కు సమాచారం అందించి చట్టపరమైన చర్యలు తీసుకునేలా సమన్వయం చేయాలని ఆదేశించారు. విద్యాసంస్థలతో నిరంతర సంబంధాలు కొనసాగిస్తూ కార్యక్రమాన్ని సమర్థవంతంగా అమలు చేయడంలో ప్రతి మహిళా పోలీసు కీలక పాత్ర పోషించాలని పేర్కొన్నారు. "పోలీస్ అక్క" కార్యక్రమాన్ని జిల్లాలో సమర్థవంతంగా అమలు చేసి మహిళలు బాలికల భద్రతకు మరింత భరోసా కల్పించాలని మహిళా పోలీసు సిబ్బందికి సూచించారు. ఈ కార్యక్రమంలో డిసిఆర్బి డిఎస్పి మల్లయ్య స్వామి, ఎస్బి ఇన్స్పెక్టర్ శ్రీనివాస్, షీటీం ఎస్‌హెచ్ఓ రమాదేవి, మహిళా పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## జిల్లాలో మై భారత్ నమోదు కార్యక్రమం

- మిషన్ మోడ్‌లో విజయవంతం చేయాలి
- డిఎసి డీఎస్సీ సమావేశంలో అదనపు కలెక్టర్ డా కిరణ్మయి

**రంగారెడ్డి జిల్లా ప్రతినిధి మహా:** జిల్లాలో మై భారత్ నమోదు కార్యక్రమాన్ని మిషన్ మోడ్‌లో విజయవంతం చేయాలని, డిఎసి డీఎస్సీ సమావేశంలో అదనపు కలెక్టర్ డా. కిరణ్మయి కొప్పిశెట్టి తెలిపారు. భారత ప్రభుత్వ యువజన వ్యవహారాలు మరియు క్రీడల మంత్రిత్వ శాఖ ఆధ్వర్యంలోని స్వయం ప్రతిపత్తి సంస్థ మై భారత్ (మేరా యువ భారత్) చేపట్టిన ఇంటెన్సివ్ మై భారత్ రిజిస్ట్రేషన్ & అవగాహన కార్యక్రమాన్ని జిల్లాలో మిషన్ మోడ్‌లో అమలు చేసి లక్ష్యాన్ని నిర్దేశిత గడువులోగా పూర్తి చేయాలని రంగారెడ్డి జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) డా. కిరణ్మయి కొప్పిశెట్టి, ఐఏఎస్ అధికారులను ఆదేశించారు.జిల్లా కలెక్టరేట్‌లో అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) డా. కిరణ్మయి కొప్పిశెట్టి అధ్యక్షతన నిర్వహించిన జిల్లా అడ్వైజరీ కమిటీ, జిల్లా సమన్వయ కమిటీ సమావేశాల్లో జిల్లాకు నిర్దేశించిన 80,251 మంది యువత మై భారత్ పోర్టల్‌లో నమోదు లక్ష్య సాధనపై సమగ్రంగా సమీక్షించి, శాఖల వారీ కార్యాచరణ ప్రణాళికను రూపొందించారు.ఈ సందర్భంగా మై భారత్ రంగారెడ్డి జిల్లా డిప్యూటీ డైరెక్టర్, జిల్లా అడ్వైజరీ కమిటీ సభ్య కార్యదర్శి బి. స్నేహల్ జ్ఞానేశ్వర్ బసుత్కర్ మాట్లాడుతూ... యువతలో స్వచ్ఛంద సేవా భావం, నాయకత్వ నైపుణ్యాలు, సామాజిక బాధ్యత, పౌర చైతన్యాన్ని పెంపొందించేందుకు మై భారత్ వేదికగా పని చేస్తోందని తెలిపారు. జిల్లాకు కేటాయించిన 80,251 మంది యువత నమోదు లక్ష్యాన్ని నిర్ణీత సమయంలో పూర్తి చేయడానికి అన్ని ప్రభుత్వ శాఖలు సమన్వయంతో పనిచేయాలని కోరారు.అదనపు కలెక్టర్ మాట్లాడుతూ... జిల్లాలోని అన్ని ప్రభుత్వ శాఖలు, విద్యాసంస్థలు, పట్టణ స్థానిక సంస్థలు, గ్రామ పంచాయతీలు,



ఎన్ఎస్ఎస్, ఎన్‌సీసీ, భారత్ స్కౌట్స్ అండ్ గైడ్స్, యువజన సంఘాలు, స్వయం సహాయక సంఘాలు తదితర సంస్థల సహకారంతో విస్తృత అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని సూచించారు. కళాశాలలు, విశ్వవిద్యాలయాలు, ఐటీఐలు, పాలిటెక్నిక్ కళాశాలలు, పాఠశాలలు, గ్రామాలు, పట్టణాల్లో ప్రత్యేక నమోదు శిబిరాలు ఏర్పాటు చేసి ప్రతి అర్హత కలిగిన యువత మై భారత్ పోర్టల్‌లో నమోదు అయ్యేలా చర్యలు చేపట్టాలని ఆదేశించారు. అన్ని శాఖలు వెంటనే నోడల్ అధికారులను నియమించి, నమోదు పురోగతిని ప్రతిరోజూ సమీక్షించాలని, జిల్లా మై భారత్ కార్యాలయంతో నిరంతర సమన్వయం కొనసాగించాలని ఆమె సూచించారు. జిల్లా లక్ష్యాన్ని సాధించడంలో అన్ని శాఖల సమిష్టి కృషి కీలకమని పేర్కొన్నారు.సమావేశం ముగింపులో జిల్లాలో మై భారత్ నమోదు కార్యక్రమాన్ని విజయవంతం చేసేందుకు అన్ని శాఖలు సమన్వయంతో పని చేస్తామని అధికారులు హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా జిల్లా పరిపాలన, మై భారత్ సంస్థ జిల్లాలోని అర్హత కలిగిన యువత అందరూ మై భారత్ పోర్టల్‌లో నమోదు చేసుకుని స్వచ్ఛంద సేవ, సామాజిక సేవ, నాయకత్వ వికాసం, జాతి నిర్మాణ కార్యక్రమాల్లో చురుకుగా భాగస్వాములు కావాలని విజ్ఞప్తి చేశాయి. ఈ సమావేశంలో జిల్లా పరిషత్ ముఖ్య కార్యనిర్వాహక అధికారి (జడ్పీ సీఈవో) కృష్ణారెడ్డి, జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డా. డి. స్వర్ణకుమారి, జిల్లా పరిశ్రమల కేంద్రం సహాయ సంచాలకురాలు ఎస్.రాధాలలిత, జిల్లా పౌర సంబంధాల అధికారి బి.బాలేశ్వరి, జిల్లా సాంఘిక సంక్షేమ అధికారి జె.రామారావు, ఎన్ఎస్ఎస్ ప్రతినిధులు డా.ఎస్.రమేష్, డా.ఎ.రచన, డా. చింతల రాకేష్ భవాని, జిల్లా రెడ్‌క్రాస్ సొసైటీ ఉపాధ్యక్షుడు వి.పాండు, ఖజాంచీ రాఘవరెడ్డి, జిల్లా పర్యాటక అధికారి ఎస్.ప్రభాకర్, జిల్లా ఉపాధి అధికారి జి.జయశ్రీ, జిల్లా విద్యాశాఖ అధికారి ఎస్.వెంకటేశ్వర్లు, జిల్లా ఇంటర్మీడియట్ విద్యాధికారి వెంక్య నాయక్, జిల్లా పంచాయతీ అధికారి వి. సురేష్ మోహన్, మై భారత్ ప్రతినిధులు శ్రీశైలం యాదవ్, శివకుమార్, శివ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## నేడు మంగళపల్లి సబ్ స్టేషన్ పరిధిలో విద్యుత్ అంతరాయం

**ఇబ్రహీంపట్నం జూలై 25 మహా:** ఆదిభట్ల సర్కిల్ పరిధిలోని, మంగళపల్లి సబ్ స్టేషన్ లో కొత్త బ్రేకర్స్ అమర్చనున్న కారణంగా, నేడు ఆదివారం ఉదయం 9 గంటల నుంచి ఒకటి గంటల వరకు విద్యుత్ అంతరాయం కలగనున్నట్లు, ఆదిభట్ల ఏఈ జయన్న ఒక ప్రకటనలో తెలిపారు. సబ్ స్టేషన్ పరిధిలోకి వచ్చే బొంగులూరు, మంగళపల్లి 1, మంగళపల్లి 2, ఎంపీ పటేల్ గూడ, సివిఆర్ కాలేజ్, చింతపల్లి గూడ, కొంగరకలను, రోహిణి డెడికేటెడ్ ప్రాంతాలలోని ఫీడర్లలో విద్యుత్ సరఫరాలో అంతరాయం కలగనున్న కారణంగా, టిజిఎస్పీడీసీఎల్ విద్యుత్ వినియోగదారులు ఇట్టి విషయాన్ని గమనించి విద్యుత్ సంస్థకు సహకరించగలరని ఆదిభట్ల ఏఈ తెలిపారు.



## క్రమశిక్షణతోనే గుర్తింపు

**భద్రాద్రి కొత్తగూడెం, మహా:** ఏ డిపార్ట్మెంట్ లో పనిచేసిన క్రమశిక్షణతోనే ప్రతి ఒక్కరికి గుర్తింపు లభిస్తుందని ఏరియా సెక్యూరిటీ ట్రైనింగ్ అధికారి జాకీర్ హుస్సేన్ అన్నారు. స్థానిక ట్రైనింగ్ సెంటర్లో సింగరేణి వ్యాప్తంగా అన్ని ఏరియాల నుండి వచ్చిన సెక్యూరిటీ సిబ్బందికి వారం రోజుల పాటు జరిగిన శిక్షణా తరగతుల ముగింపు కార్యక్రమం శనివారం జరిగింది. ఈ సందర్భంగా జాకీర్ హుస్సేన్ మాట్లాడుతూసిబ్బందికి ఫస్ట్ ఎయిడ్ ఫైర్ ఫైటింగ్‌పై పూర్తి స్థాయి అవగాహన అవసరమని అందులో భాగంగానే శిక్షణ ఇవ్వడం జరిగిందన్నారు. తద్వారా సెక్యూరిటీ సిబ్బంది పనితీరు గణనీయంగా మెరుగు పడిందని వారం రోజుల శిక్షణా కాలంలో ఫస్ట్ ఎయిడ్ ఫైర్ ఫైటింగ్‌లోని అన్ని అంశాలపై బోధించడం జరిగినదని అందుకోసం మెయిన్ హాస్పిటల్, మైన్స్ రెస్క్యూ స్టేషన్, భద్రాద్రి కొత్తగూడెం ఫైర్ స్టేషన్ నుండి ఫ్యాకల్టీని తీసుకోవడం జరిగినదని తెలిపారు. ఫస్ట్ ఎయిడ్ పై అవగాహన ఉంటే మన తోటి వారు ఆపదలో ఉన్నప్పుడు డాక్టర్ వద్దకు తీసుకు వెళ్ళే లోపు వారి ప్రాణాలను కాపాడవచ్చునని మనం పని చేయు ప్రదేశాలలో అగ్నిప్రమాదం సంభవించినపుడు వాటిని నివారించి సింగరేణి ఆస్తులను పరిరక్షించగలమని మెరుగైన వృత్తి నైపుణ్యంతో క్రమశిక్షణతో నీతినిజాయితీతో అంకితభావంతో విధులు నిర్వహిస్తూ సమాజాభివృద్ధికై సెక్యూరిటీ సిబ్బంది అందరూ పాటుపడాలని తెలిపారు. అనంతరం శ్రీ జ్యోతి అనాథ వృద్ధుల శరణాలయ నిర్వాహకులకు సెక్యూరిటీ సిబ్బందిచే నిత్యావసర సరుకులను వితరణ గావించారు. కోర్స్ లో ఉత్తమ ప్రతిభ కనబరచిన డి.సతీష్ కుమార్, జోసెఫ్ కు బహుమతి ప్రదానం చేశారు. ఈ కార్యక్రమంలో ట్రైనింగ్ ఇన్స్పెక్టర్ డి.నారాయణ రెడ్డి, జూనియర్ ఇన్స్పెక్టర్ ట్రైనింగ్ ఇన్స్పెక్టర్ కె.రాజనర్సు, జూనియర్ ట్రైనింగ్ సిబ్బంది పాల్గొన్నారు.





## వైద్య చికిత్సకు రూ.5 లక్షల ఎల్ఓసీ అందజేత..

- పేదలకు ప్రభుత్వం అండగా నిలుస్తోంది:..
- ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు

**మణుగూరు, మహా :** పేద ప్రజలకు నాణ్యమైన వైద్య సేవలు అందేలా రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటోందని, ఆర్థిక ఇబ్బందులు వైద్యానికి అడ్డంకి కాకుండా సంక్షేమ పథకాల ద్వారా అండగా నిలుస్తోందని పినపాక ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు అన్నారు. శనివారం మణుగూరులోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో మణుగూరు మండలం తోగ్గూడెం గ్రామానికి చెందిన ఉప సర్పంచ్ కొమరం మహేష్ సోదరి బండారి సీత వైద్య చికిత్స నిమిత్తం మంజూరైన *రూ.5 లక్షల విలువైన ఎల్ఓసీ (లెటర్ ఆఫ్ క్రెడిట్) ను ఎమ్మెల్యే పాయం అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే పాయం మాట్లాడుతూ, నిరుపేదలు ఆర్థిక ఇబ్బందుల కారణంగా వైద్య చికిత్సకు దూరం కాకుండా ప్రభుత్వం ఎల్ఓసీ వంటి పథకాల ద్వారా సహాయ సహకారాలు అందిస్తోందన్నారు. అర్హులైన ప్రతి ఒక్కరూ ప్రభుత్వ సంక్షేమ పథకాల ప్రయోజనాలను సద్వినియోగం చేసుకుని మెరుగైన వైద్య సేవలు పొందాలని సూచించారు. ప్రజల ఆరోగ్య పరిరక్షణకు ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యత ఇస్తోందని, అవసరమైన ప్రతి సందర్భంలో ప్రజలకు తన వంతు సహకారం అందిస్తానని ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో తోగ్గూడెం గ్రామ సర్పంచ్ మడకం కృష్ణ, ఉప సర్పంచ్ కొమరం మహేష్ తదితరులు పాల్గొన్నారు.

## నేటికీ విద్యార్థులకు అందని యూనిఫాంలు

- సంగిశెట్టి క్రిస్టఫర్ మలిదశ ఉద్యమకారుడు

**వలిగొండ జులై 25 మహా న్యూస్** పాఠశాలలు ప్రారంభమై రెండు నెలలు కావస్తున్న నేటికీ విద్యార్థులకు యూనిఫాంలు అందలేదని ప్రభుత్వం తక్షణమే యూనిఫాంలు పంపిణీ చేయాలని మలిదశ ఉద్యమకారుడు సంఘీశెట్టి క్రిస్టఫర్ డిమాండ్ చేశారు అలాగే మధ్యాహ్న భోజనంలో అందించే గుడ్డుకు ధరలు పెరగడంతో వండించే మహిళలకు అధిక భారం వస్తున్నందున అదనంగా 2 రూపాయలను పెంచాలని డిమాండ్ చేశారు యూనిఫామ్ తక్షణమే అందించాలని లేనిపక్షంలో పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమం చేపడతామని ఆయన హెచ్చరించారు



## సింగరేణికి మీ సేవలు చిరస్మరణీయం

- సన్మాన సభలో కొనియాడిన పలువురు వక్తలు
- పదవీ విరమణ సందర్భంగా ఇద్దరు జనరల్ మేనేజర్లకు ఘన సన్మానం

**భద్రాద్రి కొత్తగూడెం, మహా:** సింగరేణి కాలరీస్ కంపెనీకి అధికారులు అందించిన సేవలు చిరస్మరణీయమని పలువురు వక్తలు కొనియాడారు. ఈ నెల 31వ తేదీన పదవీ విరమణ చేయనున్న సింగరేణి సంస్థ జీఎం(పర్సనల్/ఐఆర్‌పీఎం) కవితా నాయుడు, జీఎం(ఈ అండ్ ఎం)సెంట్రల్ వర్క్‌షాప్ దామోదరరావుకి శనివారం కొత్తగూడెం ఏరియా జీఎం కార్యాలయంలో సన్మాన కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కొత్తగూడెం ఏరియా జీఎంఎం.షాలేం రాజు ఉద్యోగ విరమణ చేయనున్న ఇరువురికి శాలువాలు కప్పి పుష్పగుచ్ఛాలు అందించి ఘనంగా సత్కరించారు. అనంతరం జీఎం షాలేం రాజు మాట్లాడుతూ కవితా నాయుడు, దామోదరరావు సుమారు 37సంవత్సరాలు విశిష్ట సేవలు అందించి సంస్థ అభివృద్ధికి ఉద్యోగుల సంక్షేమానికి సమర్థవంతమైన పరిపాలనకు ఎనలేని కృషి చేశారని కొనియాడారు. విధి నిర్వహణలో వారి నిబద్ధత క్రమశిక్షణ అంకితభావం నాయకత్వ లక్షణాలు సంస్థకు ఆదర్శప్రాయమని పేర్కొన్నారు. వారి సేవలు సింగరేణి చరిత్రలో చిరస్మరణీయంగా నిలిచిపోతాయని అన్నారు. పదవీ విరమణ అనంతరం వారు ఆయురారోగ్యాలతో ఆనందంగా కుటుంబ సభ్యులతో కలిసి సుఖసంతోషాలతో జీవించాలని ఆకాంక్షిస్తూ శుభాకాంక్షలు తెలిపారు. తర్వాత కవితా నాయుడు, దామోదరరావు మాట్లాడుతూ సింగరేణిలో సేవలందించే అవకాశం లభించడం తమ అదృష్టంగా భావిస్తున్నామని విధి నిర్వహణలో సహకరించిన యాజమాన్యానికి అధికారులు ఉద్యోగులు కార్మిక సంఘాల నాయకులకు హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు. సింగరేణిలో గడిపిన అనుభవాలు జీవితాంతం మరపురానివిగా నిలిచిపోతాయని వారు పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో కొత్తగూడెం ఏరియా జీఎంతో పాటు ఎస్.ఓటు జీఎంఎం.గోవిందరావు, వికెసీఎం ప్రాజెక్టు ఆఫీసర్ ఎంవి.నరసింహరావు, ఏరియా ఇంజనీర్ వి.రామకృష్ణ, ఫైనాన్స్(ఏజిఎం) బిబత్స, డిజిఎం(ఐఈడి) యోహన్, సిఎంఓఏఐ జనరల్ సెక్రటరీ ఉపేందర్, ఇన్‌చార్జ్ హెచ్ ఓ డి (సివిల్)కె.రాజారాం, ఏరియా ఎస్టేట్స్ ఆఫీసర్ బి.శౌర్య, డిజిఎం(ఈ అండ్ఎం) ఏరియా వర్క్ షాప్ క్రిస్టోఫర్, మేనేజర్(ఐటి) శేష శ్రీ, డివైపిఎం హరీష్, సీనియర్ పిఓ, మజ్జి మురళి, అధికారులు, వివిధ విభాగాల హెచ్‌ఓడీలు ఉద్యోగులు పెద్ద సంఖ్యలో పాల్గొని పదవీ విరమణ పొందుతున్న ఇద్దరు జనరల్ మేనేజర్లకు ఘనంగా శుభాకాంక్షలు తెలియజేశారు.



## ప్రత్యామ్నాయ పంటలపై దృష్టి సారించండి

**సత్తుపల్లి వ్యవసాయ కమిటీ చైర్మన్ దోమ ఆనంద్.**

**సత్తుపల్లి, జూలై 25:మహా:** తెలంగాణ రాష్ట్రలో ప్రస్తుత వర్షాభావ పరిస్థిలో రైతులు ప్రత్యామ్నాయ పంటలపై దృష్టి సారించాలని సత్తుపల్లి వ్యవసాయ కమిటీ చైర్మన్ దోమ ఆనంద్ బాబు అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రస్తుత సమయంలో ఆగస్ట్ నెల సమీపిస్తున్నప్పటికీ వర్షాలు రాకపోవడంతో భూగర్భ జలాలు అడుగంటి పంటలకు నీరు లేక రైతులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని, ఈ నేపథ్యంలో నీటి అవసరం తక్కువగా ఉండే ఆరుదల పంటలపై అన్నదాత దృష్టి సారించాలని ఆనంద్ బాబు సూచించారు. పంట మార్పిడి విధానం అవలంభించడం వలన వ్యవసాయ భూమిలో జవసత్వాలు పెరిగి అధిక దిగుబడులు వస్తాయని అన్నారు. ప్రస్తుత సమయంలో వ్యవసాయ అధికారుల సూచనలతో అధిక దిగుబడి పంటలవైపు మొగ్గుచూపాలని కోరారు.



## విద్యార్థుల పోరాటంతో ప్రజాస్వామ్యం గెలిచింది...

**కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు మహేందర్ ముదిరాజ్..**

**రాజేంద్రనగర్ మహా:** నీట్ ప్రశ్న పత్రాలు లీకేజీ లో జంతర్ మంతర్ వద్ద విద్యార్థుల తీవ్ర నిరసనల కారణంగా కేంద్ర విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ బాధ్యత వహిస్తూ తన పదవికి రాజీనామా చేశారు. కేంద్ర మంత్రి రాజీనామాను విద్యార్థుల విజయంగా కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు చిలకమ్రి మహేందర్ ముదిరాజ్ పేర్కొన్నారు. విద్యార్థుల భవిష్యత్తుతో చెలగాటం ఆడితే ఏ ప్రభుత్వం మనుగడా సాగించదు. యువత, విద్యార్థులపై దాడి చేసిన వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలిని కాంగ్రెస్ పార్టీ డిమాండ్ చేస్తుందన్నారు. ప్రశ్నాపత్రాలు లీకేజీ పై ప్రధానమంత్రి నరేంద్ర మోడీ బాధ్యత వహించాలి. రేపటి భవిష్యత్తుకు విద్యా వ్యవస్థను పటిష్టంగాతయారు చేయాలన్నారు. ఇది దేశ యువత, విద్యార్థుల విజయం అన్నారు. ఇప్పటికైనా కేంద్ర ప్రభుత్వం విద్యా వ్యవస్థలో పారదర్శకత వహించాలి. ప్రశ్నాపత్రాలు లీకేజీ వ్యవహారంలో నిందితులను కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు.





# ఢిల్లీలో విద్యార్థుల నిరసనకు మద్దతు తెలిపిన కంది శ్రీనివాస రెడ్డి

- సంఘీభావం తెలిపిన రాహుల్, ప్రియాంక గాంధీల అరెస్ట్ పట్ల నిరసన
- తన క్యాంపు కార్యాలయ ఆవరణలో పెద్ద ఎత్తున శ్రేణులతో ఆందోళన
- మోదీకి వ్యతిరేకంగా నినాదాలతో హోరెత్తించిన శ్రేణులు
- ర్యాలీ నిర్వహించి రోడ్డు పై బైఠాయింపు
- కంది శ్రీనివాస రెడ్డితో పాటు పలువురు నాయకుల అరెస్ట్



ఆదిలాబాద్ మహా : ఢిల్లీలో విద్యార్థుల నిరసన కు సంఘీభావంగా ప్రధాని మోదీ నివాసం ఎదుట శాంతియుత నిరసన తెలిపిన కాంగ్రెస్ అగ్ర నేతలు రాహుల్ గాంధీ, ప్రియాంక గాంధీ ల అరెస్ట్ అప్రజాస్వామికమని ఆదిలాబాద్ కాంగ్రెస్ పార్టీ అసెంబ్లీ ఇంచార్జి కంది శ్రీనివాస రెడ్డి అన్నారు. శనివారం పట్టణంలోని తన క్యాంపు కార్యాలయ ఆవరణలో పెద్ద ఎత్తున హాజరైన కాంగ్రెస్ శ్రేణులతో కలిసి నల్ల కండువాలు ధరించి నిరసన ప్రదర్శన చేపట్టారు. ప్రధాని మోదీకి వ్యతిరేకంగా పెద్ద పెట్టున నినాదాలతో హోరెత్తించారు. నీట్ పేపర్ లీకేజీ కి బాధ్యత వహిస్తూ కేంద్ర విద్యాశాఖా మంత్రి ధర్మేంద్ర ప్రదాన్ రాజీనామా చేయాలని కంది శ్రీనివాస రెడ్డి డిమాండ్ చేసారు. పేపర్ లీకేజీ వల్ల 20లక్షల మంది విద్యార్థులు భవిష్యత్తు అగమ్య గోచరంగా తయారైందన్నారు. కేంద్ర విద్యాశాఖా మంత్రి నిర్లక్ష్యం వలన లీకేజీ ఘటన తో దేశ వ్యాప్తంగా విద్యార్థులు ఆవేదనతో ఆత్మహత్యలు చేసుకున్నారని వారి కుటుంబాలకు కేంద్రం కోటి రూపాయల పరిహారాన్ని అందించి న్యాయం చేయాలని కోరారు. ఢిల్లీలో ఆందోళన చేస్తున్న విద్యార్థులు యువతపై లాఠీ చార్జి చేబడం, భాష్పవాయువు ప్రయోగించడం దారుణమన్నారు.ఘటనకు వ్యతిరేకంగా దేశ వ్యాప్తంగా ఇంత పెద్ద ఎత్తున నిరసనలు కొనసాగుతున్నా ప్రధాని మంత్రి మోదీ నియంతలా వ్యవహరిస్తున్నారని మండి పడ్డారు.ఘటనకు బాధ్యలపై చర్యలకు వెనుకాడుతున్నారన్నారు. లీకేజీ బాధ్యులపై తక్షణమే చర్యలు చేపట్టాలని డిమాండ్ చేసారు. మంత్రి ధర్మేంద్ర ప్రదాన్ రాజీనామా చేసేవరకు తమ పోరాటం ఆగదన్నారు.అనంతరం కేంద్ర ప్రభుత్వం పై వ్యతిరేక నినాదాలతో క్యాంపు కార్యాలయం నుండి ర్యాలీ నిర్వహించి రోడ్డు పై బైఠాయించిన శ్రేణులను పోలీసులు అడ్డుకున్నారు.కంది శ్రీనివాస రెడ్డితో పాటు పలువురు నాయకులను అరెస్ట్ చేసి పోలీస్ స్టేషన్ కు తరలించారు.దీంతో కొంత ఉద్రిక్తత నెలకొంది. ఈ కార్యక్రమంలో ఆత్మ కమిటీ చైర్మన్ గిమ్మ సంతోష్ రావు , జిల్లా లీగల్ సెల్ చైర్మన్ మంగేష్,జిల్లా మైనారిటీ సెల్ చైర్మన్ షాహిద్ అలీ,నాయకులు ముడుపు దామోదర్ రెడ్డి, సుధాకర్ గౌడ్, భోజారెడ్డి , మునిగెల నర్సింగ్ , బండారి సతీష్ , కోలా నర్సింలు, గుడిపల్లి నగేష్ ,శాంతన్ రావు , నాగర్కర్ శంకర్, అల్చెట్టి నాగన్న, కౌన్సిలర్ మహబూబ్, బూర్ల శంకరయ్య, షబానా, సోనియా మంథని, కుదురుపాక సురేష్,జమున ,ఎంఏ షకీల్ , దేరా కృష్ణా రెడ్డి, ఖలీం , రామన్న,తదితరులు పాల్గొన్నారు



# విద్యార్థులకు నాణ్యమైన విద్య, రుచికరమైన ఆహారం కల్పించాలి

- జిల్లా కలెక్టర్ అనురాగ జయంతి

**యాదాద్రి భువనగిరి జూలై 25 మహా:** విద్యార్థులకు నాణ్యమైన విద్యతో పాటు, రుచికరమై ఆహారం, క్రీడా సౌకర్యాలు కల్పించడమే లక్ష్యం అని యాదాద్రి భువనగిరి జిల్లా కలెక్టర్ అనురాగ్ జయంతి అన్నారు. శనివారం బీబీనగర్ మండల కేంద్రంలోని మహాత్మా జ్యోతిబా పూలే రెసిడెన్షియల్ స్కూల్,కాలేజీ మరియు తెలంగాణ సోషల్ వెల్ఫేర్ రెసిడెన్షియల్ జూనియర్ కళాశాలలను కలెక్టర్ అనురాగ్ జయంతి పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ పాఠశాల, కళాశాలలో విద్యార్థులకు అందిస్తున్న మధ్యాహ్న భోజనాన్ని స్వయంగా పరిశీలించారు. మెనూ ప్రకారం నాణ్యమైన, రుచికరమైన ఆహారం అందిస్తున్నారా లేదా అని విద్యార్థులను నేరుగా అడిగి తెలుసుకున్నారు. ఆహార పదార్థాల నాణ్యత, పరిశుభ్రతపై ప్రత్యేక దృష్టి సారించాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. అనంతరం కళాశాల కిచెన్ లోని కూరగాయలు, సరుకులు, వంట సామాగ్రి, గదులను పరిశీలించారు పరిశుభ్రత, శానిటేషన్ ప్రమాణాలు సక్రమంగా పాటిస్తున్నారా లేదా అని తనిఖీ చేశారు. ఆహార పదార్థాల నిల్వలో పరిశుభ్రతకు అత్యంత ప్రాధాన్యత ఇవ్వాలని, విద్యార్థుల ఆరోగ్య పరిరక్షణలో ఎలాంటి నిర్లక్ష్యం ఉండకూడదని సూచించారు. సోషల్ వెల్ఫేర్ రెసిడెన్షియల్ జూనియర్ కళాశాల విద్యార్థులతో కలెక్టర్ ఆత్మీయంగా మాట్లాడారు. విద్యార్థుల అభ్యర్థన మేరకు క్రీడా పరికరాలు (స్పోర్ట్స్ ఎక్విప్‌మెంట్) అందుబాటులోకి తీసుకురావడంతో పాటు, జేఈఈ, నీట్ వంటి పోటీ పరీక్షలకు సిద్ధమయ్యే విద్యార్థులకు అవసరమైన విద్యా పుస్తకాలు, శిక్షణ సౌకర్యాలను ఏర్పాటు చేయడానికి చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. విద్యార్థులు విద్యలో ప్రతిభ కనబరచడంతో పాటు క్రీడల్లోనూ చురుకుగా పాల్గొని సమగ్ర వ్యక్తిత్వాన్ని పెంపొందించుకోవాలని సూచించారు. క్రమశిక్షణ, పట్టుదలతో చదువుకుని ఉన్నత లక్ష్యాలను సాధించాలని, జిల్లా కి మంచి పేరు తీసుకురావాలని సూచించారు.. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ శ్యామ్ సుందర్, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.



# ఘనంగా ఎమ్మెల్యే జన్మదిన వేడుకలు

- గ్రామపంచాయతీ, ఆటో కార్మికులకు దుస్తులు పంపిణీ

**జూలూరుపాడు, మహా:** వైరా ఎమ్మెల్యే మాలోత్ రాందాస్ నాయక్ జన్మదిన వేడుకలను మండల కేంద్రంలోని పార్టీ కార్యాలయంలో శనివారం ఘనంగా నిర్వహించారు. మండల కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో మండల కేంద్రంలో ర్యాలీ నిర్వహించి పార్టీ కార్యాలయంలో కేక్ కట్ చేసి, స్వీట్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా నాయకులు తమ ప్రియతమ నాయకుడు నిండా నూరేళ్లు ఆయురారోగ్యాలతో ప్రజలకు సేవ చేయాలని ఆకాంక్షిస్తూ జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. జన్మదినాన్ని పురస్కరించుకొని గ్రామపంచాయతీ పారిశుద్ధ్య కార్మికులకు, ఆటో కార్మికులకు కాకి దుస్తులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ పార్టీ నాయకులు లేళ్ళ వెంకటరెడ్డి, పార్టీ మండల అధ్యక్షుడు మంగీలాల్ నాయక్, ప్రియాంక, లచ్చు నాయక్, ఆర్కే నాయుడు, రామకృష్ణ, మంద బాబు, చౌడం నరసింహారావు, మధుసూదనరావు, రామిశెట్టి రాంబాబు, వివిధ గ్రామ పంచాయతీల సర్పంచులు, పార్టీ శ్రేణులు తదితరులు పాల్గొన్నారు.

# బూత్ ల వారీగా వంద శాతం డిజిటలైజేషన్ కావాలి

- బీఎల్ఏలు అప్రమత్తంగా ఉండాలి
- వారం రోజులు సీరియస్ గా పని చేయాలి
- సీయం రేవంత్ రెడ్డి మెప్పు పొందాలి
- చనిపోయిన వారివి తప్ప వేరే ఒక్క ఓటు కూడా పోవద్దు
- తమ తమ బూత్ లలో బీఎల్వోల వెంట ఉండి పర్యవేక్షించాలి
- మంచిగా పని చేసిన బీఎల్ఏలకు తగిన గుర్తింపు
- ఎస్ఐఆర్ ప్రక్రియ పై పార్టీ శ్రేణులకు కంది శ్రీనివాస రెడ్డి సూచనలు



**ఆదిలాబాద్ మహా :** ఎస్ఐఆర్ ప్రక్రియలో ఆదిలాబాద్ 92.64 శాతం తో ఎంతో ముందు ఉందని ఆదిలాబాద్ కాంగ్రెస్ పార్టీ అసెంబ్లీ ఇంచార్జి కంది శ్రీనివాస రెడ్డి తెలిపారు.శనవారం పట్టణంలోని తన క్యాంపు కార్యాలయంలో బీఎల్ ఏలు పార్టీ శ్రేణులతో ఎస్ఐఆర్ అప్ డేట్ పై సమీక్ష నిర్వహించారు. నియోజక వర్గంలో అన్నిటికంటే భోరజ్ మండలం 99.62 శాతంతో టాప్ లో ఉందన్నారు. తర్వాత 98.14 శాతంతో జైనథ్ మండలం , 98. 09 శాతంతో సాత్నాల మండలం, బేల మండలం 97.38 శాతం ,ఆదిలాబాద్ రూరల్ మండలం 97.07 శాతం అర్బన్ మావల మండలాలు కలిపి 88 శాతం ప్రక్రియను పూర్తి చేసాయన్నారు. ఆదిలాబాద్ లో చక్కగా పని చేస్తున్నారని సాక్షాత్తు ముఖ్య మంత్రే ప్రశంసించినట్లు తెలిపారు. అయినా ఇంకా రెట్టించిన ఉత్సాహంగా పని చేసి వంద శాతం పూర్తయ్యేలా కృషి చేద్దామన్నారు. డ్రాఫ్ట్ జాబితా అనంతరం అందులో లేని ఓట్లు తిరిగి నమోదయ్యేలా చర్యలు తీసుకోవాలని సూచించారు.అలాగే బీఎల్ ఏలు రోజువారీ అప్ డేట్ పంపించాలన్నారు. ఈ వారం రోజులు మరేం పని పెట్టుకోకుండా దీనిపైనే దృష్టి పెట్టి సక్సెస్ చేయాలన్నారు.ఇక పల్లెలలో పాగా వేద్దామన్నారు.ఒక్క ఓటు కూడా పోకుండా జాగ్రత్త పడదామన్నారు.ఈ కార్యక్రమంలో ఆత్మ కమిటీ చైర్మన్ గిమ్మ సంతోష్ రావు , జిల్లా లీగల్ సెల్ చైర్మన్ మంగేష్,జిల్లా మైనారిటీ సెల్ చైర్మన్ షాహిద్ అలీ,నాయకులు ముడుపు దామోదర్ రెడ్డి, సుధాకర్ గౌడ్, భోజారెడ్డి , దేవిదాస్ చారి ,మునిగెల నర్సింగ్ , బండారి సతీష్ , కోలా నర్సింలు, గుడిపల్లి నగేష్ ,శాంతన్ రావు , నాగర్కర్ శంకర్, అల్చెట్టి నాగన్న,కౌన్సిలర్ మహబూబ్, బూర్ల శంకరయ్య, షబానా, సోనియా మంథని, కుదురుపాక సురేష్,జమున ,ఎంఏ షకీల్ , దేరా కృష్ణా రెడ్డి, ఖలీం , రామన్న,తదితరులు పాల్గొన్నారు



# ఘనంగా ఎమ్మెల్యే రాందాస్ నాయక్ జన్మదిన వేడుకలు

**భద్రాద్రి కొత్తగూడెం, మహా:** వైరా శాసనసభ్యులు మాలోత్ రాందాస్ నాయక్ జన్మదినం సందర్భంగా భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో స్థానిక సూపర్ బజార్ సెంటర్లో శనివారం ఆయన జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు. ముందుగా కేక్ కటింగ్ చేసి పేదలకు అన్నదానం చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా పరిషత్ మాజీ చైర్మన్ కంచర్ల చంద్రశేఖర రావు, జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షురాలు తోట దేవి ప్రసన్న, జిల్లా కాంగ్రెస్ పార్టీ నాయకులు గుగులోత్ కృష్ణ, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ పసుపులేటి వీరబాబు, సీనియర్ జిల్లా కాంగ్రెస్ పార్టీ నాయకులు అబ్దుల్ రజాక్,అభ్యుదయ కళాశాల సమితి రాష్ట్ర వ్యవస్థాపక అధ్యక్షులు ఆచార్య డాక్టర్ మద్దెల శివకుమార్, సీనియర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు ప్రకాష్ నాయక్, రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ నాయకులు జెబి శౌరి, సర్పంచులు బలరాం నాయక్, అరుణ్,జిల్లా కాంగ్రెస్ పార్టీ నాయకులు అంతోటి పాల్, సుబ్బారావు మధుసూదన్ చిన్ని, బోడ గణేష్, మేకల నర్సింగరావు, సామంతుల శంకర్, గౌస్ న్యాయవాది రమేష్ నాయక్, సిరిమల్లె కుమారస్వామి, రతన్, కోటి, రాజు, సల్మాన్ ఖాన్ తోత, అంతోటి రాజు, సుందర్ పాల్, రాజేశ్వరరావు, సాయి కుమార్, తదితరులు పాల్గొన్నారు.



# ఐశ్వర్య డెవలపర్స్ దౌర్జన్యాలు..

- 1000 గజాల ప్లాట్,
- 40 ఫీట్ల రోడ్డును వదిలిపెట్టని కబ్జారాయిలు..
- బాధితుడు సాయికృష్ణా...

**రాజేంద్రనగర్ మహా :** తమ ప్లాటును కబ్జా చేస్తున్న వారిపై చర్యలు తీసుకొని తనకు న్యాయం చేయాలని బాధితుడు సాయికృష్ణా శనివారం మీడియాను సంప్రదించారు. సాయి కృష్ణా మాట్లాడుతూ శంషాబాద్ తొండుపల్లి రెవెన్యూ పరిధిలోని సర్వేనెంబర్ 108 లో ఏర్పాటు చేసిన వెంచర్లో 1038 గజాల ప్లాటు, ప్లాటుకు రావడానికి లేఅవుట్లో ఉన్న 40 ఫీట్ల రోడ్డును స్థానిక నాయకుల అండదండలతో ఐశ్వర్య డెవలపర్స్ ప్రతినిధులు దౌర్జన్యాలు చేస్తూ కబ్జాలకు పాల్పడుతున్నారని ఆరోపించారు. గతంలో పలుసార్లు ఎమ్మార్వోకు, పోలీసు అధికారులకు ఫిర్యాదు చేసిన పట్టించుకోలేదు. శంషాబాద్ మండలం నర్కూడ గ్రామానికి చెందిన సాయి కృష్ణ మరొకరితో కలిసి 2022లో ప్లాటును కొనుగోలు చేశారు.శంషాబాద్ లో పలు ప్రాజెక్టులు రావడంతో భూములకు విపరీతమైన డిమాండ్ పెరిగింది. దీంతో రియల్ ఎస్టేట్ వ్యాపారులు తమ ఇష్టానుసారంగా కనిపించిన భూములను స్థానిక నాయకులు అండదండలతో కబ్జా చేస్తూ అధికారులను మేనేజ్ చేస్తూ విలువైన భూములను, ప్లాట్లను లాక్కుంటున్నారు. రెవెన్యూ, పోలీస్ అధికారులకు ఫిర్యాదు చేసిన పట్టించుకునే పరిస్థితి లేదని బాధితులు వాపోతున్నారు. ఐశ్వర్య డెవలపర్స్ దౌర్జన్యాల నుంచి తమను కాపాడి తన 1038 గజాల ప్లాట్ ,40 ఫీట్ల రహదారిని విడిపించాలని అధికారులను సాయి కృష్ణా కోరారు.



# కంది శ్రీనివాస రెడ్డి క్యాంపు కార్యాలయంలో ప్రజా దర్బార్

**ఆదిలాబాద్ మహా :** ప్రజల సమస్యలు తెలుసుకొని వాటిని పరిష్కరించేందుకే ప్రజా దర్బార్ ఏర్పాటు చేసినట్లు ఆదిలాబాద్ కాంగ్రెస్ పార్టీ అసెంబ్లీ ఇంచార్జి కంది శ్రీనివాస రెడ్డి తెలిపారు. పట్టణం లోని తన క్యాంపు కార్యాలయం ప్రజా సేవా భవన్ లో శనివారం నిర్వహించిన ప్రజా దర్బార్ కు ఆయన హాజరయ్యారు. నియోజకవర్గంలోని ప్రజలు పార్టీ నాయకులు కార్యకర్తలు పెద్ద సంఖ్యలో తరలివచ్చి తమ సమస్యల పై కంది శ్రీనివాస రెడ్డి కి వినతి పత్రాలు అందించారు. సమస్యలపై సానుకూలంగా స్పందిస్తూ సమస్యల పరిష్కారం కోసం కృషి చేస్తానని ఆయన హామీ ఇచ్చారు. గిమ్మ గ్రామానికి చెందిన పేద రైతు పూదరి ప్రభాకర్ కు తన కుమారుడి చదవు నిమిత్తం ఆర్థిక సాయమందించారు.ఈ కార్యక్రమంలో ఆత్మ కమిటీ చైర్మన్ గిమ్మ సంతోష్ రావు , జిల్లా లీగల్ సెల్ చైర్మన్ మంగేష్,జిల్లా మైనారిటీ సెల్ చైర్మన్ షాహిద్ అలీ,నాయకులు ముడుపు దామోదర్ రెడ్డి, సుధాకర్ గౌడ్, భోజారెడ్డి , మునిగెల నర్సింగ్ , బండారి సతీష్ , కోలా నర్సింలు, గుడిపల్లి నగేష్ ,శాంతన్ రావు , నాగర్కర్ శంకర్, అల్చెట్టి నాగన్న,కౌన్సిలర్ మహబూబ్, బూర్ల శంకరయ్య, షబానా, సోనియా మంథని, కుదురుపాక సురేష్,జమున ,ఎంఏ షకీల్ , దేరా కృష్ణా రెడ్డి, ఖలీం , రామన్న, పలు గ్రామాల నుండి తరలివచ్చిన ప్రజలు తదితరులు పాల్గొన్నారు

# మొక్కలు నాటండి మున్సిపల్ చైర్ పర్సన్ పిలుపు

**అదిలాబాద్ మహా:** ఎల్‌నినో కారణంగా ప్రతీ ఒక్కరు తమ ఇంటి ఆవరణలో కనీసం ఒక మొక్క నాటాలని మున్సిపల్ చైర్‌పర్సన్ బండారి అనూష సతీష్ అన్నారు. శనివారం పట్టణంలోని మహా లక్ష్మీవాడ, 1వార్డు లోని ప్రభుత్వ పాఠశాల ఆవరణలో హరితహారం వన మహోత్సవం కార్యక్రమానికి ఆమె మున్సిపల్ కమిషనర్ జగదీశ్వర్ గౌడ్ తో కలిసి హాజరై మొక్కలు నాటారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ, ఎల్‌నినో ప్రభావం వల్ల వర్షాభావ పరిస్థితులు ఏర్పడుతున్న నేపథ్యంలో ప్రతి ఒక్కరూ తమ ఇంటి ఆవరణలో ఒక మొక్కను నాటి, దానిని సంరక్షించి పర్యావరణ పరిరక్షణకు తోడ్పడాలని పిలుపునిచ్చారు. రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన హరితహారం కార్యక్రమాన్ని విజయవంతం చేయడానికి ప్రతి పాఠశాల, కళాశాల,ప్రభుత్వ కార్యాలయం, ఖాళీ



ప్రభుత్వ స్థలాల్లో విస్తృతంగా మొక్కలు నాటాలని తెలిపారు.అలాగే స్వచ్ఛంద సంస్థలు, ప్రజాప్రతినిధులు, యువత, విద్యార్థులు, కాలనీ ప్రజలు అందరూ ఈ కార్యక్రమంలో భాగస్వాములు కావాలని ఆమె కోరారు .ఈ కార్యక్రమంలో వార్డు కౌన్సిలర్ , ప్రభుత్వ పాఠశాల ప్రిన్సిపాల్ పిల్లి కిషన్, మున్సిపల్ సిబ్బంది, విద్యాశాఖ అధికారులు, కాలనీ ప్రజలు, ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.



# రాహుల్ గాంధీ దెబ్బకు ధర్మేంద్ర ప్రధాన్ పదవి ఔట్

- ఇది విద్యార్థుల పోరాట విజయం
- రాష్ట్ర మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు ఎర్రబెల్లి స్వర్ణ

**హన్మకొండ, మహా;** నీట్ పేపర్ లీకేజ్ వ్యవహారంలో కేంద్రం మెడలు వంచి విద్యార్థుల అభీష్టాన్ని నెరవేర్చిన ఘనత రాహుల్ గాంధీ, ప్రియాంక గాంధీ లకే దక్కుతుందని రాష్ట్ర మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు ఎర్రబెల్లి స్వర్ణ అన్నారు.గత 28 రోజులుగా విద్యార్థులు నిరసన తెలుపుతున్నా చీమ కుట్టినట్టైన లేని ప్రధాని మోడీకి, విద్యార్థులకు కాంగ్రెస్ పార్టీ మద్దతు పలికి దేశవ్యాప్తంగా ఉద్యమించడంతో కేంద్రం దిగిరాక తప్పని పరిస్థితి నెలకొందని తెలిపారు. ముఖ్యంగా విద్యార్థులతో పెట్టుకున్న ఏ ప్రభుత్వం మనుగడ సాధించలేదని, రాబోయే రోజుల్లో ప్రధాని మోడీని గద్దెదించడమే తమ కర్తవ్యమని, రాహుల్ గాంధీని ప్రధానిని చేసేంతవరకు తమ పోరాటం కొనసాగుతుందని స్పష్టం చేశారు. అంతేకాకుండా నిరసన ల్లో మృతి చెందిన విద్యార్థులకు ప్రగాఢ సానుభూతి తెలియజేస్తూ గాయపడ్డ వారికి తగిన వైద్యం ఆర్థిక సహాయం అందించాలని, మృతుల కుటుంబాలకు కోటి చొప్పున ఎక్స్ గ్రేషియా, తో పాటు ప్రభుత్వ ఉద్యోగం ఇవ్వాలని డిమాండ్ చేస్తూ ఓ ప్రకటన విడుదల చేశారు.

# శంషాబాద్ లో జోరుగా ఇసుక దందా..

- కుప్పలు తెప్పలుగా ఇసుక నిలువలు..
- బ్లాక్ మార్కెట్ కు తెర లేపుతున్న ఇసుకాసురులు..
- మామూళ్ల మత్తులో మైనింగ్, రెవెన్యూ అధికారులు..



**రాజేంద్రనగర్ మహా;** శంషాబాద్ లో ఇసుక దందా జోరుగా సాగుతుంది. మండల పరిధిలోని శంషాబాద్ కిషన్ గూడా టోల్గేట్ వద్ద ఇసుక దంపులకు అడ్డగా మారింది. అక్రమార్కులు ఇష్టానుసారంగా కృత్రిమ కొరత సృష్టిస్తూ అధిక ధరలకు ఇసుకను అమ్ముకుంటూ సొమ్ము చేసుకుంటున్నారు. ఈ దందా తాసిల్దార్ కార్యాలయానికి కూత వేటు దూరంలో దర్జాగా సాగుతున్న పట్టించుకునే నాధుడు కరువయ్యారు. అధికారుల చేతివాటంతో అక్రమ ఇసుక దందా మూడు పువ్వులు ఆరుకాయలుగా సాగుతుంది. ఈ వ్యవహారంపై అధికారుల పూర్తి అండదండలు ఇసుక మాఫియాకు ఉన్నాయనే ఆరోపణలు వినిపిస్తున్నాయి. శంషాబాద్ లోని 8 దంపులు దాకా ఉన్నాయంటే అధికారుల నిర్లక్ష్యం కొట్టొచ్చినట్లు కనబడుతుంది. డెలివరీ చిరునామా ఒక్కటి, డంపింగ్ మరో చోట చేస్తూ. వ్యాపారాన్ని సాగిస్తున్నారు. శంషాబాద్ మండలం నూతన ప్రాజెక్టులతో శరవేగంగా అభివృద్ధి చెందుతోంది. ఇందులో భాగంగా మండల పరిధిలోని గ్రామాలు సైతం అభివృద్ధి పథంలో దూసుకుపోతున్నాయి. దీంతో అక్కడి భూములకు ఒక్కసారిగా రెక్కలొచ్చాయి. 111 జీవో ఉన్న శంషాబాద్ లో బహుళ అంతస్తు భవనాలు, కమర్షియల్ షాపులు, పరిశ్రమల ఏర్పాటవుతున్నాయి. దీంతో పెద్ద సంఖ్యలో నిర్మాణాలు జరుగుతున్నాయి. ఈ నేపథ్యంలో ఇసుకకు ఫుల్ డిమాండ్ ఏర్పడింది. ఇదే సాకుగా చూపి ఇసుకాసురులు అక్రమ ఇసుక దందా బ్లాక్ మార్కెట్ కు తెరలేపారు. ఇతర రాష్ట్రల నుంచి వేరొకరి పేరు మీద ఆన్లైన్‌లో డీడీ తీసి ఇసుకను లారీల్లో తీసుకువచ్చి డంప్ చేస్తున్నారు. అక్రమార్కులు టన్నుకు రూ. 1800 చొప్పున అధిక రేట్లకు విక్రయిస్తు సొమ్ము చేసుకుంటున్నారు. అక్రమ ఇసుక దందాను అరికట్టాల్సిన అధికారులే మాముళ్ల మత్తులో చూసీ చూడనట్లు వ్యవహరిస్తున్నారని స్థానికులు ఆరోపిస్తున్నారు. అక్రమ ఇసుక దందాపై అధికారులకు ఫిర్యాదు చేసినా సరేలే చూద్దామంటూ చేతులుదులుపుకుంటున్నారు. ఇప్పటికైనా అధికారులు పట్టించుకుని ఇసుక మాఫియాకు అడ్డు కట్టవేయాలని స్థానికులు డిమాండ్ చేస్తున్నారు.

# పీకే ఓసీ-2 డిప్ సైడ్ బ్లాక్ సింగరేణికే కేటాయించాలి..

- జెన్కో, ప్రైవేటు సంస్థలకు అప్పగిస్తే తీవ్ర ప్రతిఘటన తప్పదు..
- అన్ని రాజకీయ పార్టీలు, ప్రజా సంఘాలతో కలిసి ఉద్యమానికి సిద్ధం..
- ఏఐటీయూసీ నేత వై రాంగోపాల్..



**మణుగూరు, మహా :** మణుగూరు పీకే ఓసీ2 డిప్ సైడ్ బ్లాక్‌ను సింగరేణికే కేటాయించాలని, జెన్కో లేదా ప్రైవేటు సంస్థలకు అప్పగించే ప్రయత్నాలు చేస్తే తీవ్ర ప్రజా ప్రతిఘటన తప్పదని ఏఐటీయూసీ పీకే ఓసీ2 బ్రాంచ్ కార్యదర్శి వై. రాంగోపాల్ హెచ్చరించారు. శనివారం పీకే ఓసీ 2 గనిలో నిర్వహించిన ఏఐటీయూసీ గేట్ మీటింగ్‌లో ఆయన మాట్లాడారు. మణుగూరు పర్యటనకు వచ్చిన రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్కకు సింగరేణి కార్మికులు, మణుగూరు ప్రజల తరఫున మెమోరాండం అందజేయాలని ఉదయం నుంచి సాయంత్రం వరకు వేచి చూసినా అవకాశం కల్పించకపోవడం వెనుక డిప్ సైడ్ బ్లాక్‌ను ఇతర సంస్థలకు అప్పగించే కుట్ర కోణం కనిపిస్తోందని ఆరోపించారు. సింగరేణి యాజమాన్యం నిబంధనలకు విరుద్ధంగా గనిలోనే వేదిక ఏర్పాటు చేసి, కాంట్రాక్టర్లు, రాజకీయ నాయకులు, ఇతరులను నేరుగా గనిలోకి అనుమతించడం భద్రతా నిబంధనలకు వ్యతిరేకమని విమర్శించారు. డిప్ సైడ్ బ్లాక్‌ను జెన్కోకు అప్పగించే ఉద్దేశంతోనే వారి ప్రతినిధులు, కాంట్రాక్టర్లను ఓసీ2లోకి తీసుకొచ్చారని ఆరోపించారు. డిప్ సైడ్ బ్లాక్‌లో అత్యంత నాణ్యమైన బొగ్గు నిక్షేపాలు ఉన్నాయని, ఈ బ్లాక్‌ను ఇతర సంస్థలకు అప్పగిస్తే మైన్ బౌండరీ కింద 60 మీటర్ల బ్యారియర్ వదిలి మైనింగ్ చేయాల్సి వస్తుందని చెప్పారు. దీంతో 115 మిలియన్ టన్నుల అంచనా బొగ్గు నిల్వల్లో కేవలం 30 మిలియన్ టన్నుల బొగ్గు మాత్రమే వెలికితీయగలరని, మిగిలిన 85 మిలియన్ టన్నుల విలువైన జాతీయ సంపద శాశ్వతంగా భూమిలోనే మిగిలిపోతుందని పేర్కొన్నారు. అదే సింగరేణికి కేటాయిస్తే 115 మిలియన్ టన్నుల బొగ్గు మొత్తాన్ని వెలికితీసే అవకాశం ఉంటుందని వివరించారు. జెన్కోకు బొగ్గు తవ్వకాల అనుభవం లేదని, గతంలో తాడిచర్ల బ్లాక్ 1ను కూడా చివరకు ఏఎంఆర్ అనే ప్రైవేటు సంస్థకు అప్పగించాల్సి వచ్చిందని గుర్తు చేశారు. మణుగూరు డిప్ సైడ్ బ్లాక్ విషయంలోనూ ఇదే తరహా ప్రయత్నాలు జరుగుతున్నాయని ఆరోపిస్తూ, ప్రజలు, కార్మికులు ఏకమై వాటిని అడ్డుకోవాలని పిలుపునిచ్చారు.రాష్ట్ర ప్రభుత్వం సింగరేణిని జేబు సంస్థగా ఉపయోగించుకుంటోందని, సంస్థకు చెల్లించాల్సిన సుమారు రూ. 56వేల కోట్లు వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేశారు. సింగరేణి కి నష్టం జరిగే పనులు చేపడితే అన్ని రాజకీయ పార్టీలు, కార్మిక సంఘాలు, ప్రజా సంఘాలు, విద్యార్థి సంఘాలు, ప్రజలను కలుపుకొని విస్తృత ఉద్యమాలు చేపడతామని చెప్పారు. ప్రజల ప్రతిఘటనను ఎదుర్కొన్న ఏ ప్రభుత్వమూ నిలదొక్కుకోలేదని పేర్కొంటూ, ప్రభుత్వం, సింగరేణి యాజమాన్యం పునరాలోచించి నిర్ణయం తీసుకోవాలని కోరారు. ఈ అంశంలో మణుగూరు ఎమ్మెల్యే జోక్యం చేసుకోవాలని, సింగరేణి కార్మికులు, కాంట్రాక్ట్ కార్మికులు, ప్రజలంతా ఉద్యమాలకు సిద్ధంగా ఉండాలని పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో ఏఐటీయూసీ వైస్ ప్రెసిడెంట్ మల్లెల రాంనర్సయ్య, అసిస్టెంట్ బ్రాంచ్ కార్యదర్శి మేకల ఈశ్వరరావు, జాయింట్ సెక్రటరీ పుల్లారావు, ఆఫీస్ బేరర్ సురేందర్‌రావు, ఫిట్ సెక్రటరీలు శనిగరపు కుమారస్వామి, వర్క్‌మెన్ ఇన్‌స్పెక్టర్ సుదీప్, బి. రవికుమార్, అబ్రహం, నాగుల సతీష్, బత్తుల కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# నగర పరిశుభ్రతపై కమిషనర్ ఫోకస్

**చెత్త సేకరణ నుంచి నగర సుందరీకరణ వరకు క్షేత్రస్థాయిలో తనిఖీలు**



**వరంగల్, కార్పొరేషన్ మహా :** గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్ గా టి. వెంకన్న బాధ్యతలు చేపట్టినప్పటి నుండి గ్రేటర్ వరంగల్ నగరం పై ప్రత్యేక నజర్ పెట్టారని చెప్పుకోవచ్చు. దాదాపు ఉదయం 6 గంటలకే చెత్త సేకరణ నుంచి నగర సుందరీకరణ వరకు క్షేత్రస్థాయిలో పర్యటిస్తూ తనిఖీలు నిర్వహిస్తున్నారు. శనివారం 26వ డివిజన్‌లోని చార్‌బౌలి ప్రాంతంలో ఆకస్మికంగా పర్యటించి పారిశుధ్య నిర్వహణను క్షేత్రస్థాయిలో పరిశీలించారు. మోడల్ డివిజన్‌గా అభివృద్ధి చేస్తున్న నేపథ్యంలో ఇంటింటికీ వెళ్లి ప్రజలతో నేరుగా మాట్లాడారు. చెత్త సేకరణ వాహనం నిర్ణీత సమయానికి వస్తుందా, తడిపొడి చెత్తను వేర్వేరుగా అందిస్తున్నారా, కంపార్ట్‌మెంట్ ల వారీగా చెత్త సేకరణ జరుగుతోందా అనే అంశాలను స్వయంగా తెలుసుకున్నారు. అనంతరం నర్సంపేట గ్రాండ్ ఎంట్రెన్స్, ఖమ్మం గ్రాండ్ ఎంట్రెన్స్ ప్రాంతాలను సందర్శించిన కమిషనర్, సివిల్ పనులు పూర్తయినందున వెంటనే ఫినిషింగ్, హార్టికల్చర్, సుందరీకరణ పనులను పూర్తి చేసి నగర ప్రవేశ మార్గాలను ఆకర్షణీయంగా తీర్చిదిద్దాలని అధికారులను ఆదేశించారు. అలంకార మొక్కలతో పచ్చదనాన్ని పెంపొందించేలా చర్యలు చేపట్టాలని సూచించారు. సెంట్రల్ మీడియన్‌లలో ఎప్పటికప్పుడు కలుపు మొక్కలు తొలగిస్తూ, అలంకరంగా ఉండేలా నిత్యం పర్యవేక్షించాలని సూచించారు. ఎంజీఎం ఆసుపత్రి ఎదురుగా స్వీపింగ్ మిషన్‌తో చేపడుతున్న రహదారి శుభ్రత పనులను పరిశీలించిన కమిషనర్, యంత్రాలను సమర్థవంతంగా వినియోగించి ప్రధాన రహదారులను ఎప్పటికప్పుడు పరిశుభ్రంగా ఉంచాలని సంబంధిత అధికారులకు సూచనలు చేశారు. ఎస్ఐఆర్ ప్రక్రియ పై కమిషనర్ ఆరా ప్రత్యేక ఇంటెన్సివ్ రివిజన్ (ఎస్ఐఆర్) కార్యక్రమంలో భాగంగా ఓటరు నమోదు ఫారాల పంపిణీ, స్వీకరణ, డిజిటలైజేషన్ ప్రక్రియను కమిషనర్ వెంకన్న క్షేత్రస్థాయిలో పరిశీలించారు. ఫారాలు అందజేశారా, డిజిటలైజేషన్ ఏ దశలో ఉందనే వివరాలను నగర ప్రజలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా నగర ప్రజలకు కమిషనర్, ఎస్ఐఆర్ ఫారాలను ఆగస్టు 3వ తేదీలోపు తప్పనిసరిగా సమర్పించాలని, చివరి తేదీ వరకు వేచి చూడకుండా వీలైనంత త్వరగా అందజేసి ఓటరు జాబితా సవరణ ప్రక్రియకు అధికారులకు సహకరించాలని ఆయన కోరారు. ఈ తనిఖీల్లో కమిషనర్ వెంట సీఎంహెచ్‌వో డాక్టర్ రాజారెడ్డి, సీహెచ్ఎన్‌హెచ్ డాక్టర్ రాజేష్, శానిటరీ సూపర్వైజర్లు గోల్కొండ శ్రీను, భాస్కర్, శానిటరీ ఇన్‌స్పెక్టర్లు తదితరులు పాల్గొన్నారు.



# ఎమ్మెల్యే రాందాస్ నాయక్ జీవితం సమాజసేవకే అంకితం

**భద్రాద్రి కొత్తగూడెం, మహా:** ఎమ్మెల్యే రాందాస్ నాయక్ జీవితం సమాజ సేవకే అంకితం అని భారతరత్న అంబేద్కర్ సంక్షేమ సంఘం రాష్ట్ర వ్యవస్థాపక అధ్యక్షులు ఆచార్య డాక్టర్ మద్దెల శివకుమార్ అన్నారు. కొత్తగూడెం ముద్దుబిడ్డ, వైరా శాసనసభ్యులు మాలోత్ రాందాస్ నాయక్ జన్మదినం సందర్భంగా శనివారం ఆయనను ఆచార్య డాక్టర్ మద్దెల శివకుమార్ నేతృత్వంలోని బృందం గజమాలతోనూ రాజతలపాగాతోను శాలువాలతోనూ ఘనంగా సత్కరించి అభినందించారు. కేక్ తినిపించి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం మద్దెల శివకుమార్ మాట్లాడుతూ మాలోత్ రాందాస్ నాయక్ ప్రజల మనిషి అని ఆయన అందరితో కలిసిమెలిసి ఉంటూ సేవే లక్ష్యంగా పనిచేస్తున్నాడని కొనియాడారు. సామాజిక సేవ నమ్మకత్వం ప్రజల అభిమానుడిగా అంచలంచలుగా ఎదిగిన ఎమ్మెల్యే రాందాస్ నాయక్ భవిష్యత్తులో మరిన్ని పదవులను అలంకరించాలని పేర్కొన్నారు. ఈ ఆత్మీయ అభినందన కార్యక్రమంలో సన్మాన గ్రహీత ఎమ్మెల్యే రాందాస్ నాయక్, కార్యక్రమ రూపశిల్పి ఆచార్య డాక్టర్ మద్దెల శివకుమార్, జిల్లా కాంగ్రెస్ పార్టీ నాయకులు గుగులోత్ కృష్ణ, రాష్ట్ర మైనార్టీ నాయకులు సల్మాన్ ఖాన్ తోత, రాష్ట్ర ఉపాధ్యక్షులు గుండా రమేష్, కార్యదర్శి రాజేశ్వరరావు, సాయికుమార్ తదితరులు పాల్గొన్నారు.

# వైరా ఎమ్మెల్యే రాందాస్ నాయక్ జన్మదిన వేడుకలు

**సర్పంచ్ టోనీ ఆధ్వర్యంలో రక్తదానం విజయవంతం**

**కారేపల్లి, మహా:** సింగరేణి గ్రామపంచాయతీ సర్పంచ్ మేదరి వీరప్రతాప్ టోనీ ఆధ్వర్యంలో వైరా ఎమ్మెల్యే మాలోతు రాందాస్ నాయక్ జన్మదినం సందర్భంగా సింగరేణి మండల కేంద్రంలో శనివారం మెగా రక్తదానం ఏర్పాటు చేశారు.స్థానిక యువత పెద్ద సంఖ్యలో పాల్గొని రక్త దానం చేశారు.అనంతరం మండల కేంద్రం కారేపల్లిలో డీజే పాటల నడుమ ర్యాలీ నిర్వహించారు.ఈ రక్తదాన శిబిరంలో ఎమ్మెల్యే తనయుడు యువజన నాయకులు మాలోత్ విగ్నేష్‌నాయక్,జిల్లా ప్రధాన కార్యదర్శి బానోత్ రామ్మూర్తి నాయక్,కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు తోటకూరి రాంబాబు,సొసైటీ చైర్మన్ దుగ్గినేని శ్రీనివాసరావు, మాజీ ఎంపీపీ బానోత్ దేవుల నాయక్,సొసైటీ డైరెక్టర్లు అడ్డగొడ ఐలయ్య,దేగల ఉపేందర్,కాంగ్రెస్ నాయకులు విష్ణువర్ధన్ రెడ్డి, పెద్దబోయిన ఉమాశంకర్, సర్పంచుల సంఘం అధ్యక్షుడు భూక్య రంజిత్ కుమార్,హీరాలాల్,దండు ప్రవీణ్,యాకుబ్ అలీ,నాగులు,భీముడు,తాజుద్దీన్, షరీఫ్,స్థానిక నాయకులు పాల్గొన్నారు.



# ఓటరు జాబితా సవరణను యుద్ధప్రాతిపదికన పూర్తి చేయాలి

**దమ్మపేట, మహా:** అర్హత కలిగిన ప్రతి ఒక్కరి పేరు ఓటరు జాబితాలో నమోదయ్యేలా కాంగ్రెస్ పార్టీ నాయకులు, బూత్ ఇన్‌చార్జిలు, బూత్ లెవెల్ ఏజెంట్లు (బీఎల్ఏలు) క్షేత్రస్థాయిలో సమన్వయంతో పనిచేయాలని అశ్వారావుపేట ఎమ్మెల్యే జారె ఆదినారాయణ పిలుపునిచ్చారు. రాష్ట్రవ్యాప్తంగా కొనసాగుతున్న ప్రత్యేక ఓటరు జాబితా సవరణ కార్యక్రమాన్ని యుద్ధప్రాతిపదికన పూర్తి చేయాలని సూచించారు.భద్రాద్రి కొత్తగూడెం జిల్లా దమ్మపేట మండలం గండుగులపల్లి గ్రామంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో శనివారం బూత్ ఇన్‌చార్జిలు, బీఎల్ఏ ఏజెంట్లు, మండల కాంగ్రెస్ నాయకులతో ఎమ్మెల్యే విస్తృత సమీక్ష నిర్వహించారు. ఈ సమావేశానికి జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షురాలు తోట దేవి ప్రసన్న ముఖ్య అతిథిగా హాజరయ్యారు. అశ్వారావుపేట, దమ్మపేట, ములకలపల్లి, చంద్రుగొండ, అన్నపురెడ్డిపల్లి మండలాలకు చెందిన పార్టీ నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.సమావేశంలో మండలాల వారీగా ఓటరు జాబితా సవరణ పురోగతిని ఎమ్మెల్యే సమీక్షించారు. కొత్తగా 18 ఏళ్లు నిండిన యువత, నివాసం మార్చుకున్న వారు, పేర్లు లేదా చిరునామాల్లో మార్పులు చేయించుకోవాల్సిన వారు, మరణించిన వారి పేర్ల తొలగింపు వంటి అంశాలను వేగంగా పూర్తి చేయాలని సూచించారు. ప్రతి బూత్ పరిధిలో ఇంటింటికీ వెళ్లి అర్హులైన ఒక్క ఓటరు కూడా మిగలకుండా నమోదు ప్రక్రియ చేపట్టాలని బీఎల్ఏలకు ఆదేశించారు.జిల్లా కాంగ్రెస్ అధ్యక్షురాలు తోట దేవి ప్రసన్న మాట్లాడుతూ, ఓటరు జాబితా సవరణ ప్రజాస్వామ్య పరిరక్షణలో కీలకమైన ప్రక్రియ అని అన్నారు. మహిళలు, యువత, రైతులు, గిరిజనులు, కార్మికులు తదితర అన్ని వర్గాల అర్హులైన ఓటర్లు జాబితాలో నమోదయ్యేలా ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని సూచించారు. బూత్ స్థాయిలో సమన్వయంతో పనిచేస్తే అశ్వారావుపేట నియోజకవర్గం రాష్ట్రానికి ఆదర్శంగా నిలుస్తుందని ఆమె విశ్వాసం వ్యక్తం చేశారు.సమావేశంలో బూత్‌లలో ఎదురవుతున్న సమస్యలను నాయకులు ఎమ్మెల్యే దృష్టికి తీసుకురాగా, వాటి పరిష్కారానికి చర్యలు తీసుకుంటామని ఆయన హామీ ఇచ్చారు. కాంగ్రెస్ పార్టీ జిల్లా, మండల నాయకులు, బూత్ ఇన్‌చార్జిలు, బీఎల్ఏలు, ప్రజాప్రతినిధులు, మహిళా, యువజన కాంగ్రెస్, ఎన్ఎస్‌యూఐ, సేవాదళ్ నాయకులు, పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.



# ప్రభుత్వ పథకాల అమలులో వేగం పెంచాలి..

- నిర్లక్ష్యం వహిస్తే ఉపేక్షించేది లేదు..

: ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు..

**మణుగూరు, మహా :** ప్రభుత్వ సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాల అమలులో అధికారులు వేగం పెంచాలని, ప్రజా సమస్యల పరిష్కారంలో నిర్లక్ష్యం వహిస్తే ఉపేక్షించేది లేదని పినపాక ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు హెచ్చరించారు. శనివారం మణుగూరులోని క్యాంపు కార్యాలయంలో మండల స్థాయి అన్ని ప్రభుత్వ శాఖల అధికారులతో ఆయన సుదీర్ఘ సమీక్షా సమావేశం నిర్వహించారు. దాదాపు రెండు గంటలకు పైగా సాగిన సమావేశంలో శాఖల పనితీరు, ప్రభుత్వ పథకాల అమలు, ప్రజా సమస్యల పరిష్కారం, శాఖల మధ్య సమన్వయంపై సమగ్రంగా సమీక్షించారు. ప్రజలకు జవాబుదారీగా వ్యవహరించి ప్రతి దరఖాస్తును నిర్దేశిత గడువులోగా పరిష్కరించాలని అధికారులకు ఎమ్మెల్యే సూచించారు. ముఖ్యంగా రెవెన్యూ, పంచాయతీరాజ్, ఎంపీడీవో శాఖలు భూసమస్యల పరిష్కారానికి ప్రాధాన్యం ఇవ్వాలని, పెండింగ్ దరఖాస్తులను త్వరితగతిన పూర్తి చేయాలని ఆదేశించారు. ప్రభుత్వ భూములను పరిరక్షించడంతో పాటు గ్రామాల్లో పారిశుధ్యం, డ్రైనేజీలు, వీధి దీపాల నిర్వహణపై ప్రత్యేక దృష్టి పెట్టాలని సూచించారు. ఉపాధి హామీ పనులను వేగవంతం చేసి, గ్రామాభివృద్ధి పనుల్లో నాణ్యత పాటించాలని చెప్పారు. రేషన్ సరుకుల పంపిణీలో ఎలాంటి అవకతవకలకు తావులేకుండా పౌర సరఫరాల శాఖ పారదర్శకంగా వ్యవహరించాలని ఆదేశించారు. వ్యవసాయ, ఉద్యానవన, నీటిపారుదల శాఖల అధికారులతో మాట్లాడుతూ తక్కువ వర్షపాతం నేపథ్యంలో రైతులకు ప్రత్యామ్నాయ పంటలపై అవగాహన కల్పించాలని సూచించారు. నాణ్యమైన విత్తనాలు, ఎరువులు అందుబాటులో ఉంచడంతో పాటు డ్రిప్, స్ప్రింక్లర్ వంటి ఆధునిక సాగు విధానాలను ప్రోత్సహించాలని పేర్కొన్నారు. చెరువులు, కాలువల నిర్వహణతో పాటు సాగునీటి పంపిణీ సక్రమంగా జరిగేలా చర్యలు తీసుకోవాలని ఇరిగేషన్ అధికారులకు సూచించారు. రైతులకు అంతరాయం లేకుండా విద్యుత్ సరఫరా చేయడంతో పాటు ట్రాన్స్‌ఫార్మర్లు, విద్యుత్ లైన్ల మరమ్మతులు వెంటనే పూర్తి చేయాలని విద్యుత్ శాఖ అధికారులను ఆదేశించారు. పశువైద్య శిబిరాలు నిర్వహించడం, మత్స్యకారులకు ప్రభుత్వ పథకాలు అందించడం, అటవీ సంపదను పరిరక్షిస్తూ అక్రమ కలప రవాణాను అరికట్టాలని సంబంధిత శాఖలకు సూచించారు. మిషన్ భగీరథ, ఆర్‌డబ్ల్యూఎస్ ద్వారా ప్రతి గ్రామానికి నిరంతర తాగునీరు అందించాలని, పైప్‌లైన్ లీకేజీలను వెంటనే సరిచేయాలని ఎమ్మెల్యే ఆదేశించారు. ప్రభుత్వ ఆసుపత్రుల్లో అవసరమైన మందులు అందుబాటులో ఉంచి సీజనల్ వ్యాధుల నివారణకు ప్రత్యేక చర్యలు చేపట్టాలని వైద్యశాఖ అధికారులకు సూచించారు. ప్రభుత్వ పాఠశాలల్లో విద్యా ప్రమాణాలు మెరుగుపర్చడంతో పాటు విద్యార్థుల హాజరు, మధ్యాహ్న భోజన పథకం నాణ్యతపై పర్యవేక్షణ పెంచాలని విద్యాశాఖ అధికారులను ఆదేశించారు. అంగన్‌వాడీ కేంద్రాల ద్వారా గర్భిణులు, బాలింతలు, చిన్నారులకు పౌష్టికాహారం సక్రమంగా అందేలా చర్యలు తీసుకోవాలని ఐసీడీఎస్ అధికారులకు సూచించారు. మండలంలో అమలవుతున్న ఎస్ఐఆర్ నమోదు ప్రక్రియ పురోగతిపై ఎమ్మెల్యే ప్రత్యేకంగా ఆరా తీశారు. నమోదు ప్రక్రియను పారదర్శకంగా, వేగవంతంగా పూర్తి చేసి ప్రభుత్వం నిర్దేశించిన లక్ష్యాలను సకాలంలో సాధించాలని అధికారులను ఆదేశించారు. ప్రభుత్వ లక్ష్యాల సాధనలో ఏ ఒక్క శాఖ నిర్లక్ష్యం వహించినా సహించబోమని, అన్ని శాఖలు సమన్వయంతో పనిచేసి ప్రజలకు వేగవంతమైన, నాణ్యమైన సేవలు అందించాలని ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు స్పష్టం చేశారు. సమీక్షా సమావేశంలో తహసీల్దార్ అద్దంకి నరేష్, ఎంపీడీవో శ్రీకాంత్ , సింగరేణి సమన్వయ అధికారులు, వ్యవసాయ, ఉద్యానవన, నీటిపారుదల, విద్యుత్, పౌర సరఫరాలు, వైద్య ఆరోగ్య, విద్య, ఐసీడీఎస్, మిషన్ భగీరథ, ఆర్‌డబ్ల్యూఎస్, అటవీ, పశుసంవర్ధక, మత్స్యశాఖల మండల స్థాయి అధికారులు పాల్గొన్నారు

# కోటమైసమ్మ జాతర దుకాణాల వేలం

**రూ.2.20లక్షలు పెరిగిన వేలం ఆదాయం**



కారేపల్లి, మహా: దసరా సందర్భంగా కారేపల్లి మండలం ఉసిరికాయలపల్లి కోట మైసమ్మతల్లి ఆలయం ప్రాంగణంలో జరిగే జాతరలో దుకాణాల ఏర్పాటుకు దేవాదాయశాఖ అధికారులు శుక్రవారం వేలం పాటలు నిర్వహించారు. జాతర సందర్భంగా 11 రోజుల పాటు కొబ్బరికాయలు, పూజా సామాగ్రీ అమ్మకాలకు, లడ్డు, పులిహోరా దుకాణానికి, పుట్నాలు, పేలాలు అమ్ముకోవటానికి, కొబ్బరి చిప్పలు ప్రోగుచేసుకునే హక్కు, మిఠాయి దుకాణం, ఐస్ క్రీమ్‌లు అమ్ముకాలకు వంటి 6 అంశాలపై వేలం పాటను దేవాదాయశాఖ ఇన్స్పెక్టర్ సమత ఆధ్వర్యంలో నిర్వహించారు. కొబ్బరికాయలు, పూజ సామాగ్రికి రూ. 5.01లక్షలు, లడ్డు పులిహోర కు రూ. 1.75 లక్షలు, కొబ్బరి చిప్పల పోగు చేసుకోవటానికి రూ. 1.83 లక్షలు, ఐస్ క్రీమ్ అమ్మకాలకు రూ. 0.43 లక్షలకు పాడుకున్నారు. రెండు అంశాలైన పుట్నాలుపేలాలు, మిఠాయి అమ్మకాలకు వేలం పాటలు జరగలేదని ఆలయ ఈవో కటుకూరి వెంకటయ్య, ఆలయ వ్యవస్థాపక ధర్మకర్త డాక్టర్ పర్సా పట్టాభి రామారావు లు తెలిపారు. పాటలు నిర్వహించిన 4 అంశాలుకు సంబంధించి గతేడాదితో పోలిస్తే ఈ ఏడాది. 2.20 లక్షలు అధిక ఆదాయం వచ్చిందన్నారు. ఈ వేలంపాటలలో ఉసిరికాయలపల్లి సర్పంచ్ వరలక్ష్మి, ఆలయ ప్రధాన అర్చకులు కొత్తలంక కైలాస శర్మ, ఉద్యోగులు పర్స సాయి, గణితి నారాయణ,మూడ్ మోహన్ చౌహాన్ పాల్గొన్నారు.

# "ఆపరేషన్ ముస్కాన్" కన్వర్జెన్స్ సమావేశం

**యాదాద్రి భువనగిరి జూలై 24 మహా**

యాదాద్రి భువనగిరి జిల్లా ఎస్పీ అక్షాన్ష్ యాదవ్ ఐపీఎస్ ఆదేశాల మేరకు భువనగిరిలోని ఎస్పీ కార్యాలయంలో ఆపరేషన్ ముస్కాన్ కన్వర్జెన్స్ సమావేశం శుక్రవారం నిర్వహించారు. ఈ సమావేశానికి అదనపు ఎస్పీ లక్ష్మీనారాయణ అధ్యక్షత వహించారు.సమావేశంలో ఆపరేషన్ ముస్కాన్‌ను జిల్లాలో సమర్థవంతంగా అమలు చేయడం, తప్పిపోయిన మరియు సంరక్షణ అవసరమైన చిన్నారులను గుర్తించడం, రక్షించడం, పునరావాసం కల్పించడం, అలాగే సంబంధిత శాఖల మధ్య సమన్వయాన్ని మరింత బలోపేతం చేయడం వంటి అంశాలపై విస్తృతంగా చర్చించారు. చిన్నారుల భద్రత, సంక్షేమం కోసం ప్రతి శాఖ సమన్వయంతో పనిచేయాలని సమావేశంలో సూచించారు.ఈ సమావేశంలో డీసీఆర్‌బీ సీఐ హనుమంత్ నాయక్, సీడబ్ల్యూసీ చైర్‌పర్సన్ జయశ్రీ, సీడబ్ల్యూసీ సభ్యులు దశరథ, ఎన్జీవో ప్రతినిధి సోమ నర్సయ్య, భరోసా ఎస్ఐ సంధ్య తదితరులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా యాదాద్రి భువనగిరి పోలీసులు ప్రజలకు విజ్ఞప్తి చేస్తూ తప్పిపోయిన పిల్లల సమాచారాన్ని వెంటనే పోలీసులకు అందించి, ఆపరేషన్ ముస్కాన్ విజయవంతానికి సహకరించాలని కోరారు.




# ఆర్‌సీహెచ్‌పీని పరిశీలించిన రైల్వే బోర్డు అధికారి

**భద్రాద్రి కొత్తగూడెం, మహా:** రైల్వే బోర్డు కార్యనిర్వాహక ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ సయ్యద్ అబ్దుల్ రహ్మాన్ శనివారం కొత్తగూడెం ఏరియాలోని రుద్రంపూర్ కోల్ హ్యాండ్లింగ్ ప్లాంట్ (ఆర్‌సీహెచ్‌పీ)ను సందర్శించి పరిశీలించారు. బొగ్గు లోడింగ్ ప్రక్రియ, రవాణా సామర్థ్యం, భద్రతా ప్రమాణాలు, మౌలిక సదుపాయాలపై అధికారులతో సమీక్ష నిర్వహించి, వినియోగదారులకు సకాలంలో బొగ్గు సరఫరా జరిగేలా లోడింగ్ వ్యవస్థను మరింత సమర్థవంతంగా నిర్వహించాలని సూచించారు. అనంతరం ప్లాంట్‌లోని సదుపాయాలను పరిశీలించి, అవసరమైన మౌలిక వసతుల అభివృద్ధిపై పలు సూచనలు చేశారు.



## పోలీస్ సిబ్బందికి ఉచిత ఆరోగ్య శిబిరం

**యాదాద్రి భువనగిరి జులై 25 మహా** యాదాద్రి డివిజన్ పోలీసు సిబ్బందికి ఉచిత ఆరోగ్య పరీక్షల శిబిరాన్నియాదాద్రి భువనగిరి జిల్లా ఎస్పీ అక్షాన్ష్ యాదవ్ ఐపీఎస్ ఆదేశాల మేరకు శనివారం యాదగిరిగుట్టలోని ఎస్ఎల్ఎన్ఎస్ ఫంక్షన్ హాల్లో ఉచిత ఆరోగ్య పరీక్షల శిబిరం నిర్వహించారు. ఆర్కే & కామినేని హాస్పిటల్ మరియు చావా ఫౌండేషన్ సంయుక్త ఆధ్వర్యంలో వారి 141వ ఉచిత ఆరోగ్య పరీక్షల కార్యక్రమంలో భాగంగా నిర్వహించిన ఈ శిబిరంలో నిపుణులైన వైద్యులు పోలీసు సిబ్బందికి సమగ్ర ఆరోగ్య పరీక్షలు నిర్వహించి అవసరమైన వైద్య సలహాలు అందించారు. ప్రజల రక్షణ కోసం నిత్యం అవిశ్రాంతంగా విధులు నిర్వహిస్తున్న పోలీసు సిబ్బంది ఆరోగ్యం, శ్రేయస్సును పరిరక్షించేందుకు ఈ కార్యక్రమం ఎంతో ఉపయోగకరంగా నిలిచింది. విధి నిర్వహణలో ఎదురయ్యే ఒత్తిడిని దృష్టిలో ఉంచుకుని పోలీసు సిబ్బంది క్రమం తప్పకుండా ఆరోగ్య పరీక్షలు చేయించుకోవాల్సిన అవసరాన్ని ఈ సందర్భంగా వివరించారు. ఈ కార్యక్రమంలో అదనపు ఎస్పీ లక్ష్మీనారాయణ, డీఎస్పీ శ్రీనివాస్ నాయుడు, ఆర్కే హాస్పిటల్‌కు చెందిన డా. రాజ్‌కుమార్, యాదగిరిగుట్ట సీఐ భాస్కర్, యాదగిరిగుట్ట రూరల్ సీఐ శంకర్, ఆలేరు సీఐ యలాద్రి, యాదాద్రి డివిజన్‌కు చెందిన ఎస్ఐలు మరియు ఇతర పోలీసు సిబ్బంది పాల్గొన్నారు. పోలీసు సంక్షేమానికి తోడ్పాటునందిస్తూ ఈ ఉచిత ఆరోగ్య పరీక్షల శిబిరాన్ని విజయవంతంగా నిర్వహించిన ఆర్కే & కామినేని హాస్పిటల్ మరియు చావా ఫౌండేషన్ ప్రతినిధులకు యాదాద్రి భువనగిరి పోలీసులు అభినందనలు తెలిపారు.

## విద్యార్థుల పోరాటం రాహుల్ గాంధీ నాయకత్వానికి దక్కిన చారిత్రాత్మక విజయం

**హనుమకొండ డీసీసీ అధ్యక్షులు ఇనగాల వెంకట్రామ్ రెడ్డి**



**హన్మకొండ, మహా;** కేంద్ర విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామా నేపథ్యంలో హనుమకొండ లో ఘనంగా విజయ్ మార్చ్ ను పబ్లిక్ గార్డెన్ గాంధీ విగ్రహం నుండి అంబేద్కర్ విగ్రహం వరకు భారీ క్యాండిల్ లైట్ మార్చ్ నిర్వహించారు.ఈ విజయం దేశ యువతకు, విద్యార్థులకు, రాహుల్ గాంధీ అలుపెరగని పోరాటానికి అంకితం అని తెలిపారు. ఏఐసిసి జనరల్ సెక్రటరీ కె.సి. వేణుగోపాల్ ఆదేశాల మేరకు హనుమకొండ జిల్లా కాంగ్రెస్ కమిటీ ఆధ్వర్యంలో జిల్లా అధ్యక్షులు ఇనగాల వెంకట్రామ్ రెడ్డి నేతృత్వంలో ఘనంగా 'విజయ్ మార్చ్' (విజయ యాత్ర) నిర్వహించారు. హనుమకొండ పబ్లిక్ గార్డెన్‌లోని మహాత్మా గాంధీజీ విగ్రహం వద్ద ప్రారంభమైన ఈ భారీ క్యాండిల్ లైట్ మార్చ్, డా. బి.ఆర్. అంబేద్కర్ విగ్రహం వరకు ఉత్సాహభరిత వాతావరణంలో కొనసాగింది. ఈ సందర్భంగా డీసీసీ అధ్యక్షులు ఇనగాల వెంకట్రామ్ రెడ్డి మాట్లాడుతూ, ఈ విజయ్ మార్చ్ ను దేశవ్యాప్త విద్యార్థులకు, యువతకు అంకితం చేస్తున్నట్లు ప్రకటించారు. వారి ధైర్యం, పట్టుదల వల్లే ఈ చారిత్రాత్మక విజయం సాధ్యమైందన్నారు. దేశవ్యాప్తంగా విద్యావ్యవస్థలో జరిగిన అవకతవకల పై కాంగ్రెస్ అగ్రనేత, లోక్‌సభ ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ విద్యార్థుల పక్షాన నిలిచి నిరంతరం చేసిన పోరాటం, పడిన శ్రమ నేడు ఫలించాయని ఆయన కొనియాడారు. పార్లమెంట్ లోపలా, బయటా రాహుల్ గాంధీ కేంద్ర ప్రభుత్వాన్ని నిలదీస్తూ, విద్యార్థుల గొంతు కై పోరాడడం వల్లే చివరకు కేంద్ర విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ దిగివచ్చి తన పదవికి రాజీనామా చేయాల్సి వచ్చిందన్నారు. ఇది ముమ్మాటికీ రాహుల్ గాంధీ అలుపెరగని నాయకత్వానికి, దేశవ్యాప్త విద్యార్థుల ఆగ్రహానికి దక్కిన చారిత్రాత్మక నైతిక విజయమని ఆయన స్పష్టం చేశారు. కేంద్ర మంత్రి రాజీనామా చేసినప్పటికీ, విద్యార్థుల మిగిలిన పెండింగ్ డిమాండ్ల సాధన కోసం కాంగ్రెస్ పార్టీ తరపున ఉద్యమం నిరంతరం కొనసాగుతుందని ఇనగాల వెంకట్రామ్ రెడ్డి భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమానికి ఎమ్మెల్సీ బస్వరాజు సారయ్య, ఎమ్మెల్యేలు నాయిని రాజేందర్ రెడ్డి, రేవూరి ప్రకాష్ రెడ్డి పాల్గొని మద్దతు తెలిపారు. ఈ కార్యక్రమంలో టిపిసిసి మెంబర్ ఇ.వి శ్రీనివాస్ రావు, భట్టి శ్రీనివాస్ రావు, బొద్దిరెడ్డి ప్రభాకర్ రెడ్డి, హనుమకొండ కిసాన్ కాంగ్రెస్ అధ్యక్షులు, ప్రోగ్రామ్ ఇంప్లిమెంటేషన్ కమిటీ ఛైర్మన్ పింగిలి వెంకట్రామ్ రెడ్డి, గ్రేన్ మార్కెట్ కమిటీ ఛైర్మన్ పులి ప్రియాంక, గోదా దేవి, జాతీయ కార్యదర్శి సాగరిక రావు, పొలిటికల్ అఫైర్స్ కమిటీ సభ్యులు, జిల్లా కమిటీ సభ్యులు, చైర్మన్లు, మాజీ ప్రజా ప్రతినిధులు, టిపిసిసి కమిటీ మెంబర్లు, డివిజన్ అధ్యక్షులు, మండల అధ్యక్షులు, అనుబంధ సంఘాల అధ్యక్షులు, ముఖ్య నాయకులు, మహిళా కాంగ్రెస్, యువజన కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

## కాకా కుటుంబంపై వ్యక్తిగత విమర్శలు తగవు

**కాంగ్రెస్ పట్టణ అధ్యక్షుడు వొడ్నాల**



**క్యాతనపల్లిమహా :** కాకా వెంకటస్వామి కుటుంబం, పెద్దపల్లి ఎంపీ గడ్డం వంశీకృష్ణ, రాష్ట్ర మంత్రి గడ్డం వివేక్ వెంకటస్వామిపై బీఆర్ఎస్ నాయకులు చేసిన వ్యాఖ్యలను కాంగ్రెస్ పార్టీ తీవ్రంగా ఖండిస్తున్నట్లు రామకృష్ణాపూర్ పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు వొడ్నాల శ్రీనివాస్ అన్నారు. శనివారం పట్టణ కాంగ్రెస్ కార్యాలయంలో నిర్వహించిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ, కాకా కుటుంబానికి ప్రజల్లో పెరుగుతున్న ఆదరణను చూసి బీఆర్ఎస్ నాయకులు వ్యక్తిగత విమర్శలకు దిగుతున్నారని ఆరోపించారు. బీఆర్ఎస్ పాలనలో జరిగిన ప్రశ్నాపత్రాల లీకేజీలు, పరీక్షల నిర్వహణలో వైఫల్యాలను ప్రజలు మర్చిపోలేదన్నారు. మంత్రి గడ్డం వివేక్ వెంకటస్వామి ఆధ్వర్యంలో యువతకు నైపుణ్యాభివృద్ధి, ఉపాధి కల్పనకు పలు కార్యక్రమాలు అమలు చేస్తున్నారని తెలిపారు. వ్యక్తిగత విమర్శలు మానుకుని ప్రజా సమస్యలపై చర్చించాలని బీఆర్ఎస్ నాయకులకు సూచించారు. ఈ సమావేశంలో కాంగ్రెస్ నాయకులు మంద సృజన, గోపు రాజం, ఏల్పుల సత్యనారాయణ, కునారపు శివకుమార్ లు పాల్గొన్నారు.

## అగ్నిప్రమాదాల నివారణపై అవగాహన



**క్యాతనపల్లి మహా :** సింగరేణి ఏరియా ఆసుపత్రిలో రెస్క్యూ విభాగం ఆధ్వర్యంలో అగ్నిప్రమాదాల నివారణపై శనివారం అవగాహన, శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఆసుపత్రిలో ఆకస్మికంగా అగ్నిప్రమాదం సంభవించిన సందర్భంలో సిబ్బంది అప్రమత్తంగా వ్యవహరించే విధానాలపై ప్రాక్టికల్ డెమో ద్వారా అవగాహన కల్పించారు. ఫైర్ ఫైటింగ్ ఎక్విప్మెంట్, ఫైర్ ఎక్స్టింగ్విషర్లను సమర్థవంతంగా ఉపయోగించి మంటలను ఎలా అదుపులోకి తీసుకురావాలో రెస్క్యూ సిబ్బంది ప్రత్యక్షంగా ప్రదర్శించి వివరించారు. అలాగే అత్యవసర పరిస్థితుల్లో సిబ్బంది తీసుకోవాల్సిన భద్రతా చర్యలు, పాటించాల్సిన జాగ్రత్తలు, రోగులను సురక్షిత ప్రాంతాలకు తరలించే విధానంపై సమగ్రంగా అవగాహన కల్పించారు. అనంతరం ఏరియా ఆసుపత్రి సూపరింటెండెంట్ మధు కుమార్ మాట్లాడుతూ, ఇటువంటి శిక్షణ కార్యక్రమాల ద్వారా అత్యవసర పరిస్థితుల్లో సిబ్బంది వేగంగా స్పందించి సమర్థవంతంగా వ్యవహరించే నైపుణ్యం మరింత మెరుగుపడుతుందని తెలిపారు. ఆసుపత్రిలో రోగులు, సిబ్బంది భద్రతకు అత్యంత ప్రాధాన్యం ఇస్తూ ఇలాంటి అవగాహన కార్యక్రమాలను తరచూ నిర్వహిస్తామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో రెస్క్యూ ఇన్చార్జి రామ్మోహన్, సీనియర్ పర్సనల్ ఆఫీసర్ ఎం.డి. మదార్ సాహెబ్, ఏరియా ఆసుపత్రి వైద్యులు, నర్సింగ్ సిబ్బంది, ఇతర ఆసుపత్రి ఉద్యోగులు పాల్గొన్నారు.

## గ్రామకంఠం భూమి కోసం రిలే దీక్ష.!

- దండుమైలారం గ్రామ ప్రజల భూ పోరాటం
- గ్రామకంఠం భూమిని పరిరక్షించాలి
- ప్రజా అవసరాల కోసం కేటాయించాలి
- గ్రామ సర్పంచ్ ఈదులకంటి నరేష్ గౌడ్



**ఇబ్రహీంపట్నం జూలై 25 మహా:** అన్యాక్రాంతమవుతున్న గ్రామ కంఠం భూమి కోసం దండుమైలారం గ్రామ ప్రజలు, గ్రామ సర్పంచ్ నరేష్ గౌడ్ ఆధ్వర్యంలో రిలే నిరాహార దీక్ష చేపట్టారు. ఇబ్రహీంపట్నం మండలం, దండుమైలారం గ్రామంలో అన్యాక్రాంతమవుతున్న గ్రామకంఠం భూమిని పరిరక్షించాలని డిమాండ్ చేస్తూ గ్రామస్తులు రిలే నిరాహార దీక్ష చేపట్టారు. గ్రామ సర్పంచ్ నరేష్ గౌడ్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ ఆందోళనకు అఖిలపక్ష నాయకులు, గ్రామ ప్రజలు, కుల సంఘాలు, జేఏసీ అధ్యక్షుడు విశారదన్ మహారాజ్ మద్దతు తెలిపారు. ఈ సందర్భంగా గ్రామస్తులు మాట్లాడుతూ... గ్రామకంఠం భూమి ఆక్రమణకు గురికావడంతో పాటు బతుకమ్మ కుంట కూడా కబ్జా కావడంతో గ్రామ సంప్రదాయాలు దెబ్బతింటున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. ముఖ్యంగా అంత్యక్రియలు నిర్వహించేందుకు తగిన స్థలం లేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని గ్రామస్తులు తెలిపారు. గ్రామంలో నివసిస్తున్న ప్రతి పేద కుటుంబానికి 120 గజాల ఇంటి స్థలం కేటాయించాలని వారు ప్రభుత్వాన్ని కోరారు. అలాగే ప్రభుత్వ పాఠశాల అవసరాలకు అవసరమైన భూమిని కేటాయించి విద్యా సదుపాయాల అభివృద్ధికి చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు.గ్రామకంఠం భూమిపై జరిగిన ఆక్రమణలను వెంటనే తొలగించి, భూమిని గ్రామ ప్రజల అవసరాల కోసం వినియోగించేలా అధికారులు చర్యలు చేపట్టాలని, ఆక్రమణకు పాల్పడ్డ వ్యక్తులపై చెడ్డపరమైన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. సమస్య పరిష్కారం అయ్యే వరకు తమ రిలే నిరాహార దీక్షలు కొనసాగిస్తామని గ్రామస్తులు స్పష్టం చేశారు.



## ప్రజాస్వామ్యానికి... సంక్షేమానికి... ఓటే వజ్రాయుధం.!

- పెండ్యాల గ్రామంలో పర్యటించిన కిచ్చెన్న..
- ఎస్ఐఆర్ ఎన్యుమరేషన్ ఫారమ్స్ జాబితా పరిశీలన
- బిఎల్ఏల నుంచి ఓటర్ల అప్ డేట్ ప్రక్రియను తెలుసుకున్న కేఎల్ఆర్

**రంగారెడ్డి జిల్లా ప్రతినిధి (మహేశ్వరం):** ఆగస్టు 3న ఎస్ఐఆర్ ఓటర్ల సమగ్ర ప్రత్యేక సవరణ ముగుస్తున్నందున్న ప్రతీ గ్రామాన్ని జల్లెడ పడుతున్నట్లు మహేశ్వరం నియోజకవర్గం కాంగ్రెస్ ఇన్చార్జి కిచ్చెన్నగారి లక్ష్మారెడ్డి తెలిపారు. ఎస్ఐఆర్లో 100శాతం ఓటర్ల జాబిత అప్ డేట్ కావాలని బిఎల్ఏలకు, పార్టీ నూతన అధ్యక్షులకు, సర్పంచ్ లకు, కాంగ్రెస్ పార్టీ శ్రేణులకు కేఎల్ఆర్ పలు సూచనలు చేశారు.గత ప్రభుత్వ హయాంలో చేసిన దొంగఓట్లను ఏరిపారేయాలని పిలుపునిచ్చారు. పట్టణం - సొంతూరులో ఏదోఒక చోట మాత్రమే ఓటు ఉండాలని మరోసారి సూచించారు. చనిపోయిన వారి వివరాలను సైతం నమోదు చేసుకోవాలని కోరారు. కాంగ్రెస్ ఓట్లు తొలగించేందుకు బిజెపి కుట్రలు... తెలంగాణ రాష్ట్రంలో ఇందిరమ్మ రాజ్యం, ప్రజాపాలన, సీఎం రేవంత్ రెడ్డి నాయకత్వంలో సజావుగా కొనసాగుతుందని కిచ్చెన్నగారు చెప్పారు. ఓట్లను అస్త్రంగా చేసుకుని... హస్తం పార్టీ నేతలు, కార్యకర్తల ఓట్లను తొలగించేందుకు బీజేపీ నేతలు కుట్రలు చేస్తున్నారని ఆరోపించారు. ప్రజాస్వామ్యానికి... సంక్షేమ పథకాలకు... ఓటే వజ్రాయుధం అన్నారు. కావున ప్రతీ ఓటరు తమ ఓటుహక్కును కాపాడుకోవాలన్నారు. మరో పదేళ్లపాటు కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలో ఉండాలంటే ఇప్పుడు జరుగుతున్న ఓటర్ల సమగ్ర ప్రత్యేక సవరణలో పాల్గొని బిఎల్ఏలకు సహకరించాలని లక్ష్మారెడ్డి ప్రజలను కోరారు.

## కుక్కల దాడిలో మేక పిల్లలు బలి...

ఇబ్రహీంపట్నం జిల్లా 25 మహా: ఎలిమినేడు గ్రామంలో 12 మేక పిల్లలు వీధి కుక్కల దాడి చేసి బలిగొన్నట్లు గ్రామస్తులు తెలిపారు. రంగారెడ్డి జిల్లా ఇబ్రహీంపట్నం మండలం, ఎలిమినేడు గ్రామంలో దండు సంజీవకు చెందిన మేకల దొడ్డిలో ఉన్న మేక పిల్లలను, వీధి కుక్కలు వేటాడి చంపడం జరిగిందని అన్నారు. కుక్కల దాడిలో బలైన మేకపిల్లలతో రైతుకు నష్టం వాటిల్లిందని వాపోయారు. గ్రామంలో వేదికలతో భయభ్రాంతులకు ప్రజలు గురవుతున్నారని అధికారులు స్పందించి ఈ యొక్క కుక్కలను పట్టివేయాలని కోరారు. మేక పిల్లల యజమానికి తగిన నష్టపరిహారం చెల్లించాలని అధికారులను కోరారు.



## డివైడర్‌ను ఢీకొని ముగ్గురు యువకులకు తీవ్ర గాయాలు

**మంచిర్యాల ప్రభుత్వ ఆసుపత్రికి క్షతగాత్రులు**

**మందమర్రి, మహా :** మందమర్రి పోలీస్ స్టేషన్ పరిధి అందుగుల పేట పంచాయితీ ఎస్సార్ పెట్రోల్ బంకు సమీపంలో శనివారం రాత్రి జరిగిన రోడ్డు ప్రమాదంలో ముగ్గురు యువకులు తీవ్రంగా గాయపడ్డారు.మందమర్రి ఎస్సై గోపతి నరేష్ తెలిపిన వివరాల ప్రకారం, మంచిర్యాల ప్రాంతం నుండి మందమర్రి వైపు ముగ్గురు యువకులు హీరో ఎక్స్ట్రీమ్ బైక్‌పై వేగంగా వస్తున్నారని తెలిపారు. ఈ క్రమంలో మేడారం వద్ద ఉన్న నయారా పెట్రోల్ బంక్ సమీపంలోకి రాగానే నియంత్రణ కోల్పోయి నేరుగా రోడ్డు డివైడర్‌ను ఢీకొట్టారని వెల్లడించారు. ఈ ప్రమాదంలో బైక్‌పై ప్రయాణిస్తున్న సూర వంశీ (20), మిరియాల రాజ్‌కుమార్ (18) రామంచ సందీప్ (17) తీవ్రంగా గాయపడ్డారు. ఈ ప్రమాదాన్ని గమనించిన బాటసారులు, స్థానికులు వెంటనే క్షతగాత్రులను చికిత్స నిమిత్తం ఆసుపత్రికి తరలించారు. సమాచారం అందుకున్న తాము ప్రమాద స్థలాన్ని పరిశీలించి బాధితుల వివరాలను సేకరించినట్లు చెప్పారు. ఈ కేసు నమోదు చేసి దర్యాప్తు జరుపుతున్నట్లు ఆయన తెలిపారు. పూర్తి విషయాలు తెలియవలసి ఉంది.



## అంతరాష్ట్ర దొంగల ముఠా గుట్టు రట్టు

- ప్రధాన నిందితుడు అరెస్ట్
- బ్యాంకుల వద్ద నగదు డ్రా చేసిన వారినే టార్గెట్
- స్కూటీలు, కార్ల డిక్కీలు పగులగొట్టి నగదు చోరీ

**ఆదిలాబాద్ మహా** : పట్టణంలో గత నెల ఐడీబీఐ బ్యాంక్ నుండి నగదు డ్రా చేసిన వ్యక్తిని వెంబడించి నేతాజీ చౌక్ సమీపంలో పార్క్ చేసిన స్కూటీ డిక్కీ పగులగొట్టి రూ.3 లక్షల నగదును అపహరించిన కేసును జిల్లా పోలీసులు ఛేదించినట్లు జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ తెలిపారు. శనివారం జిల్లా పోలీసు ముఖ్య కార్యాలయంలో నిర్వహించిన మీడియా సమావేశంలో కేసుకు సంబంధించిన వివరాలను ఆయన వెల్లడించారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ, నిందితుడు శంకర్ తన సహచరులతో కలిసి అంతరాష్ట్ర స్థాయిలో ముఠాగా ఏర్పడి బ్యాంకుల వద్ద నగదు డ్రా చేసిన వ్యక్తులను లక్ష్యంగా చేసుకుని చోరీలకు పాల్పడుతున్నట్లు దర్యాప్తులో వెల్లడైందన్నారు. బ్యాంకుల వద్ద నగదు డ్రా చేసిన వ్యక్తులను రహస్యంగా వెంబడించి, వారు స్కూటీలు లేదా కార్లలో నగదు ఉంచి కొద్దిసేపు వెళ్లిన సమయంలో స్కూటీ డిక్కీలు లేదా కార్ల అద్దాలు పగులగొట్టి నగదును అపహరించడం వీరి నేర పద్ధతిగా గుర్తించామన్నారు.

విచారణలో నిందితుడు శంకర్ తన సహచరులు శేఖర్, శ్రీనివాస్, సంజీవ్, సాయిలతో కలిసి కర్ణాటక రాష్ట్రంలోని భద్రావతి నుండి వివిధ రాష్ట్రాలకు వెళ్లి అనేక చోరీలకు పాల్పడినట్లు ఒప్పుకున్నాడన్నారు. గత నెల 22 న భద్రావతి నుండి నాగ్‌పూర్ మీదుగా చంద్రపూర్ చేరుకుని అక్కడ ఒక మోటార్ సైకిల్ దొంగిలించిన అనంతరం చంద్రపూర్ పట్టణంలోని ఒక కార్ అద్దాలు పగులగొట్టి బ్యాగ్‌లో ఉన్న రూ.25 వేల నగదును అపహరించినట్లు తెలిపాడు.అనంతరం అదిలాబాద్ పట్టణానికి చేరుకుని ఐడీబీఐ బ్యాంక్ వద్ద నగదు డ్రా చేసిన వ్యక్తిని వెంబడించి నేతాజీ చౌక్ సమీపంలోని మసీదు వద్ద పార్క్ చేసిన ఆక్టివా డిక్కీ పగులగొట్టి రూ.3 లక్షల నగదును అపహరించి పరారైనట్లు నిందితుడు ఒప్పుకున్నాడు. అపహరించిన నగదులో లక్ష 80వేల నగదును పోలీసులు స్వాధీనం చేసుకున్నారు.దర్యాప్తులో నిందితుడు హైదరాబాద్ లోని చార్మినార్, లుంబినీ పార్క్, జేబీఎస్, రైల్వే స్టేషన్ , వరంగల్, నిజామాబాద్, బైంసా, కరీంనగర్, అదిలాబాద్, ఆంధ్రప్రదేశ్‌లోని విజయవాడ, విశాఖపట్నం, మహారాష్ట్రలోని చంద్రపూర్, ఔరంగాబాద్, నాసిక్, పాంధ్రకవడ, కర్ణాటకలోని బెంగళూరు, బళ్లారి, రాయచూర్ తదితర ప్రాంతాల్లో ఇదే తరహాలో బ్యాంకుల వద్ద రెక్కీ నిర్వహించి స్కూటీ డిక్కీలు, కార్ల అద్దాలు పగులగొట్టి లక్షల రూపాయల నగదు అపహరించినట్లు ఒప్పుకున్నాడన్నారు. దొంగిలించిన నగదును సహచరులతో సమానంగా పంచుకుని వ్యక్తిగత అవసరాలకు ఖర్చు చేసినట్లు వెల్లడించినట్లు తెలిపారు.పరారీలో ఉన్న మిగతా నిందితుల కోసం ప్రత్యేక పోలీసు బృందాలు గాలింపు చర్యలు చేపట్టాయని ఎస్పీ తెలిపారు. అంతరాష్ట్ర స్థాయిలో నమోదైన ఇతర కేసులకు సంబంధించి ఆయా రాష్ట్రాల పోలీసులతో సమన్వయం చేసుకుని తదుపరి దర్యాప్తు కొనసాగిస్తున్నామన్నారు.బ్యాంకుల నుండి నగదు డ్రా చేసిన అనంతరం నగదును వాహనాల డిక్కీలలో లేదా కార్లలో ఉంచి నిర్లక్ష్యంగా వెళ్లవద్దని, అపరిచిత వ్యక్తులు వెంబడిస్తున్నట్లు అనుమానం కలిగితే వెంటనే సమీప పోలీస్ స్టేషన్ లేదా డయల్ 100 కు సమాచారం అందించాలని ప్రజలకు సూచించారు.కేసును ఛేదించి నిందితుడిని అరెస్ట్ చేసి నగదును రికవరీ చేసిన దర్యాప్తు అధికారులను, పోలీసు సిబ్బందిని ఎస్పీ అభినందించారు.ఈ కార్యక్రమంలో ఆదిలాబాద్ డిఎస్పి ఎల్ జీవన్ రెడ్డి, వన్టౌన్ సిఐ బి సునీల్ కుమార్, ఎస్సై నాగనాథ్, సంజయ్, సైబర్ క్రైమ్ ఎస్ఐ గోపికృష్ణ, సిబ్బంది రమేష్, త్రిశూల్, హనుమంతు తదితరులు పాల్గొన్నారు.



## బోనం ఎత్తిన మంత్రి కొండా సురేఖ

- బీరన్న స్వామి బోనాల్లో ప్రత్యేక పూజలు నిర్వహించిన మంత్రి

**వరంగల్, బ్యూరో మహా;** వరంగల్ తూర్పు నియోజకవర్గం లోని ఓ సిటీ లో జరిగిన బీరన్న స్వామి బోనాల కార్యక్రమంలో రాష్ట్ర అటవీ పర్యావరణ, దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ పాల్గొన్నారు. బోనాల ఉత్సవాల్లో పాల్గొనేందుకు వచ్చిన మంత్రి కొండా సురేఖ కు ప్రజలు ఘన స్వాగతం పలికారు. అనంతరం మంత్రి కొండా సురేఖ బోనం ఎత్తుకొని పోచమ్మ దేవాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి కొండా సురేఖ నగర ప్రజలందరికీ పోచమ్మ బోనాల పండుగ శుభాకాంక్షలు తెలియజేస్తూ, ఆ పోచమ్మతల్లి అమ్మవారి ఆశీస్సులు నగర ప్రజలందరి పై ఉండాలని మంత్రి సురేఖ ఆకాంక్షించారు.



## ఘనంగా కాంగ్రెస్ నాయకుడి జన్మదిన వేడుకలు

శుభాకాంక్షలు తెలిపిన మంత్రి కొండా సురేఖ

వరంగల్, మహా;వరంగల్ తూర్పు నియోజకవర్గం లోని 25వ డివిజన్ కాంగ్రెస్ పార్టీ నాయకుడు జన్ను శ్యామ్ జన్మదిన వేడుకలు ఘనంగా జరిగాయి .జన్మదినం సందర్భంగా రాష్ట్ర అటవీ, పర్యావరణ శాఖ మంత్రి కొండా సురేఖ ను జన్ను శ్యామ్ మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా మంత్రి జన్ను శ్యామ్‌ను శాలువాతో సన్మానించి, స్వీట్స్ తినిపించి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు.అనంతరం రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ నాయకులు గోపాల నవీన్ రాజ్ నివాసంలో వరంగల్ జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ మీసాల ప్రకాష్ లను వారిని మర్యాదపూర్వకంగా కలుసుకోగా అక్కడ జన్ను శ్యామ్ జన్మదినాన్ని ఘనంగా నిర్వహిస్తూ కేక్ కట్ చేయించి, శాలువాతో సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో 25వ డివిజన్ కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, స్నేహితులు పాల్గొని జన్ను శ్యామ్‌కు జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు.



## సోషల్ మీడియాలో రెచ్చగొట్టే పోస్టులు పెట్టవద్దు

**ఆదిలాబాద్ మహా :** సామాజిక మాధ్యమాల్లో ప్రజలను రెచ్చగొట్టే విధంగా పోస్టులు పెట్టిన, ప్రజలను బెదిరించే విధంగా పోస్టులు ప్రచారం చేసిన ముగ్గురిపై ఆదిలాబాద్ వన్‌టౌన్ పోలీస్ స్టేషన్‌లో కేసు నమోదు చేసినట్లు ఆదిలాబాద్ డీఎస్పీ ఎల్. జీవన్ రెడ్డి తెలిపారు. శనివారం ఆదిలాబాద్ పట్టణంలో ఆదిలాబాద్ టైమ్స్ పేరుతో ఏర్పాటు చేసిన వాట్సాప్ గ్రూప్ నందు రెచ్చగొట్టేలా ప్రవర్తించిన బండారి సంతోష్ , రాథోడ్ గజానన్ లపై కేసు నమోదు చేసినట్లు అదే విధంగా గ్రూప్ అడ్మిన్ వేణుగోపాల్ యాదవ్ పై కేసు నమోదు చేసినట్లు ఆదిలాబాద్ డిఎస్పి తెలిపారు. రెచ్చగొట్టేలా ప్రవర్తిస్తూ శాంతిభద్రతల సమస్యలకు తలెత్తేలా ప్రవర్తించిన వారిపై చర్యలు తప్పవని హెచ్చరించారు. గ్రూపు అడ్మిన్లు బాధ్యతను తీసుకొని ఎలాంటి రెచ్చగొట్టే వ్యాఖ్యలు వచ్చిన వాటిని వెంటనే తొలగించి చర్యలు చేపట్టాలని తెలిపారు. ఉల్లంఘించిన వారిపై చట్ట ప్రకారం కేసుల తప్పవని హెచ్చరించారు. ప్రజలు కూడా ఇటువంటి పోస్టులు లేదా అనుమానాస్పద కార్యకలాపాలు గమనించిన వెంటనే పోలీసులకు సమాచారం అందించాలని సూచించారు. సోషల్ మీడియాను బాధ్యతాయుతంగా వినియోగించాలని, సమాజంలో శాంతిభద్రతలకు భంగం కలిగించే విధంగా పోస్టులు చేయరాదని ఆయన విజ్ఞప్తి చేశారు.

## సోనమ్ వాంగ్‌చుక్ పోరాటానికి
# ప్రకాష్ రాజ్ మద్దతు



దేశంలోని రాజకీయ, సామాజిక అంశాలపై తనదైన శైలిలో స్పందిస్తూ తరచూ వార్తల్లో నిలిచే ప్రముఖ నటుడు ప్రకాష్ రాజ్ మరోసారి సోషల్ మీడియా వేదికగా ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. సామాజిక ఉద్యమాలు, ప్రజాస్వామ్య విలువల పరిరక్షణపై ఎప్పటికప్పుడు తన అభిప్రాయాలను వెల్లడించే ఆయన, తాజాగా సోనమ్ వాంగ్‌చుక్ నేతృత్వంలో సాగిన పోరాటాన్ని ప్రశంసిస్తూ ఎక్స్ (ట్విట్టర్)లో చేసిన పోస్టు వైరల్‌గా మారింది.సోనమ్ వాంగ్‌చుక్‌కు, ఆయనకు అండగా నిలిచిన యువతకు అభినందనలు తెలిపిన ప్రకాష్‌రాజ్, ప్రజాస్వామ్యంలో అధికారాన్ని ప్రశ్నించే హక్కు ప్రతి పౌరుడికీ ఉంటుందని పేర్కొన్నారు. ప్రజల ఐక్యత, శాంతియుత పోరాటం ముందు ఎలాంటి నిరంకుశ పాలన అయినా తలవంచాల్సిందేనని తన పోస్టులో వ్యాఖ్యానించారు.“ నా ప్రియమైన ‘కాక్రోచెస్’ (బొద్దింకలు)కు అభినందనలు. ప్రియమైన సోనమ్ వాంగ్‌చుక్ సర్‌తో పాటు యువత పక్షాన నిలిచిన ప్రతి ఒక్కరికీ ధన్యవాదాలు. ఒక నిరంకుశ పాలనను కూడా మోకాళ్లపైకి తెప్పించగలరని మీరు నిరూపించారు” అంటూ ప్రకాష్ రాజ్ తన పోస్టులో పేర్కొన్నారు. ప్రస్తుతం ఆయన వ్యాఖ్యలు సోషల్ మీడియాలో విస్తృతంగా చర్చనీయాంశంగా మారాయి.



## గ్లామర్‌తో ఆకట్టుకుంటున్న
# నటాషా భరద్వాజ్

బాలీవుడ్ యువ నటి నటాషా భరద్వాజ్ మరోసారి తన స్టైలిష్ లుక్‌తో సోషల్ మీడియాలో అభిమానులను ఆకట్టుకుంది. స్విమ్మింగ్ పూల్ వద్ద వేసవి వాతావరణానికి తగ్గట్టుగా రంగురంగుల రఫుల్ బికినీ టాప్‌తో పాటు మ్యాచింగ్ సారాంగ్ ధరించి ఆమె ఇచ్చిన ఫొటోషూట్ ప్రస్తుతం వైరల్‌గా మారింది. ఒక చేతిని జుట్టుపై ఉంచి ఆత్మవిశ్వాసంతో ఇచ్చిన పోజ్‌లో ఆమె ఫిట్‌నెస్, అందం, గ్లామర్ ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. ఆరెంజ్, పింక్, టీల రంగుల కలయికలో ఉన్న దుస్తులు ఆమె వ్యక్తిత్వాన్ని మరింత అందంగా ప్రతిబింబించాయి.1997 సెప్టెంబర్ 17న ముంబైలో జన్మించిన నటాషా భరద్వాజ్ మొదట అందాల పోటీల ద్వారా గుర్తింపు పొందింది. 2016లో మిస్ దివా ఫైనలిస్ట్‌గా నిలిచిన ఆమె, 2018లో నిర్వహించిన ‘ఇండియాస్ నెక్స్ట్ సూపర్‌స్టార్స్’ విజేతగా నిలిచి సినీ రంగంలో అవకాశాలు అందుకుంది. అనంతరం 2020లో విడుదలైన ‘పవన్ అండ్ పూజా’ వెబ్ సిరీస్‌తో నటిగా అరంగేట్రం చేసిన ఆమె, 2021లో వచ్చిన ప్రశంసలు పొందిన ‘ముంబై డైరీస్ 26/11’లో డాక్టర్ దియా పరేఖ్ పాత్రతో విశేష గుర్తింపు సంపాదించింది.ఇప్పుడు వెబ్ సిరీస్‌ల నుంచి వెండితెరకు అడుగుపెడుతున్న నటాషా, దర్శకుడు విశాల్ భరద్వాజ్ తెరకెక్కిస్తున్న ‘ఓ రోమియో’ చిత్రంలో షాహిద్ కపూర్ సరసన నర్గిస్ పాత్రలో నటిస్తోంది. ఈ చిత్రం 2026లో ప్రేక్షకుల ముందుకు రానుంది. అలాగే ‘కోకో అండ్ నట్’ చిత్రంలోనూ ఆమె కీలక పాత్ర పోషిస్తోంది. వరుస అవకాశాలతో బాలీవుడ్‌లో తనకంటూ ప్రత్యేక స్థానం ఏర్పరుచుకుంటున్న నటాషా భరద్వాజ్ కెరీర్ ప్రస్తుతం ఆసక్తికర దశలో కొనసాగుతోంది.

## వైట్ సారీలో
# దేవకన్యలా ఆషికా



కన్నడ సినీ పరిశ్రమ నుంచి టాలీవుడ్‌లోకి అడుగుపెట్టి తన అందం, నటనతో గుర్తింపు తెచ్చుకున్న నటి ఆషికా రంగనాథ్ మరోసారి సోషల్ మీడియాలో సందడి చేస్తున్నారు. నాగార్జునతో నా సామిరంగ, రవితేజతో నటించిన చిత్రాల ద్వారా తెలుగు ప్రేక్షకులకు చేరువైన ఆమెకు సోషల్ మీడియాలోనూ మంచి ఫాలోయింగ్ ఉంది.తాజాగా ఆషికా తన ఇన్‌స్టాగ్రామ్‌లో తెల్లటి చీరలో దిగిన ఫొటోలను పంచుకున్నారు. "ది వైట్స్ దట్ నెవర్ మేడ్ ఇట్ టు ది గ్రామ్" అనే క్యాప్షన్‌తో షేర్ చేసిన ఈ చిత్రాలు అభిమానులను విశేషంగా ఆకట్టుకుంటున్నాయి. సంప్రదాయ దుస్తుల్లో ఆమె కనిపించిన తీరు, ఆకర్షణీయమైన లుక్‌కు నెటిజన్ల నుంచి ప్రశంసలు వెల్లువెత్తుతున్నాయి.ఈ ఫొటోలు పోస్టు చేసిన కొద్ది గంటల్లోనే వేల సంఖ్యలో లైక్‌లు, కామెంట్లు రావడంతో సోషల్ మీడియాలో వైరల్‌గా మారాయి. తెలుపు రంగు దుస్తుల్లో ఆమె మరింత అందంగా కనిపిస్తున్నారని అభిమానులు కామెంట్లు చేస్తున్నారు. హార్ట్ ఎమోజీలతో పాటు ప్రశంసల సందేశాలు సోషల్ మీడియాను నింపేస్తున్నాయి.సినిమాల విషయానికి వస్తే, ఇటీవల విడుదలైన భర్త మహాశయులకు విజ్ఞప్తి ఆశించిన స్థాయిలో విజయాన్ని అందుకోకపోయినా ఆషికా క్రేజ్ ఏమాత్రం తగ్గలేదని సినీ వర్గాలు చెబుతున్నాయి. ప్రస్తుతం ఆమె కొత్త చిత్రాలపై దృష్టి సారించినట్లు సమాచారం. మంచి కథలతో ప్రేక్షకులను అలరించేందుకు సిద్ధమవుతున్నట్లు తెలుస్తోంది. సినిమాలతో పాటు పలు బ్రాండ్ ప్రచార కార్యక్రమాలు, షాపింగ్ మాల్ ప్రారంభోత్సవాలు వంటి ఈవెంట్లలోనూ ఆషికా సందడి చేస్తున్నారు. ఇటీవల ఆమె పాల్గొన్న పలు కార్యక్రమాలకు అభిమానులు పెద్ద సంఖ్యలో హాజరయ్యారు. దీంతో టాలీవుడ్‌లో ఆమెకు ఉన్న ప్రజాదరణ మరోసారి స్పష్టమైంది. నటిగా మాత్రమే కాకుండా ప్రముఖ బ్రాండ్లకు ప్రచారకర్తగా కూడా ఆషికా తనకంటూ ప్రత్యేక గుర్తింపు సంపాదించుకుంటున్నారు.



# సిక్స్‌ప్యాక్‌తో సల్మాన్ సర్‌ప్రైజ్

బాలీవుడ్ స్టార్ హీరో సల్మాన్ ఖాన్ మరోసారి తన ఫిట్‌నెస్‌తో అభిమానులను ఆకట్టుకున్నారు. వయసు పెరిగినా తన శారీరక దారుఢ్యంలో ఎలాంటి తగ్గుదల లేదని నిరూపిస్తూ జిమ్‌లో వర్కౌట్ అనంతరం తీసుకున్న షర్ట్‌లెస్ ఫొటోలను ఇన్‌స్టాగ్రామ్‌లో పంచుకున్నారు. కండలు తిరిగిన శరీరం, సిక్స్‌ప్యాక్‌తో కనిపించిన ఆయన ఫొటోలు సోషల్ మీడియాలో వేగంగా వైరల్ అవుతున్నాయి.తెల్లవారుజామున ఈ ఫొటోలను షేర్ చేసిన సల్మాన్, వాటికి సరదా క్యాప్షన్‌ను జత చేశారు. ఇటీవల తన లుక్, ఆరోగ్యంపై సోషల్ మీడియాలో వచ్చిన విమర్శలకు ఈ ఫొటోలే సమాధానమని అభిమానులు అభిప్రాయపడుతున్నారు. ఫిట్‌నెస్ విషయంలో ఇప్పటికీ తాను అదే క్రమశిక్షణను కొనసాగిస్తున్నాననే సందేశాన్ని ఈ పోస్ట్ ద్వారా ఇచ్చినట్లు వారు చెబుతున్నారు.కొద్ది రోజుల క్రితం ఓ కార్యక్రమంలో పాల్గొన్న సందర్భంగా సల్మాన్ రూపంపై సోషల్ మీడియాలో విభిన్న వ్యాఖ్యలు వచ్చాయి. కొందరు ఆరోగ్యంపై సందేహాలు వ్యక్తం చేయగా, మరికొందరు వయసు ప్రభావం కనిపిస్తోందని కామెంట్లు చేశారు. అయితే తాజా ఫొటోలతో ఆ చర్చలకు ఆయన తనదైన శైలిలో స్పందించినట్లు సినీ వర్గాలు భావిస్తున్నాయి.ప్రస్తుతం ఈ ఫొటోలకు అభిమానుల నుంచి భారీ స్పందన లభిస్తోంది. "భాయ్ ఈజ్ బ్యాక్" అంటూ పలువురు అభిమానులు సోషల్ మీడియాలో కామెంట్లు చేస్తుండగా, ఫిట్‌నెస్‌కు సల్మాన్ ఖాన్ మరోసారి ఆదర్శంగా నిలిచారని ప్రశంసలు వ్యక్తమవుతున్నాయి.

# చెన్నై లవ్ స్టోరీ విజయంపై చిత్రబృందం ఆనందం

ప్రేక్షకుల ఆదరణతో విజయవంతంగా ప్రదర్శితమవుతున్న ‘చెన్నై లవ్ స్టోరీ’ చిత్ర విజయోత్సవ కార్యక్రమంలో దర్శకుడు సాయి రాజేష్, హీరో కిరణ్ అబ్బవరం సినిమా ప్రయాణానికి సంబంధించిన విశేషాలను పంచుకున్నారు. సినిమా కోసం చిత్రబృందం సమష్టిగా చేసిన కృషి ఫలితమే ఈ విజయమని వారు పేర్కొన్నారు.దర్శకుడు సాయి రాజేష్ మాట్లాడుతూ, గత విజయాలపై ఆధారపడకుండా ప్రతి చిత్రాన్ని కొత్త సవాల్‌గా తీసుకుని పనిచేశామని చెప్పారు. ఈ కథను ప్రేక్షకులకు హృదయానికి దగ్గరగా తీసుకెళ్లాలనే లక్ష్యంతో చిత్రాన్ని రూపొందించామని తెలిపారు. వ్యక్తిగతంగా ఈ సినిమా తనకు ఎంతో సంతృప్తిని ఇచ్చిందని పేర్కొన్నారు. చిత్రంలో కథానాయికగా తెలుగు నటి గౌరీ ప్రియను ఎంపిక చేయడంపై ఆయన సంతోషం వ్యక్తం చేశారు. కథ వినగానే ఆమె ఎలాంటి సందేహాలు లేకుండా అంగీకరించి పూర్తి అంకితభావంతో పనిచేశారని వెల్లడించారు. అలాగే అనంత్ శ్రీరామ్ రాసిన పాటలు సినిమాకు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయని, ముఖ్యంగా ‘చిరునవ్వుతో’ పాట ప్రేక్షకులను విశేషంగా ఆకట్టుకుంటుందని అభిప్రాయపడ్డారు.హీరో కిరణ్ అబ్బవరం సినిమా కోసం నటుడిగానే కాకుండా నిర్మాణ బాధ్యతల్లోనూ చురుకుగా వ్యవహరించారని సాయి రాజేష్ తెలిపారు. ప్రచారం నుంచి షూటింగ్ వరకు ప్రతి దశలో ఆయన పూర్తి సహకారం అందించారని, సమయానికి ప్రాధాన్యం ఇస్తూ చిత్రబృందానికి అండగా నిలిచారని కొనియాడారు. సరదాగా మాట్లాడుతూ, ఇంకా ఇవ్వాల్సిన పారితోషికంలో కొంత బకాయి ఉందని నవ్వులు పూయించారు. కాల్‌షీట్లకు పరిమితం కాకుండా షూటింగ్ అవసరాలకు అనుగుణంగా ఎల్లప్పుడూ అందుబాటులో ఉండి సహకరించారని ఆయన ప్రశంసించారు.



EDITED, PRINTED, PUBLISHED AND OWNED BY KANDI RAMACHANDRA REDDY, printed at SRI MATHA PRINTERS, H.NO.1-1-562/1, GANDHI NAGAR, HYDERABAD. Telangana- 500020, PUBLISHED AT 43/A, MLA Colony, Road No. 12, Banjara Hills, Hyderabad. Telangana- 500034. RNI NO : APTEL/2003/09316. PH NO : 7436939999, Email : mahaapatrika@gmail.com